21. 3. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శనివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 284 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

- ఈ బడ్జెట్ పూర్తిగా బీసీ వర్గాలను మోసం చేసే విధంగా ఉంది
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**హైదరాబాద్ వెలుతురు మార్చి 20:**



గత 9 సంవత్సరాల టీఆర్ఎస్ ప్రభుత్వంలోనూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ బీసీలకు న్యాయం జరగలేదని, ఈ బడ్జెట్‌లో బీసీల గురించి ఎక్కడా ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఐక్య

2 లో..



## రూ.3,24,234 కోట్లతో

# రాష్ట్ర బడ్జెట్



- రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు
- మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లు
- ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు
- వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు
- విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు
- పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు
- పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు
- విద్యా శాఖకు రూ.26,674 కోట్లు
- వైద్య శాఖకు రూ.13,679 కోట్లు
- కార్మిక శాఖకు రూ.998 కోట్లు
- ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు,
- ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు
- బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు
- మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు
- ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు
- యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు
- మహాలక్ష్మీ పథకం.. రూ.4,305 కోట్లు
- ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు,
- చేయూత పథకం.. రూ.14,861 కోట్లు,
- రైతు భరోసా.. రూ.18 వేల కోట్లు
- 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా
- జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయింపు
- విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయింపు
- మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు
- మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు

**హైదరాబాద్,మార్చి20 వెలుతురు:**
తెలంగాణ ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. శాసన సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2026-27 తెలంగాణ బ్జడెట్‌లో 'ప్రజా క్షేమం సామాజిక న్యాయం' అనే నినాదంతో ముందుకు సాగింది. సంక్షేమం, మౌలిక సదుపాయాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయం, విద్య, మౌళిక సదుపాయాలు తదితర రంగాలకు భారీగా నిధులు కేటాయించారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయం, విద్య, ప్రజా క్షేమం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసింది సర్కార్. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టడమే తమ

2 లో..



## అంతర్జాతీయ ప్రమాణాలతో

# రాష్ట్రంలో విపత్తుల శిక్షణా కేంద్రం

- డిజాస్టర్ మేనేజిమెంట్‌పై సమీక్ష నిర్వహించిన రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ వెలుతురు మార్చి 20:**
అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శిక్షణా కేంద్రాన్ని (SIDM) ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం సంబంధిత విభాగాల నుంచి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసుకొని కార్యాచరణ రూపొందించాలని సూచించారు. దీనిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలకు విపత్తు నిర్వహణపై ఒకే విధమైన శిక్షణను అందించడం, శాస్త్రీయ పద్ధతుల ద్వారా ప్రాణ నష్టాన్ని, ఆర్థిక

2 లో..

## ఫోన్ ట్యాపింగ్‌పై

# చట్టప్రకారమే ముందుకు



- హరీష్ రావుకు ట్యాపింగ్‌లో ఊరట అబద్ధం
- పదో తరగతి పరక్షలు లేకుండా 12 తరగతులు
- తెలంగాణ విద్యారంగంలో కీలక మార్పులకు కసరత్తులు
- కమిటీ అధ్యయనం తరవాత విస్తృతస్థాయిలో ప్రజాభిప్రాయం
- మేం వచ్చాక రూ.3.47 లక్షల కోట్లు అప్పులు చేశాం
- రూ.3.30 లక్షల కోట్లు గత ప్రభుత్వం అప్పులకు చెల్లించాం
- కెసిఆర్‌ను గృహనిర్బంధం చేసిన కెటిఆర్, హరీష్ రావు
- హిల్టు టీడీఆర్ భూ బదలాయింపులపై ఎలాంటి విచారణకైనా సిద్ధం
- డ్రగ్స్‌పై నోరుమెదపని బిజెపి, బిఆర్ఎస్ నేతలు
- మీడియతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

2 లో..



## బడ్జెట్‌కు

# కేబినేట్ ఆమోదం

- అమ్మవారి గుడిలో భట్టి పూజలు

**హైదరాబాద్,మార్చి20 వెలుతురు:**
అసెంబ్లీలో బడజ్ఎట్ ప్రవేశ పెట్టడానికి ముందు తెలంగాణ కేబినేట్ బడ్జెట్‌ను ఆమోదించింది. అసెంబ్లీ కమిటీ హాల్‌లో మంత్రివర్గం సమావేశం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన

2 లో..

# బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు...ప్రగల్భాలు

- అప్పులకోసం చేసే ప్రయత్నాలే ఎక్కువ,
- బడ్జెట్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు



**హైదరాబాద్,మార్చి 20 వెలుతురు:**
అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలే తప్ప బడ్జెట్‌లో ఒరిగిందేమీ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదాయాన్ని పండబెట్టి.. అప్పుల కోసం అర్రులు చాచే బ్జడెట్ ఇది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బండి సంజయ్ కుమార్ స్పందిస్తూ తీవ్రంగా విమర్శించారు. 'మోసం..

2 లో..

## సిఎం రేవంత్‌ను కలిసిన కాంగ్రెస్ విప్‌లు

**హైదరాబాద్,మార్చి 20 వెలుతురు :**
శాసనసభ,మండలిలో విప్‌లుగా

# నేడు రంజాన్ పండగ

## సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

**హైదరాబాద్,మార్చి 20 వెలుతురు:**



రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగను ముస్లిం సోదర సోదరీమణులు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో సంతోషంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. రంజాన్ పండుగ లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్

2 లో..

## బడ్జెట్ కేటాయింపులు

# అధ్వాన్నం

- ఆరు గ్యారెంటీలకు సమాధి కట్టారు
- మహిళల పెన్షన్‌పై మాట్లాడని బడ్జెట్
- పేదలపట్ల చిత్తశుద్ధి లేని బడ్జెట్ ఇది
- భట్టి కేటాయింపులపై హరీష్ రావు పెదవివిరుపు



**హైదరాబాద్,మార్చి20 వెలుతురు:**
తెలంగాణ బడ్జెట్‌పై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు పెదవి ఺రిచారు. ఇదొక ఝూటా బ్జడెట్ అని, బోగస్ బడ్జెట్ అని ఆయన మండిపడ్డారు. ఈ బడ్జెట్‌తో ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలను, ఆర్టీసీ కార్మికుల సమస్యలను, నిరుద్యోగల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. వృద్ధులకు, వికలాంగులకు ఇచ్చిన పించన్ పెంపు హామీలను కూడా సర్కారు మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇందులో సకలజనుల దక్కింది గుండు

2 లో..

## జాబ్ ఫస్ట్ అనేది

# కూటమి లక్ష్యం

- 20లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం
- ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీ
- మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్లు
- ఉగాది ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు వెల్లడి



**అమరావతి,మార్చి 20 వెలుతురు:**
ఏటా ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తామని అన్నారు.ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీచేసేందుకు ఈసారి జాబ్ క్యాలెండర్ విడుదల చేసినట్లు ఆయన ప్రకటించారు. మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు భర్తీచేస్తామని వివరించారు. ఉగాది పచ్చడి జీవితాలను ప్రతిబింబిస్తుందని, షడ్రుచుల తరహాలో జీవితంలోనూ కష్టసుఖాలు ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. 2047 నాటికి తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలిపేలా సంకల్పం తీసుకుని ముందడుగు వేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం నిర్వహించిన శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. యువతకు ఉద్యోగ కల్పనకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నాం. ఇప్పటివరకు 30,607 మందికి ప్రభుత్వోద్యోగాలు ఇచ్చాం. ప్రైవేటురంగంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం' అని సీఎం వివరించారు.జాబ్ ఫస్ట్ అనేది కూటమి ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్

2 లో..

## అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆంధ్రప్రదేశ్ కాలంలో కనీసం రూ.1 లక్ష వరకు సబ్సిడీ రుణాలు లభించేవని, కానీ ప్రస్తుతం తెలంగాణలో బీసీ కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యమైందని విమర్శించారు. రాష్ట్ర ఉద్యోగులకు రిటైర్మెంట్ ప్రయోజనాలు సకాలంలో అందకపోతుండగా, విమాన ప్రమాదంలో మరణించిన వారికి రూ.2 కోట్లు ప్రకటించడం ప్రజలను మభ్యపెట్టే చర్యగా అభివర్ణించారు. వ్యవసాయ రంగానికి సంబంధించి ఫసల్ భీమా యోజన అమలు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇళ్ల నిర్మాణ పథకానికి రూ.23,000 కోట్ల కేటాయింపులు ప్రకటించినప్పటికీ, వాస్తవ ఖర్చు కేవలం రూ.3,000 కోట్లకు పరిమితమైందని, ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. గత మూడు బడ్జెట్లలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతోందని ఆక్షేపించారు. బడ్జెట్‌లో కేటాయింపులు మరియు ఖర్చుల మధ్య ఎలాంటి సంబంధం లేకపోవడం ఆందోళనకరమని, కేవలం 25% మాత్రమే ఖర్చు చేయడం అసహ్యాకరమన్నారు. విద్యా రంగానికి తగిన నిధులు కేటాయించకపోవడం భవిష్యత్ తరాలకు నష్టం కలిగిస్తుందని హెచ్చరించారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను సరైన విధంగా వినియోగించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ బడ్జెట్‌లో ఉన్న లోపాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ పార్టీ అసెంబ్లీ లోపల మరియు బయట గట్టిగా పోరాడుతుందని, బీసీలు, రైతులు, ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం ఉద్యమిస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్రంలో విపత్తుల శిక్షణా కేంద్రం



నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించడం, క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా జిల్లాల్లో విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడం. విపత్తుల నివారణకు సంబంధించి ఇది ఒక అత్యున్నత పరిశోధన మరియు పాలసీ సపోర్ట్ కేంద్రంగా పనిచేస్తుందని అన్నారు.

శుక్రవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ఫైర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో మంత్రి గారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ విపత్తులు సంభవించినప్పుడు కేవలం సహాయక చర్యలకే పరిమితం కాకుండా, ముందస్తు సన్నద్ధతతో నష్టాన్ని తగ్గించే లక్ష్యంతో 'స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్' (SIDM) ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. విపత్తుల నిర్వహణలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి కచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్ టైమ్ మానిటరింగ్, సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్‌లు, హైస్పీడ్ బోట్లు వంటివాటిని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దానకిశోర్ , అగ్నిమాపకశాఖ డైరెక్టర్ విక్రమాన్ సింగ్, హైడ్రా కమీషనర్ రంగనాథ్, ఐసిసిసి డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి, స్పెషల్ పోలీస్ బెటాలియన్ అడిషనల్ డిజీ సంజయ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌ను కలిసిన కాంగ్రెస్ విప్‌లు



నియిమితులైన వారు సిఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమకు విప్‌లుగా నియమించినందుకు అభినందనలు తెలిపారు. అద్దంకి దయాకర్, వేముల వీరేశం,బల్మూర్ వెంకట్ తదితరులు సిఎంను కలిసిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆది శ్రీనివాస్, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా పాల్గొన్నారు. అసెంబ్లీలో సిఎం ఛాంబర్‌లో వీరు కలిసారు.

## నేడు రంజాన్ పండగ

ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా దువా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

## బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

భేటీలో.. రాష్ట్ర బ్జడెట్ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం మధ్యాహ్నం శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. శాసనమండలిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రవేశపెట్టారు. అంతకుముందు బడ్జెట్ ప్రతులను తీసుకుని డిప్యూటి సిఎం భట్టి సచివాలయ ప్రాంగణంలోని అమ్మవారి గుడిలో పూజలు నిర్వహించారు.

## బడ్జెట్‌లో ఆర్భాటపు అంకెలు...ప్రగల్భాలు

దగా.. ప్రజా వంచన బ్జడెట్ ఇది' అంటూ వ్యాఖ్యలు చేశారు.మరో రూ.లక్ష కోట్ల అదనపు అప్పు భారం ప్రజలపై మోపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం సిగ్గు చేటని అన్నారు. రాష్టాన్ని భ్రష్టుపట్టించడంలో కాంగ్రెస్ హ్యాట్రిక్ కొట్టిందని అన్నారు. కేంద్రంపై ఆధారపడటం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకేమీ చేయలేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. రైతు భరోసా నిధులు రెండు విడతలు ఎగ్గొట్టినట్లేనా అని కేంద్రమంత్రి ప్రశ్నించారు. కౌలు రైతులు, వ్యవసాయ కూలీల నోట్లో మళ్లీ మట్టి కొట్టారని ఆరోపించారు. 'మహిళలను మళ్లీ వంచించారు... తులం బంగారం తుస్.. రూ.2,500లు నిల్' అని అన్నారు. అవ్వాతాతల నోట్లో మట్టి కొట్టారని.. రూ.4 వేల పెన్షన్ పెంపు గురించి ఊసే లేదని విమర్శించారు. నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని.. బ్జడెట్‌లో నిరుద్యోగ భృతి అంశమే లేదని ఆయన అన్నారు. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు అంటూ ప్రకటించినా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. ఆరు గ్యారంటీలకు పాడె కట్టే బ్జడెట్ ఇదని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీకి కేటాయింపుల కంటే గత బకాయిలే ఎక్కువగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. విద్యకు 16 శాతం నిధులు కేటాయించాలని విద్యాశాఖ కమిషన్ ప్రతిపాదించినా 8 శాతానికే పరిమితం చేశారని బండి సంజయ్ విమర్శించారు. దేవాదాయ శాఖకు గత బ్జడెట్‌లో రూ.190 కోట్లు కేటాయించినా ఈసారి ప్రస్తావనే లేదని అన్నారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు కంటి తుడుపు కేటాయింపులు మాత్రమే ఇచ్చారని తెలిపారు. 56 శాతం బీసీ జనాభాకు కేవలం 4 శాతం మాత్రమే కేటాయింపులు చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు కూడా బ్జడెట్‌లో అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. మైనారిటీలకు గతేడాది కంటే ఎక్కువ నిధులు కేటాయించడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. రూ.లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని ఆర్థిక మంత్రి చెప్పడం సిగ్గు చేటని విమర్శించారు. దావోస్, గ్లోబల్ సమ్మిట్ పేరుతో వచ్చిన పెట్టుబడుల వివరాలు వెల్లడించే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. రెండేళ్లలో దిగిపోయే ప్రభుత్వమే కదా అని.. ఇష్టారాజ్యంగా అప్పులు చేస్తున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ చేసిన అప్పుల భాగోతంపై పూర్తి స్థాయి విచారణ చేపడతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

# రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్

ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. 'మేం పాలకులం కాదు.. ప్రజలకు సేవకులం' అని భట్టి విక్రమార్క తెలిపారు.రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లోనే పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. అటు శాసనమండలిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ అంటే అంకెల చుట్టూ తరిగడం కాదని, అభివృద్ధి సంఖ్యలను ఆవిష్కరించ దమని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా తాము చేస్తున్న కృషికి బడ్జెట్ తార్కాణమని, గత రెండేళ్ల అభివృద్ధి ఇందుకు నిదర్శనమని అన్నారు. మొత్తం బడ్జెట్.. రూ.3,24,234 కోట్లు కాగా, అందులో రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లుగా చూపారు. బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు పరిశీలిస్తే.. 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు కేటాయించారు. బడ్జెట్ లో 5 కీలక రంగాలకు భట్టి ప్రాధాన్యతనిచ్చారు. వ్యవసాయం, రైతు సంక్షేమం రూ. 23,179 కోట్లు కేటాయించారు. రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా, పంట బీమా, రుణమాఫీ పథకాలకు తెలంగాణ బడ్జెట్లో అగ్రతాంబూలం ఇచ్చారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారించారు. సర్కారు విద్యారంగానికి భారీగా నిధులు కేటాయించింది. విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేరిట అంతర్జాతీయ ప్రమాణాలతో గురుకుల పాఠశాలల నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీతో యువతకు ఉపాధి కల్పించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లకు భారీగా నిధులు కేటాయించారు. ప్రజా పాలన – ఆరు గ్యారెంటీలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్), రూ. 500 కే గ్యాస్ సిలిండర్ వంటి ఆరు గ్యారెంటీల అమలుకు అవసర మైన నిధులను పుష్కలంగా కేటాయించారు.. మౌలిక సదుపాయాలకు గాను మూలధన వ్యయం రూ. 47,267 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో రోడ్లు, భవనాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా శాశ్వత ఆస్తుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారు. గత పాలనలో ఆగిపోయిన పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టారు. సామాజిక భద్రత లోబీమా పథకాలను చేర్చారు. ప్రతి పేద కుటుంబానికి ధీమా కల్పించేందుకు 'ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకం' కింద రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడం ఈ బడ్జెట్‌లో ఒక కీలక అడుగుగాభావించాలి. జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు చేస్తారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రకటించారు. ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు అల్పాహారం అందిస్తారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత ఆరోగ్య భద్రత పథకం. ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డు అందచేస్తారు. ఐటీఐ, ఏటీసీల్లో చదివే విద్యార్థులకు నెలకు రూ.2 వేల ఉపకారవేతనం ఇస్తారు. రూ.73,383 కోట్ల కొత్త రుణాలకు ప్రతిపాదన చేపట్టారు.. కేటాయింపులను పరిశీలిస్తే.. వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు, విద్యా శాఖకు రూ.26,674 కోట్లు, వైద్య శాఖకు రూ.13,679 కోట్లు, కార్మిక శాఖకు రూ.998 కోట్లు, మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు, పర్యాటక రంగానికి రూ.1,224 కోట్లు, ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు, బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు, మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు, కల్యాణ లక్ష్మీ పథకం.. రూ.3,683 కోట్లు, ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు, యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు, ఉస్మానియా యూనివర్సిటీ కి రూ.వెయ్యి కోట్లు, మెట్రో రైలు ఫేజ్–2.. రూ.600 కోట్లు, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ పథకం.. రూ.723 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ.. రూ.1143 కోట్లు, గృహజ్యోతి పథకానికి రూ.2,080 కోట్లు, వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్.. రూ.3500 కోట్లు, మహాలక్ష్మి పథకం.. రూ.4,305 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు, చేయూత పథకం.. రూ.14,861 కోట్లు, రైతు భరోసా.. రూ.18 వేల కోట్లు, ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు కేటయిస్తున్నట్లు భట్టి ప్రకటించారు.

# ఫోన్ ట్యాపింగ్‌పై చట్టప్రకారమే ముందుకు

**హైదరాబాద్,మార్చి 20 వెలుతురు:**


ఫోన్ ట్యాపింగ్ విషయంలో చట్టప్రకారమే ముందుకు వెళు_న్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కేసులో కీలక నిందితుడు ప్రభాకర్‌రావు అందుబాటులో లేకపోవడంతో దర్యాప్తు 20 నెలలు ఆలస్యమైందన్నారు. ఇందులో అరెస్టులు తప్పవని కూడా అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ దొరికినా.. భాజపా నేతలు మాట్లాడటం లేదని, బీఆర్ఎస్, భాజపా కలిసి ఉన్నారనేందుకు ఇదే నిదర్శనమని చెప్పారు. ఇకపోతే పదో తరగతి పరీక్షలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. 'ఇకపై పదో తరగతి పరీక్షలు లేనట్లే'నని చెప్పారు. ప్రస్తుతం.. దేశమంతా ప్లస్ 2 విధానం అమల్లో ఉందని ప్రస్తావించారు. తమది వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఫార్ములా ఈ–కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో చట్టప్రకారమే ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తాము తొందరపడితే టెక్నికల్ రీజన్స్‌తో కోర్టు తిరస్కరించే ప్రమాదముందని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో న్యాయస్థానంలో ఊరట లభించలేదన్నారు. చక్రధర్ గౌడ్.. హరీశ్‌రావుపై పెట్టిన ఫోన్ ట్యాపింగ్, వేధింపుల కేసులో ఆయనకు రిలీఫ్ లభించిందని ప్రస్తావించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో తనను విచారణకు రమ్మని నోటీసులిస్తే హాజరవుతానని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో విచారణ పూర్తి కాకుండా చర్యలు తీసుకోలేమని అన్నారు. కేసీఆర్ బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారని ఆరోపించారు. అల్లుడు, కుమారుడు కలిసి కేసీఆర్‌ను గృహనిర్బంధం చేశారు. అందుకే ఆయన అసెంబ్లీకి రావడంలేదన్నారు. తెలంగాణ జాతిపిత ఎవరో ప్రజలు డిసైడ్ చేయాలన్నారు. ఏ గ్యారంటీ ఎప్పుడు అమలు చేయాలో తమ దగ్గర ప్రణాళిక ఉందని సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. బిఆర్ఎస్ నేతలు చెబితే చేయాలని లేదన్నారు. అందుకే వారు అక్కడ ఉన్నారు..మేము ఇక్కడ ఉన్నామని అన్నారు. కేసీఆర్ హయాంలో అప్పులు, తప్పులు కప్పిపుచ్చి పాలన చేశారని ఎద్దేవా చేశారు. ఆ తప్పులు తాము చేయలేమన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.3.47లక్షల కోట్ల అప్పులు చేశామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పులను తీర్చేందుకే తామీ అప్పులు చేయాల్సి వచ్చిందని ప్రస్తావించారు. ఈ 26 నెలల్లో రూ.3.3 లక్షల కోట్లు కేసీఆర్ హయాంలో చేసిన అప్పుల్నే తమ ప్రభుత్వం తీర్చిందని చెప్పుకొచ్చారు. మేం వచ్చాక రూ.3.47 లక్షల కోట్లు అప్పులు చేశాం. రూ.3.30 లక్షల కోట్లు గత ప్రభుత్వం చేసిన అప్పులకు చెల్లించాం. మేం తెచ్చిన అప్పుల్లో కేవలం రూ.17వేల కోట్లు మాత్రమే వాడుకున్నాం. జాతీయ జీడీపీ కంటే తెలంగాణ జీఎస్‌డీపీ మెరుగ్గా ఉంది. జీఎస్టీ వసూళ్లు గడిచిన 2 నెలల్లో రూ.4 వేల కోట్లు దాటాయి' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక్క ఎకరాకు నీరు ఇవ్వకపోయినా రూ.44 వేల కోట్ల కాళేశ్వరంపై అప్పు తీర్చామన్నారు. హిల్టు టీడీఆర్ భూ బదలాయింపుల పై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఏ విచారణ కోరినా చేపట్టేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. ఇండస్ట్రీకు చెందిన మొత్తం భూములు అమ్మినా లక్ష కోట్ల రూపాయలు రావని ముఖ్యమంత్రి తెలిపారు. హిల్టులో ఐదు లక్షల కోట్ల రూపాయల అవినీతి ఎలా జరిగిందని ప్రశ్నించారు. మంత్రి అజారుద్దీన్, కోదండరాం ఎమ్మెల్సీ కోసం సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ గవర్నర్‌ను సంప్రదిస్తామని తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలను తొలగించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. ఇప్పుడున్న జిల్లాలు మండలాల్లో ప్రస్తుతం ఎలాంటి మార్పులూ ఉండవని ఆయన స్పష్టం చేశారు. విద్యాశాఖ కమిషన్ ఇచ్చిన రిపోర్టును కేకే కమిటీకి రిఫర్ చేశామని పేర్కొన్నారు. భూముల అమ్మకానికి కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని సీఎం స్పష్టం చేశారు. భూములు అమ్మితే వచ్చిన డబ్బులను సొంతానికి వాడుకోవడానికి తాము వ్యతిరేకమన్నారు. మూసీ విషయంలో ఆగేది లేదన్నారు. నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలో ప్రజల నుంచి అభిప్రాయాలను తీసుకుంటామని తెలిపారు. ఢిల్లీకి ఎన్నిసార్లు వెళ్లానో లెక్కపెట్టిన వాళ్లు తాను ఎన్ని నిధులు తెచ్చానో కూడా లెక్కపెట్టాలని హితవు పలికారు. గాంధీ మనుమడు కూడా ఒక పౌరుడేనని.. ప్రస్తుతం ఆయనా బీఆర్ఎస్ ట్రాప్‌లో పడ్డారని అన్నారు. గాంధీ విగ్రహం పెట్టొద్దని అనడం సరికాదని, గాంధీ దేశానికి ఆదర్శపురుషుడని అన్నారు. డ్రగ్స్ అంశంలో ఇంత జరుగుతుంటే.. బీజేపీ నేతలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలను తిడితే బీజేపీ ఎందుకు మాట్లాడుతోందని నిలదీశారు. ఎమ్మెల్యేల అభిప్రాయం మేరకే ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారని అన్నారు. తనను సీఎంగా అంగీకరిస్తున్న మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. జీవన్ రెడ్డి అంశాన్ని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చూసుకుంటారన్నారు. ఆపరేషన్ కగార్ కేంద్ర ప్రభుత్వానిది.. తమది కాదని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ విద్యావ్యవస్థలో సమూలంగా మార్పులు తీసుకొస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనిపై కమిటీ అధ్యయనం చేస్తోందన్నారు. మార్పులపై కమిటీ నివేదికే ఫైనల్ కాదన్నారు. జాతీయస్థాయి అధ్యయనం తర్వాత మార్పులు తీసుకురాబోతున్నట్లు చెప్పారు.

# బడ్జెట్ కేటాయింపులు అధ్వాన్నం

సున్నా తప్ప ఏమీ లేదని హరీష్‌రావు విమర్శించారు. అంకెలగారడీ, మాటల గారడీ తప్ప ప్రభుత్వానికి పేదలపట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదనే విషయం ఈ బడ్జెట్ ద్వారా అర్థమవుతోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ప్రజలకు అభయహస్తమని హామీ ఇచ్చారని, ఇప్పుడు మూడో బడ్జెట్‌లో కూడా రిక్తహస్తమే మిగిల్చారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లు కాలేదుగానీ మూడున్నర లక్షల కోట్లు అప్పులు చేసిందని, తెచ్చిన ఆ అప్పుతో ఏం చేశారని ప్రభుత్వాన్ని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడితే.. కాంగ్రెస్ తన రెండున్నరేళ్ల పాలనలో వెనుకపడేసిందని హరీష్‌రావు విమర్శించారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా భట్టి అంబేద్కర్ సూక్తులు, రాజ్యాంగ విలువలను వ్లలెవేశారని, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనుక కూసోబెట్టుకుని రాజ్యాంగ విలువల గురించి ఆయన మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క గోరీ కట్టారని దెప్పిపొడిచారు. ఈ బ్జడెట్‌ను చూస్తే ఎన్నికల హామీలపై కాంగ్రెస్ సర్కార్‌కు చిత్తశుద్ధి లేదనే విషయం అర్థమైందని అన్నారు. గతం కంటే 20పేజీలు పెంచారు తప్ప.. హామీలకు కేటాయింపులు ఎందుకు లేవని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి.. అసెంబ్లీ సాక్షిగా అబద్దం చెప్పారని ధ్వజమెత్తారు. సీఎం ప్రజలకే కాదని.. ఎమ్మెల్యేలకు సైతం అందుబాటులో ఉండటం లేదని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో 3లక్షల పింఛన్లు కట్ చేసి.. 2లక్షల కొత్త పెన్షన్లు ఇస్తామంటున్నారని అన్నారు. కోటీశ్వరులు సంగతి అటుంచి.. మొదట మహిళలకు ఇస్తామన్న రూ. 2,500 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్, ఇందిరమ్మ పేర్లతో అమలవుతోన్న స్కీంలకు సైతం కేటాయింపులు ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్‌ది.. అభయ హస్తం కాదని.. రిక్త హస్తమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది మూడు ముక్కలాట తప్ప.. విజన్ లేదని దెప్పిపొడిచారు. బ్జడెట్‌లో అన్నివర్గాలకు మొండి చెయ్యి చూపారని ఆగ్రహించారు. మూడున్నర లక్షల కోట్లు అప్పులు తెచ్చి.. రేవంత్ చేసిందేమీ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సచివాలయం, కాళేశ్వరం, చెక్ డ్యాంలు కట్టామని ప్రస్తావించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలను వెనుక కూర్చోపెట్టుకుని భట్టి.. రాజ్యాంగ విలువల గురించి మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహించారు. కాంగ్రెస్ హయాంలో స్కాంలు తప్ప.. స్కీంలు లేవని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. మేడారం టెండర్లలో స్కాం జరిగిందని మంత్రి బిడ్డ స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. గురుకుల పిల్లలకు కడుపు నిండా అన్నం పెట్టలేని సీఎం రేవంత్‌రెడ్డి.. ఇప్పుడేమో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అంటున్నారని దెప్పిపొడిచారు. పెట్టుబడుల విషయంలో ప్రభుత్వానివి కట్టుకథలని విమర్శించారు. అక్రమ సంపాదన దాచుకోవటానికే ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. మూడుసార్లు రైతుబంధు ఎగొట్టినందుకు రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పాలన గాడి తప్పటం వలనే తలసరి ఆదాయం తగ్గిందని అన్నారు. పారిశ్రామికవేత్తలకు తుపాకులు పెట్టి మాముళ్ల వసూళ్ల చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి యాదాద్రిని మూసేస్తామంటే.. భట్టి ఏమో యాదాద్రి తెలంగాణకు గర్వకారణమని అంటున్నారని అన్నారు. సింగరేణి గురించి కాంగ్రెస్‌కు మాట్లాడే హక్కు లేదన్నారు. సింగరేణిని కుంభకోణాల గనిగా మార్చారని హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జాబ్ ఫస్ట్ అనేది కూటమి లక్ష్యం

చేశారు. దీనికి ఉగాది కానుకగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌ను జత చేశారు. 'శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా వివిధ ప్రభుత్వశాఖల్లో 10,060 ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం. మే 15 నుంచి అక్టోబరు 15 వరకు వీటి నోటిఫికేషన్లు విడుదల చేస్తాం. ఉద్యోగార్థులు సన్నద్ధత, ప్రతిభతో అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరుతున్నాను' అని అందులో పేర్కొన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కందుల దుర్గేష్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం పంచాగశ్రవణం చేశారు. సంగీత, సాహిత్య, కళారంగాల్లో విశేషకృషి చేసిన 38 మందికి కళారత్న, 112 మందికి ఉగాది పురస్కారాలు సీఎం అందించారు. వ్యవసాయ, ఉద్యాన, తితిదే పంచాంగాలు, సాంస్కృతికశాఖ, శిల్పారామం వార్షిక కార్యక్రమాల క్యాలెండర్లను





ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. 'మన పండగలు, ఆచారాల్లోనే సైన్స్ ఉంది. వాస్తు, సూర్య నమస్కారాలు ఇలాంటివే. యోగా, నేచురోపతి కూడా ప్రకృతి నుంచి వచ్చినవే. విలువలతో జీవనం గడిపేవారికి ఉన్న ఆనందం మరెవరికీ ఉండదు. మనకంటే విదేశాల్లోని ప్రవాసాంధ్రులు మన సంస్కృతీ సంప్రదాయాలు పాటించి బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తికీ ఆర్థిక, సామాజిక, ఆరోగ్యభద్రత అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. దివ్యాంగ శక్తి, స్త్రీశక్తి పథకాలతో దివ్యాంగులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. సంపన్నులైన 10శాతం మంది సమాజంలో అట్టడుగున ఉన్న 20శాతం మందిని ఆదుకునేలా పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి జాతికి అంకితమిస్తాం. దీనివల్ల కృష్ణా డెల్టాకు, విశాఖకు గ్రావిటీతో నీళ్లు వెళతాయి. తాగు, సాగునీటికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని సరఫరా చేసేలా నీటి యాజమాన్య చర్యలు చేపడుతున్నాం. వేసవికి ముందే రాష్ట్రంలోని జలాశయాల్లో 65శాతం మేర నీటి నిల్వలు ఉన్నాయి. 2024కు ముందు ఐదేళ్లూ ఎవరూ సంతోషంగా పండగలు చేసుకునే పరిస్థితి లేదు. ఎక్కడ చూసినా భయం, విధ్వంసం, దారుణాలు జరిగాయి. ఇప్పటికీ కుట్రలు చేస్తున్న అలాంటి దుష్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన బీఆర్ఎస్ శాసనమండలి సభ్యులు ఎల్. రమణ

**హైదరాబాద్ వెలుతురు మార్చి 20:**



"ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు నిరుద్యోగులు, మహిళలు, వృద్ధుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారు. బీసీలకు ఇచ్చిన హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదు. ముదిరాజులు, మున్నూరు కాపులు, గొల్ల కుర్మలు, చేనేత మరియు గీత కార్మికులతో పాటు ఇతర బీసీ కులాలకు మొండిచేయి చూపింది" అని ఆయన విమర్శించారు. ఎన్నికల ముందు ప్రకటించిన 'ఆరు గ్యారెంటీలు' బడ్జెట్‌లో ఎక్కడా కనిపించకపోవడం గమనార్హమని, వాటికి తగిన నిధుల కేటాయింపులు చేయకపోవడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. గత బడ్జెట్‌లో రూ. 56 వేల కోట్లు కేటాయించి, ఈసారి దానిని రూ. 50 వేల కోట్లకు తగ్గించడం దారుణమని పేర్కొన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కేసీఆర్ గారు సంపద సృష్టించి పేదలకు పంచుతూ సంక్షేమ స్వర్ణయుగాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లకే నియామక పత్రాలు అందిస్తూ తామే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. పెన్షన్ల పెంపు కోసం ఎదురుచూస్తున్న ప్రజలను కూడా ప్రభుత్వం నిరాశపరుస్తోందని అన్నారు. చేనేత రంగంపై కూడా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చూపుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన "నేతన్న బీమా", "నేతన్నకు చేయూత", "చేనేత మిత్ర", "నేతన్నలకు భరోసా" వంటి పథకాలు చేనేత కార్మికుల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరిచాయని తెలిపారు. చేనేత కార్మికులకు రూ. 1 లక్ష వరకు రుణమాఫీ చేయడంతో పాటు పావలా వడ్డీకే రుణాలు అందించిన విషయం గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం చేనేత రుణమాఫీ పేరుతో అరకొర నిధులు విడుదల చేసి, మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేవలం పట్టణ ప్రాంత చేనేత కార్మికులకు మాత్రమే లబ్ధి చేకూర్చి, గ్రామీణ నేతన్నలను విస్మరించిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ కోసం ఇంకా రూ. 16 కోట్ల విడుదలకు ఉత్తర్వులు ఉన్నప్పటికీ, నేటి వరకు నిధులు విడుదల కాలేదని తెలిపారు. అదేవిధంగా "నేతన్నలకు భరోసా" పథకం కింద జియో ట్యాగ్ చేసిన మగ్గాలపై పనిచేసే కార్మికులకు ఏటా ₹18,000, అనుబంధ కార్మికులకు ₹6,000 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోయినా, ఇప్పటికీ అమలు జరగకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. పేద వర్గాలకు, చేనేత కార్మికులకు, బీసీలకు న్యాయం చేయకుండా మోసం చేసిన ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని శ్రీ ఎల్. రమణ గారు హెచ్చరించారు.

## మహిళా సాధికారతకు అంకితమైన నాయకుడు రాహుల్ గాంధీపై ఎంపీ కంగనా రనౌత్ వ్యక్తిగత వ్యాఖ్యలు అంగీకారయోగ్యం కాదు

**- డా. రేఖ బోయలపల్లి**



**హైదరాబాద్, వెలుతురు మార్చి 20:**
లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీ కంగనా రణౌత్ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి తీవ్రంగా ఖండించారు. ఇటువంటి వ్యాఖ్యలు రాజకీయ చర్చల స్థాయిని దిగజార్చడమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీసే చర్యలని ఆమె పేర్కొన్నారు. రాహుల్ గాంధీపై వ్యక్తిగత విమర్శలు చేయడం అనేది ఒక నాయకుడిపై దాడి మాత్రమే కాకుండా, ఆయనను నమ్మి నిలిచిన కోట్లాది ప్రజల అభిప్రాయాలను అవమానించడం వంటిదని ఆమె స్పష్టం చేశారు. మహిళా సాధికారత కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారని డా. బోయలపల్లి తెలిపారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశవ్యాప్తంగా మహిళలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలు తెలుసుకోవడం, మహిళలకు రాజకీయాల్లో మరింత ప్రాతినిధ్యం కల్పించాలన్న ఆయన పట్టుదల ఆయన నాయకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. మహిళల భద్రత, గౌరవం, ఆర్థిక స్వావలంబన అంశాలపై రాహుల్ గాంధీ ఎప్పటికప్పుడు తన స్థానం స్పష్టంగా వెల్లడించారని, సమాన అవకాశాలు కల్పించే దిశగా ఆయన కృషి కొనసాగుతోందని తెలిపారు. మహిళలు దేశ అభివృద్ధిలో భాగస్వాములుగా ఎదగాలన్నదే ఆయన దృక్పథమని అన్నారు. కొంతమంది నాయకులు వ్యక్తిగత విమర్శలు, సంచలన వ్యాఖ్యలతో రాజకీయ లాభాలు పొందాలని ప్రయత్నిస్తున్నప్పటికీ, రాహుల్ గాంధీ రాజకీయాలు ప్రజా సమస్యలపై, సామాజిక న్యాయంపై కేంద్రీకృతమై ఉంటాయని ఆమె పేర్కొన్నారు. నిజమైన నాయకత్వం అంటే మాటల్లో కాదు, కార్యాచరణలో కనిపించాలన్నారు. మహిళలను శక్తివంతం చేసే దిశగా రాహుల్ గాంధీ చేస్తున్న ప్రయత్నాలు దేశవ్యాప్తంగా ఒక సానుకూల మార్పుకు దారి తీస్తున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఇలాంటి నాయకత్వాన్ని తక్కువ చేసి చూపేందుకు అసభ్య పదజాలం వినియోగించడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని డా. బోయలపల్లి వ్యాఖ్యానించారు. దేశానికి అవసరమైనది గౌరవం, సమానత్వం, సాధికారతను ముందుకు తీసుకెళ్లే నాయకత్వమని, ఆ విలువలను ప్రతిబింబించే నాయకుడిగా రాహుల్ గాంధీ కొనసాగుతున్నారని ఆమె తెలిపారు.

## భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

**- మూడు దశల్లో అభివృద్ధి పనులు**

**- మాస్టర్ ప్లాన్‌పై చర్చించిన మంత్రులు పొంగులేటి, సురేఖ, తుమ్మల, వాకాటి**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 20:**



తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన అభివృద్ధికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, వాకాటి శ్రీహరి అన్నారు.భద్రాద్రిని ఒక అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉందని వెల్లడించారు. భద్రాచలం ఆలయ రూపురేఖలను మార్చేలా రూపొందించిన మాస్టర్ ప్లాన్ పై శుక్రవారం నాడు సచివాలయంలోని మంత్రి కొండా సురేఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రెండు వందల సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని ఆగమ శాస్త్రం ప్రకారం భక్తుల మనోభావాలకు అనుగుణంగా మూడు దశల్లో ఆలయాన్ని అభివృద్ది చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారితో చర్చించిన తర్వాత మాస్టర్ ప్లాన్‌కు తుదిరూపునివ్వాలని సమావేశంలో నిర్ణయించారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు ప్రారంభమయ్యేనాటికి భద్రాచలంలో పుష్కర ఘాట్‌తో పాటు మొదటి దశ ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలాన్ని తెలంగాణలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక హబ్‌గా మారుస్తామన్నారు. భద్రాచలం సమీపంలోని రామవరంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గోదావరి పుష్కరాలలో భాగంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన కొరివి వీరభద్రస్వామి దేవాలయం, మల్లూరు లోని నరసింహాస్వామి దేవాలయాలను కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయిక్ , శాసనసభ్యులు తెల్లం వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# బడుగులకు భరోసా భట్టి విక్రమార్క బడ్జెట్!

*భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేర్కొన్నట్టు ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే పరిపాలన లక్ష్యం అంటూ తెలంగాణ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగాన్ని శుక్రవారం ప్రారంభించడం నిశితంగా చూస్తుంటే ప్రజా ప్రభుత్వ దృక్పథం, దృష్టి సుస్పష్టమవుతున్నది. ఒక దళిత బిడ్డ, నిమ్న వర్గాల ఆశాజ్యోతిగా భట్టి విక్రమార్క దేశ చరిత్రలోనే ఇన్నిసార్లు పద్దులు పెట్టడం మొదటిసారిగా రికార్డు సృష్టించారు. ఇక బడ్జెట్ అంటే అంకెలు, సంఖ్యలు మాత్రమే కాదు. ప్రభుత్వాన్నే నమ్ముకున్న ప్రజల జీవన స్థితి గతుల మార్పుకు దోహదపడే లెక్కలని చెబుతూ తన ప్రసంగాన్ని రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల నాయకత్వంలో, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, యువత సాధికారత, ఆర్థిక క్రమశిక్షణల మధ్య సమతుల్యం దిశగా ప్రజా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్నది. అందుకే, ఇది ప్రజలకే అత్యంత ప్రాధాన్యతనిచ్చే బడ్జెట్ గా పేరొందింది. పరిపాలనలో సంక్షేమానికి, సబ్బండవర్ణాల అభివృద్ధి అధిక ప్రాధాన్యత ఇవ్వడమే ఈ బడ్జెట్ ప్రధాన ఉద్దేశ్యం. పరిపాలన కేవలం కార్యాలయాలకే పరిమితం కాదని, అది ప్రజల దైనందిన జీవితంలో కూడా కనిపించాలని నొక్కి చెప్పడం చూస్తే... ప్రజా ప్రభుత్వ కార్యాచరణ ఏమిటో అవగతమవుతుంది.*



అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. ప్రజల నుండి పన్నుల రూపంలో వచ్చిన సొమ్మును, తిరిగి వారి అభ్యున్నతి కోసమే వెచ్చించడమే లక్ష్యంగా అడుగులు వేస్తుంది. ప్రతి పైసకు తాము కాపలాదారులుగా ఉంటూ, ఆదర్శవంతమైన పాలనలో రాష్ట్రాన్ని దేశానికే తలమానికంగా నిలబెట్టడం జరుగుతున్నది. సుస్థిర రాజకీయ వ్యవస్థ, పటిష్ఠమైన ప్రణాళిక, దూరదృష్టి, ప్రజలకు మేలుచేయాలనే పట్టుదలతో ముందుకు సాగుతున్నది. తెలంగాణ ప్రజల ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలను నిజం చేసే సంకల్ప పత్రం. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అద్దం పట్టే విధంగా బడ్జెట్ రూపకల్పన సాగింది. భారత రాజ్యాంగ విలువలకు కట్టుబడి, పారదర్శకతతో పాలన సాగుతుతున్నది. గొప్పల కోసం అబద్ధాలు చెప్పడం కాకుండా, వాస్తవాల పునాదుల మీద ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది. మభ్యపెట్టే మాయమాటలు చెప్పడండ ప్రశ్నించిన వారిని దూషించే తరహాలో కాకుండా, బాధ్యతతో ఎవరు ప్రశ్నించిన బాధ్యతతోనే వారికి సమాధానం చెబుతామన్న స్ఫూర్తితో ప్రజా పాలన సాగుతున్నది. ప్రజల సంకల్పం, ప్రభుత్వ దృఢ నిశ్చయంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పకడ్బందీగా పునాదులు వేస్తున్నది. రైతు సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్య, ఆరోగ్యం, విద్యార్థులకు పౌష్టికాహారం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, తెలంగాణను సుస్థిరమైన అభివృద్ధి వైపుకి నడిపించేదిగా ప్రజా ప్రభుత్వం బడ్జెట్ రూపొందించింది.

ఇదొక ఫ్యూచరిస్టిక్ బడ్జెట్ గా అందరూ అభివర్ణించడం స్వాగతనీయం. అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యమిస్తూ శరవేగంగా అడుగులు ముందుకు పడుతున్నాయి. రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ ఆర్థిక వృద్ధిని దృష్టిలో పెట్టుకొని మౌలిక వసతుల కల్పనకు సరిపడే నిధుల కేటాయింపులు జరిగాయి. తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ లక్ష్యానికి బడ్జెట్ పెద్ద పీట వేసింది. అన్ని రంగాలు, అన్ని వర్గాలకు నిధులు కేటాయించింది ప్రజా ప్రభుత్వం. విద్యారంగంలో ప్రభుత్వం ఇటీవల కాలంలో చేపట్టిన సంస్కరణలకు, ప్రజారోగ్య సంరక్షణకు అత్యధిక నిధులు కేటాయించింది. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా రాష్ట్రంలో కూడా మార్పులు తీసుకురావడం జరిగింది. ప్రీ ప్రైమరీ నుంచి ప్లస్ టూ వరకు విద్యార్థులు ఒకే చోట ప్రభుత్వ స్కూల్లో చదివే విధానాన్ని అమలు చేశారు. అప్పులు, ఆదాయానికి సంబంధించి పారదర్శకంగా అన్ని వివరాలు వెల్లడించడం జరిగింది. ఒకవైపు రాష్ట్ర ఆదాయం పెంచుకోవడంపై దృష్టి సారిస్తూ అభివృద్ధి కోసం వేగంగా అడుగులు వేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం సాహసోపేతమైన కార్యక్రమం. దాదాపు 1.15 కోట్ల కుటుంబాలకు ప్రభుత్వం రూ. 5 లక్షల జీవిత బీమా కవరేజీని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ పథకం అమలు జరిగితే ఒక బలమైన సామాజిక సందేశం యావత్ దేశానికి అందుతుంది. ఇది కేవలం సంక్షేమం మాత్రమే కాదు – ఇది అనివార్యమైన పథకం కూడా. భూమి ఉన్న ప్రతి పేద కుటుంబాలకు ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షల సాయం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అందుతుంది. ఒక పేదవాడికి, ఇల్లు జీవితకాల కల. విద్యా రంగాన్ని బలోపేతం చేసే చర్యల్లో భాగంగా, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను స్థాపించాలనే ప్రణాళిక ఒక సామాజికంగా అవసరమైన ఆలోచన. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాల విద్యార్థులను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం సమ్మిళిత, సామాజిక సమానత్వానికి ముందడుగు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు అల్పాహార పథకం పటిష్ఠంగా అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించడం స్వాగతనీయం. చివరగా, అనేక సవాళ్ళు, ఆర్థిక ఒత్తిడులను ఎదుర్కొన్నప్పటికీ, తెలంగాణ రాష్ట్రం "బూడిదలో నుంచి ఫీనిక్స్ పక్షి మళ్ళీ లేచినట్లు" అభివృద్ధి దిశగా వడివడిగా ముందుకు సాగుతోంది అనడానికి ఈ బడ్జెట్ కేటాయింపులే నిలువెత్తు నిదర్శనం.



**- సాగర్ వనపర్తి,**
పాలసీ అనలిస్టు. 9100004402.

## హైదరాబాద్‌లోని ఏఆర్‌సీఐలో Nd-Fe-B రేర్ ఎర్త్ పర్మినెంట్ మ్యాగ్నెట్స్ తయారీ కోసం పైలట్ ప్లాంట్ ఏర్పాటు






**హైదరాబాద్ వెలుతురు మార్చి 20:**
భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం పరిధిలోని స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ అయిన హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ పౌడర్ మెటలర్జీ అండ్ న్యూ మెటీరియల్స్(ఏఆర్‌సీఐ)లో చీఎ-ఖీవ-దీ (నియోడైమియం-ఐరన్-బోరాన్) రేర్ ఎర్త్ పర్మినెంట్ మ్యాగ్నెట్స్ తయారీ కోసం ఒక పైలట్ ప్లాంట్ ఏర్పాటుచేశారు. ఈ పైలట్ ప్లాంట్‌ను భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం కార్యదర్శి ప్రొఫెసర్ అభయ్ కరాండికర్, ఏఆర్‌సీఐ డైరెక్టర్ డాక్టర్ ఆర్. విజయ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం మాజీ కార్యదర్శి, ఏఆర్‌సీఐ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ అశుతోష్ శర్మ, మిధాని, మాజీ సీఎండీ, టెక్నికల్ రివ్యూ కమిటీ మెంబర్ డాక్టర్ ఎస్.కె.ఝా, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్(ఏఎన్ఆర్ఎఫ్) సీఈఓ డాక్టర్ శివకుమార్ కళ్యాణరామన్‌తో పాటు వివిధ పరిశ్రమలు, జాతీయ సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. ఏఆర్‌సీఐలో ఏర్పాటుచేసిన ఈ ప్లాంట్ స్ట్రిప్-కాస్ట్ అల్లాయ్ నుంచి ఫినిష్డ్ సింటర్డ్ మాగ్నెట్స్ వరకు పూర్తి స్థాయి తయారీ విధానాన్ని అవలంబిస్తుంది. దృఢమైన, స్వయం సమృద్ధి కలిగిన తయారీ వ్యవస్థ అభివృద్ధికి వీలు కల్పిస్తుంది. అరుదైన ఖనిజాల రంగంలో స్వయం సమృద్ధిని సాధించడానికి, ప్రపంచ అరుదైన ఖనిజాల వాల్యూ చైన్‌లో భారతదేశ స్థానాన్ని బలోపేతం చేయడానికి ఈ పైలట్ ప్లాంట్ ఒక ముఖ్యమైన అడుగు. ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన వ్యవస్థలు, ఎలక్ట్రానిక్స్, అధునాతన తయారీ సాంకేతికతలలో చీఎ-ఖీవ-దీ అయస్కాంతాలు అత్యవసరమైన భాగాలు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అభయ్ కరాండికర్ మాట్లాడుతూ.. ప్రపంచ సరఫరా గొలుసులో తలెత్తే లోపాలు, స్వచ్ఛ ఇంధనం, అధునాతన తయారీ రంగాలలో భారతదేశంలో పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా అరుదైన ఖనిజాలలో వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని నిర్మించడంలో ఈ ప్లాంట్ ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు. వికసిత్ భారత్-2047 దిశగా పయనిస్తున్న వేళ, వనరుల పరిమితులను అధిగమించడం, కీలక సాంకేతికతలలో స్వదేశీ సామర్థ్యాలను బలోపేతం చేయడం మన అభివృద్ధి వ్యూహంలో ప్రధానమని ఆయన అన్నారు. ఇలాంటి సదుపాయాల ఏర్పాటు ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించడమే కాకుండా, ఆటుపోట్లకు తట్టుకునే సామర్థ్యాన్ని, పోటీతత్వాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. సంస్థాగత విధానాలు, మిషన్-ఆధారిత కార్యక్రమాల ద్వారా పరిశోధనలను భారీ ఆవిష్కరణలుగా మార్చడానికి ఒక అనుకూలమైన వ్యవస్థను నిర్మిస్తున్నామని అన్నారు. సరికొత్త సాంకేతికతలలో భారతదేశాన్ని ప్రపంచ అగ్రగామిగా నిలబెట్టడంలో భాగస్వాములు కావాలని పరిశ్రమలు, అంకుర సంస్థలు, విద్యాసంస్థలను ప్రొఫెసర్ అభయ్ కరాండికర్ ఆహ్వానించారు. ప్రస్తుతం రేర్ ఎర్త్ మాగ్నెట్ సరఫరా గొలుసులు ప్రపంచవ్యాప్తంగా కేవలం కొన్ని చోట్ల మాత్రమే కేంద్రీకృతమై ఉన్నాయని, ఇది అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇబ్బందికరంగా మారిందని గుర్తు చేశారు. ఖనిజాల నుంచి అయస్కాంతాల తయారీ వరకు వాల్యూ చైన్ అంతటా స్వదేశీ సామర్థ్యాలను స్థాపించడం వల్ల సరఫరా భద్రత, పోటీతత్వం, సాంకేతిక నాయకత్వం పెరుగుతాయని, ఖర్చు తగ్గుతుందని అన్నారు. సాంకేతికత ధ్రువీకరణ, సులభతర ప్రక్రియ, పరిశ్రమల సహకారం, ప్రదర్శన, స్వదేశీ ఆవిష్కరణలను వాణిజ్య తయారీ స్థాయికి తీసుకెళ్లడం, డీప్-టెక్ స్టార్టప్‌లు, ప్రైవేట్ రంగ భాగస్వామ్యానికి మద్దతు ఇవ్వడానికి ఈ పైలట్-స్కేల్ ప్లాంట్ ఒక కీలక వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఏఆర్‌సీఐ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ అశుతోష్ శర్మ మాట్లాడుతూ.. పరిశోధన స్థాయి నుంచి తయారీ స్థాయికి మారడమే ఈ పైలట్ ప్లాంట్‌ను నిజంగా విశిష్టమైనదిగా చేస్తుందని అన్నారు. దీనిలోని సరళత నిరంతర ఆవిష్కరణలకు, ప్రక్రియ ఆప్టిమైజేషన్‌కు, ఉత్పత్తి అభివృద్ధికి వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు. ఏఎన్ఆర్ఎఫ్ సీఈఓ డాక్టర్ శివకుమార్ కళ్యాణరామన్ మాట్లాడుతూ.. భారతదేశపు ఈవీ వ్యవస్థతో సహా కీలక సాంకేతికతలను వేగవంతం చేయడానికి 'మిషన్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఇన్ హై-ఇంపాక్ట్ ఏరియాస్'(ఎంఏహెచ్ఏ) చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. అనువర్తిత పరిశోధనలలో చురుకుగా పాల్గొనవలసిందిగా ప్రైవేట్ రంగాన్ని ఆహ్వానించారు. ఏఆర్‌సీఐ డైరెక్టర్ డాక్టర్ ఆర్. విజయ్ మాట్లాడుతూ.. అరుదైన ఖనిజాల వెలికితీత నుంచి అయస్కాంత తయారీ వరకు ఏఆర్‌సీఐ పూర్తిస్థాయి 'మినరల్-టు-మార్కెట్' వ్యవస్థను అభివృద్ధి చేస్తోందని, ఇది పరిశ్రమలతో అనుసంధానాన్ని బలోపేతం చేస్తుందని తెలిపారు. కాగా, ఈ పైలట్ ప్లాంట్ పరిశ్రమల భాగస్వామ్యాన్ని ప్రేరేపిస్తుందని, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని, స్వదేశీ అరుదైన ఖనిజ అయస్కాంతాల సాంకేతికతల వాణిజ్యీకరణకు మద్దతు ఇస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఇది భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వ్యవస్థ, అధునాతన మెటీరియల్స్ తయారీ వృద్ధికి కూడా దోహదపడుతుంది. ఆత్మనిర్భర్ భారత్‌ను సాధించడానికి, వికసిత్ భారత్ 2047 సంకల్పాన్ని సాకారం చేసుకోవడానికి ఇది ఒక కీలక అడుగు.

# సంపాదకీయం.. అభిశంసనతో సాధించేదేమిటి ?




సర్ ప్రక్రియలతో అనేక రాష్ట్రాల్లో లక్షల ఓట్లు తొలగించారు. అయితే తొలగించిన ఓట్లకు సంబంధించి ఎక్కడా పెద్దగా ఫిర్యాదులు అందలేదు. దీంతో ఇప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆయా పార్టీలు తిరిగి అధికారం పొందుతాయా అన్న సందేహంలో ఉన్నాయి. ప్రధానంగా బెంగాల్లో మమతా బెనర్జీకి అధికార భయం పట్టుకుంది. సర్‌తో బెంగాల్లో 60 లక్షలకు పైగా ఓట్లు తొలగించారని తెలుస్తోంది. సర్ ప్రక్రియ ముగిసిన తరవాత వివిధ రాష్ట్రాలకు ఎన్నికల నగారా మోగింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దఫాల్లోనూ, మిగిలిన చోట్ల ఏప్రిల్ 9న ఒకే దఫాతో ఎన్నికలు ముగుస్తాయి. ఐదు అసెంబ్లీల పరిధిలో 824 స్థానాలకు జరగనున్న ఈ ఎన్నికల్లో ఎస్ఐఆర్ పక్రియతో సుమారు కోటీ 40 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. అయితే ఏ రాష్ట్రంలోనూ ప ఎద్దగా వ్యతిరేకత రాలేదు. వ్యతిరేకత కేవలం మమతా బెనర్జీ, స్టాలిన్ లాంటి వారి నుంచి వచ్చాయి. తాము ఓట్లు కోల్పోయామని పదుల సంఖ్యలో కూడా ఎవ్వరూ ముందుకు రాకపోవడం గమనించాలి. అయితే ఓటు నమోదులో ఇప్పటికీ శాస్త్రీయ పద్దతిని అవలంబించడం లేదు. పక్కాగా ఓటరు కార్డు దక్కడం లేదు. ఓటు నమోదు మొదలు, ఓటు తొలగింపు వరకు అంతా గందరగోళంగా సాగుతోంది. ఈ క్రమంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టారు. ఎన్నికల కమిషన్ ఓ రాజ్యాంగ ప్రతిపత్తి గలిగిన సంస్థ. దాని పని అది చేసుకుంటూ పోతున్నది. ఎవరు అధికారంలో ఉన్నా, ఎన్నికల కమిషన్ పనిచేస్తూనే ఉంది. కానీ విపక్ష కాంగ్రెస్, తదితర పార్టీలకు ఇది మింగుడు పడడం లేదు. అందుకు జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన నోటీసులు ఇచ్చారు. ఇది కేవలం రాజ్యాంగ సంస్థ నిజాయితీని నిలదీయడం తప్ప మరోటి కాదు. ఇప్పటికే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం ప్రవేశ పెట్టిన కాంగ్రెస్ తదితర పక్షాలు తలబొప్పి కట్టించుకున్నాయి. ఇకపోతే రానున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో 17.4 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంది. ప్రత్యేక సమగ్ర ఓటర్ల పరిశీలన సర్ పేరుతో తొలగించండతో తట్టుకోలేక పోతున్న ఓట్లను ప్రతిపక్షాలు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను నిలదీసే లక్ష్యంతో అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. బెంగాల్, అసోం లాంటి రాష్ట్రాల్లో పక్కనే ఉన్న బంగ్లా జాతీయు నోటిఫికేషన్ రాగానే బెంగాల్ సిఎస్, డిజిపి, హోం శాఖ కార్యదర్శి, కొల్‌కతా సిపిలను ఇసి బదిలీ చేయడం ద్వారా మమతకు వత్తాసుగా ఉన్న వారిని తొలగించింది. పశ్చిమ బెంగాల్‌లో పగ్గాలు చేజిక్కించుకోవాలని, కేరళం, తమిళనాడులోనూ అధికారం నిలబెట్టుకునేందుకు ఆయా పార్టీలు చేస్తున్న ప్రయత్నాలకు నిజంగానే సర్ విఘాతం కలిగించి ఓట్లను తొలగించే ప్రక్రియ జరిగింది. అక్రమంగా ఇక్కడ తిష్టవేసి ఓటర్లుగా మారారు. వారే రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉండాలో నిర్ణయించే దశకు చేరుకున్నారు. మరో వైపు ఒక్క చట్టబద్ధమైన ఓటరు కూడా తన ఓటు హక్కు కోల్పోకుండా చూశామని సిఇసి జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు. ఒక్క అనర్హుడు కూడా ఓటు వేసే అవకాశం లేకుండా చూడటమే తన లక్ష్యమని చెప్పారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తులతో సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన అప్పిలేట్ ట్రిబ్యునళ్లు రోజుకు లక్ష వరకూ ఫిర్యాదులను పరిష్కరిస్తున్నాయి.

ఉంటుంది. ఓ వైపు మత విద్వేషాలు, హింసను రెచ్చగొట్టడం ద్వారా కుల, మత విభజనను తీసుకురావడం ద్వారా మరోమారు అధికారంలో కొనసాగాలని మమతా బెనర్జీ, స్టాలిన్ లాంటి వారు ఎత్తులు వేస్తున్నారు. అందుకే మమతా బెనర్జీ ఏకంగా 50శాతం సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు నిరాకరించింది. తమిళనాడులో డిఎంకె నేతృత్వంలోని ప్రభుత్వం రెండోసారి అధికారాన్ని నిలబెట్టు కునేందుకు ప్రజాతీర్పును కోరుతోంది. పదేళ్ల పాలనలో అభివృద్ధి చెందిన దేశాల జీవన ప్రమాణాలతో పోటీ పడేలా కేరళంను తీర్చిదిద్ది, తీవ్ర పేదరికాన్ని తరిమేసి, ఎన్నో ఉద్యోగావకాశాలు కల్పించినట్లు పినరయి విజయన్ నేతృత్వంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ చెప్పుకుంటోంది. ప్రజానుకూల పాలనకు, ప్రజలపై ఉన్న నమ్మకానికి ప్రతీకగా మరోమారు విజయం సాధిస్తామని చెబుతోంది. అయిదు రాష్ట్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య యుతంగా జరగాలని కోరుకుంటున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. అయితే జ్ఞానేశ్ కుమార్‌ను అభిశంసిండం అంత సులువు కాదు. అధికార ఎన్‌డిఎ పూర్తి మద్దతుతో ఉండండతో ఈ ప్రయత్నం ఎరవేరక పోవచ్చు. అలాగే సర్ ప్రక్రియను అడ్డుకోవడం ద్వారా బీహార్‌లో కాంగ్రెస్ తలబొప్పి కట్టించుకుంది. మమతా బెనర్జీ కూడా సుప్రీంతో చివాట్లు తింది. ఇవన్నీ మరచి వీరు చేస్ఏ ప్రయత్నాలతో రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసే పని తప్ప మరోటి కాదని గుర్తించాలి. అలాగే అధికారంలో ఉంటూ మమతా బెనర్జీ లాంటి వారు రాజ్యాంగ విరుద్ధ చర్యలకు పాల్పడడం క్షమించరాని నేరంగా పరిగణించాలి.

## మధ్యప్రాచ్యంలో తగ్గని ఉద్రిక్తతలు

- అమెరికా ,ఇజ్రాయిల్‌లకు మద్దతు ఇస్తే దాడులు తప్పవు
- గల్ఫ్ దేశాలకు ఇరాన్ గట్టి హెచ్చరికలు




**టెహ్రాన్,మార్చి20( వెలుతురు):**
మధ్యప్రాచ్యంలో యుద్ధ ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరిన తరుణంలో, ఇరాన్ తన పొరుగు దేశాలకు కీలక విజ్ఞప్తి చేస్తూనే పరోక్ష హెచ్చరికలు జారీ చేసింది. తమపై దాడులు చేయడానికి అమెరికాకు, ఇజ్రాయెల్‌కు తమ భూభాగాలను లేదా సైనిక స్థావరాలను ఉపయోగించుకోనివ్వవద్దని పశ్చిమాసియా దేశాలను ఇరాన్ కోరింది. ప్రస్తుత సంక్షోభానికి ప్రాంతీయ దేశాల్లో ఉన్న అమెరికా సైనిక స్థావరాలే ముఖ్య కారణమని ఇరాన్ విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ స్థావరాల నుంచే తమపై దాడులు జరుగుతున్నాయని ఇరాన్ ఆరోపిస్తోంది. ఐక్యరాజ్యసమితి చార్టర్, అంతర్జాతీయ చట్టాల ప్రకారం.. ఏ దేశం కూడా తన భూభాగాన్ని వేరొక దేశంపై దాడి చేయడానికి మూడవ పక్షానికి ముఖ్యంగా అమెరికా, ఇజ్రాయెల్‌లకు ఇవ్వకూడదని ఇరాన్ గుర్తు చేసింది. అమెరికా దాడులకు సహకరించే లేదా సౌకర్యాలు కల్పించే దేశాలను కూడా దురాక్రమణలో భాగస్వాములుగానే పరిగణిస్తామని, అటువంటి స్థావరాలు తమకు 'లక్ష్యాలు' అవుతాయని ఇరాన్ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయ్ హెచ్చరించారు. తమ సార్వభౌమాధికారంపై దాడులు జరిగితే, అంతర్జాతీయ చట్టాల ప్రకారం తమను తాము రక్షించుకునే హక్కు తమకు ఉందని ఇరాన్ స్పష్టం చేసింది. సౌదీ అరేబియా వంటి దేశాలు చేస్తున్న వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని, ఈ ప్రాంతంలో అస్థిరతకు అమెరికా, జియోనిస్ట్ (ఇజ్రాయెల్) శక్తులే కారణమని ఇరాన్ విమర్శించింది.

## ముగిసిన రంజాన్ ఉపవాసాలు

- నేడు పవిత్ర రంజాన్ పండగ



**హైదరాబాద్,మార్చి20( వెలుతురు):**
పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. చివరి శుక్రవారం దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. గురువారం నెలవంక దర్శనం లేకపోవడంతో శుక్రవారం నెలవంక ఆధారంగా శనివారం రంజాన్ పండగను నిర్ణయించారు. దీంతో నెల రోజుల ఉపవాస దీక్షలను విరమించి పండగను జరుపకోబోతున్నారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లో 9వ నెల అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండి ప్రార్థనలు ఆచరించారు. ఖురాన్ పఠించారు. ముఖ్యంగా ఈ మాసంలో దానధర్మాలు విరివిగా చేస్తారు. పవిత్ర ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ఆత్మ పరిశీలనకు, స్వీయ క్రమశిక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తారు. ఇలా నెల రోజుల ఉపవాసాల అనంతరం నెలవంక కనిపించిన తర్వాత ఈద్ అల్ ఫితర్ అంటే రంజాన్ పండుగ జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే అతిముఖ్యమైన పండుగల్లో రంజాన్ అత్యంత ప్రధానమైనది. ఎంతో భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో రంజాన్ పండుగను ఆచరించారు. ముస్లిం ఆచరించే చంద్రమాన క్యాలెండర్‌లో రంజాన్ లేదా రమాదన్ అనేది తొమ్మిదో నెల. ఈ రంజాన్ పండుగ ఆధ్యాత్మిక చింతన, దానధర్మాలు, క్రమశిక్షణ వంటి వాటికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ రంజాన్ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని ముస్లిం పండితులు చెబుతారు. సాధారణంగా సౌదీ అరేబియాలో నెలవంక కనపించిన తర్వాతి రోజు భారత్‌లో రంజాన్ మాసంప్రారంభం కావడం అనేది ఆనవాయితీగా వస్తోంది. ఇక రంజాన్ పండుగ మార్చి 20 తేదీన నెలవంక దర్శనం ఆధారంగా జరుపుకుంటున్నారు.

# 400 హామీలు.. అమలు ఎంత? ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాలి!



**మన్నారం నాగరాజు**
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

*ప్రజాస్వామ్యం అనే పదం మనకు వినిపించినప్పుడు మనసులో మెదిలేది ఓటు హక్కు, ఎన్నికలు, ప్రభుత్వ మార్పు మాత్రమే కాదు. అది అంతకంటే లోతైన భావన. అది ఒక సామాజిక ఒప్పందం. ప్రజలు తమ ఆశలు, తమ భవిష్యత్తు, తమ పిల్లల జీవితాలను ఒక ప్రభుత్వానికి అప్పగించే వ్యవస్థ. ఆ అప్పగింత వెనుక ఉన్నది నమ్మకం. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వానికి ఒక బాధ్యత మాత్రమే కాదుఒక ధర్మం. కానీ అదే నమ్మకాన్ని రాజకీయ లాభాల కోసం వినియోగించి, ఎన్నికల సమయంలో మాటలతో గెలిచి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మాటలను మర్చిపోతే, అది ప్రజాస్వామ్యానికి ఒక పెద్ద హెచ్చరిక.*

తెలంగాణలో ఇటీవల ఏర్పడిన రాజకీయ పరిస్థితులు ఈ అంశాన్ని మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో "ఆరు గ్యారెంటీలు" అనే నినాదంతో ప్రజల ముందుకు వచ్చిన ప్రభుత్వం, ప్రతి వర్గానికీ ఒక ఆశ చూపింది. మహిళలకు భరోసా, రైతులకు మద్దతు, యువతకు ఉపాధి, పేదలకు సంక్షేమం, ఇలా ప్రతి వర్గాన్ని ఆకర్షించేలా హామీలు ఇచ్చింది. "గ్యారెంటీ" అనే పదం ప్రజల్లో ఒక నమ్మకాన్ని కలిగించింది. అది కేవలం ఎన్నికల వాగ్దానం కాదు, ఖచ్చితంగా అమలు అవుతుందని ప్రజలు నమ్మారు. అదే నమ్మకం ఓటుగా మారింది. అదే ఓటు అధికారంగా మారింది.

అయితే ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రజలు ప్రశ్నించడం ప్రారంభించారు. "ఆ గ్యారెంటీలు ఎక్కడ?" అనే ప్రశ్న ప్రతి వర్గం నుంచి వినిపిస్తోంది. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదు. ఇది ప్రజల మనసులో ఉన్న అసంతృప్తి. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలు ఇప్పుడు వారి జీవితాల్లో కనిపించకపోతే, వారు ప్రశ్నించడం సహజం. కానీ ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన ప్రభుత్వం, మాటలతో తప్పించుకోవడానికి ప్రయత్నిస్తే, అది ప్రజల విశ్వాసాన్ని మరింత దెబ్బతీస్తుంది.

ఇలాంటి పరిస్థితుల్లో అసెంబ్లీ వేదికపై వినిపిస్తున్న భాష మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం పాత్ర చాలా కీలకం. వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. తప్పులను ఎత్తిచూపాలి. ప్రజల తరఫున నిలబడాలి. అదే వారి బాధ్యత. అలాంటి ప్రతిపక్షాన్ని "తొక్కుకుంటా పోతా" అనే భాషలో సమాధానం ఇవ్వడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. విమర్శలను అణచివేయడం కాదువాటికి సమాధానం ఇవ్వడం నాయకత్వ లక్షణం. కానీ విమర్శలను అణచివేయాలనే భావనతో మాట్లాడే భాష, ప్రజల్లో ఒక సందేశాన్ని ఇస్తుందిఈ ప్రభుత్వం ప్రశ్నలను స్వీకరించడానికి సిద్ధంగా లేదనే భావన.

ప్రభుత్వం ఒక విషయం గుర్తుంచుకోవాలి,ప్రతిపక్షం అంటే కేవలం రాజకీయ ప్రత్యర్థి కాదు. అది ప్రజల గొంతుక. వారు అడిగే ప్రతి ప్రశ్న వెనుక ప్రజల బాధ ఉంటుంది. వారి ఆశ ఉంటుంది. ఆ ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా, వాటిని తేలిగ్గా తీసుకుంటే, అది ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే చర్య. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఉన్నంతవరకు మాత్రమే అది బలంగా ఉంటుంది.

ఇప్పుడు "400 హామీలు" అనే విషయం కూడా పెద్ద చర్చకు దారితీస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల సంఖ్య పెద్దది. కానీ ఇప్పుడు ప్రజలు అడుగుతున్నది ఒకే ప్రశ్న,అమలు ఎంత? ప్రచారం ఎంత? హామీలు ఇవ్వడం సులభం. కానీ వాటిని అమలు చేయడం కష్టం. కానీ అమలు చేయకపోతే, ఆ హామీలు ప్రజల మదిలో మోసం అనే భావనగా మిగిలిపోతాయి. ఈరోజు అదే పరిస్థితి కనిపిస్తోంది. నిరుద్యోగుల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు చాలా కీలకమైనవి. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పినప్పుడు, యువతలో ఒక ఆశ ఏర్పడింది. కానీ ఇప్పుడు వారు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితి ఏమిటి? ఉద్యోగాలు ఎక్కడ? నియామక ప్రక్రియ ఎంతవరకు వచ్చింది? నిరుద్యోగ భృతి ఎక్కడ? ఈ ప్రశ్నలకు సమాధానం లేకపోతే, యువతలో నిరాశ పెరుగుతుంది. ఆ నిరాశ ఒక సమయంలో అసంతృప్తిగా మారుతుంది.

రైతుల విషయంలో కూడా ఇదే పరిస్థితి. మద్దతు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, ఆ మద్దతు నిజంగా అందించిందా? ప్రతి రైతుకు చేరిందా? లేక కొంతమందికే పరిమితమైందా? రైతు బంధు వంటి పథకాలు సమగ్రంగా అమలవుతున్నాయా? లేక వాటిలో కూడా అసమానతలు ఉన్నాయా? ఈ ప్రశ్నలు కేవలం రాజకీయంగా లేవనెత్తబడుతున్నవి కాదుప్రజల అనుభవాల నుండి వస్తున్నవి.

విద్యార్థుల విషయంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి ఇచ్చిన హామీలు కూడా సందేహాలకు దారితీస్తున్నాయి. "100 రోజుల్లో పూర్తి చేస్తాం" అనే మాట వినిపించింది. కానీ ఇప్పుడు విద్యార్థులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఏమిటి? బకాయిలు పూర్తిగా చెల్లించబడ్డాయా? లేక ఇంకా పెండింగ్‌లో ఉన్నాయా? ఈ ప్రశ్నలకు స్పష్టత అవసరం.

ఇక బీసీ వర్గాల విషయం మరింత సున్నితంగా మారింది. తెలంగాణలో బీసీలు ఒక కీలక వర్గం. ఎన్నికల సమయంలో ఈ వర్గాలకు ఇచ్చిన హామీలు కూడా పెద్దవి. కానీ ఇప్పుడు వినిపిస్తున్న ఆరోపణలు ఏమిటంటేబీసీ కార్పొరేషన్ నిధులు విడుదల కాలేదు. ఎంబీసీలకు ప్రాధాన్యం లేదు. అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయి. ఈ పరిస్థితుల్లో ప్రజలు అడుగుతున్న ప్రశ్న సరళమైనది"ఈ రెండున్నర సంవత్సరాలలో మీరు ఏం చేశారు?"

ప్రభుత్వం ఈ ప్రశ్నలకు గణాంకాలతో సమాధానం ఇవ్వాలి. పారదర్శకతతో ముందుకు రావాలి. లేకపోతే ప్రజలలో అనుమానాలు పెరుగుతాయి. ఆ అనుమానాలు చివరకు అసంతృప్తిగా మారుతాయి. ప్రజాస్వామ్యంలో ఇది ప్రమాదకరమైన పరిణామం.

అసెంబ్లీ వేదికపై జరుగుతున్న చర్చలు కూడా ప్రజాస్వామ్య స్థాయిని ప్రతిబింబిస్తాయి. ఆ వేదిక ప్రజల సమస్యలపై చర్చించడానికి ఉండాలి. కానీ అది రాజకీయ ఆరోపణల వేదికగా మారితే, ప్రజలు నిరాశ చెందడం సహజం. ముఖ్యమంత్రి మాట్లాడే ప్రతి మాట ప్రజలకు ఒక సందేశం. ఆ సందేశం బాధ్యతతో ఉండాలి. కానీ అది అహంకారంతో నిండిపోతే, ప్రజలు దాన్ని తిరస్కరిస్తారు.

"తొక్కుకుంటా పోతా" అనే భాష ఒక నాయకుడికి తగినదా? ప్రజాస్వామ్యానికి తగినదా? లేక అది ఒక రాజకీయ అసహనానికి సంకేతమా? ఈ ప్రశ్నలు ఇప్పుడు ప్రజలలో వినిపిస్తున్నాయి. నాయకత్వం అంటే అహంకారం కాదుబాధ్యత. నాయకత్వం అంటే విమర్శలను అణచివేయడం కాదువాటిని స్వీకరించడం.

ప్రస్తుతం తెలంగాణలో ప్రజల అభిప్రాయం క్రమంగా మారుతోంది. వారు ఇప్పుడు కేవలం మాటలను నమ్మడం లేదు. పనిని చూస్తున్నారు. హామీలు అమలయ్యాయా లేదా అనే దానిపై ఆధారపడి తమ అభిప్రాయాన్ని మార్చుకుంటున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచి పరిణామం. ఎందుకంటే ప్రశ్నించే ప్రజలు ఉన్నప్పుడు మాత్రమే బాధ్యతాయుత పాలన వస్తుంది.

ప్రజలు మౌనం వహించవచ్చు. కానీ వారు మర్చిపోరు. ప్రతి హామీని గుర్తుంచుకుంటారు. ప్రతి మాటను గుర్తుంచుకుంటారు. ప్రతి చర్యను గమనిస్తారు. ఎన్నికల సమయంలో తమ తీర్పును ఇస్తారు. ఇది ప్రజాస్వామ్య సత్యం. ప్రస్తుతం ప్రభుత్వం ముందున్న అతిపెద్ద సవాలుప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందడం. అది మాటలతో సాధ్యం కాదు. పనులతో మాత్రమే సాధ్యం. ఇచ్చిన హామీలను అమలు చేయడం ద్వారా మాత్రమే అది సాధ్యం.

ప్రజలు ఒక్కటే కోరుకుంటున్నారుమాట ఇచ్చినవారు మాట నిలబెట్టాలి. అదే ప్రజాస్వామ్యానికి అసలు అర్థం. అదే ప్రభుత్వానికి నిజమైన పరీక్ష.

ప్రచారం కాదుఅమలు కావాలి.

అహంకారం కాదుపారదర్శకత కావాలి.

విమర్శలపై కోపం కాదుసమాధానం కావాలి.

అప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుంది. అప్పుడే ప్రజల విశ్వాసం నిలబడుతుంది. అప్పుడే ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించినట్టవుతుంది.

## జర్నలిస్ట్ సంక్షేమాన్ని వదిలేసిన ప్రభుత్వం

- బడ్జెట్‌లో ఎక్కడా కానరాని ప్రస్తావన

**హైదరాబాద్,మార్చి 20 ( వెలుతురు):**
రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ , ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ ఆరోపించారు. జర్నలిస్టుల సంక్షేమ నిధి, ఇళ్ల స్థలాలు, హెల్త్ స్కీమ్ ముచ్చట అసలే లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వంలో కంటే తాము అధికంగా సంక్షేమం కోసం నిధులు కేటాస్తామని



చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జర్నలిస్టులను పూర్తిగా విస్మరించారని దుయ్యబట్టారు. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో అదనంగా 100 కోట్లు సంక్షేమ నిధిని కేటాయిస్తానని చెప్పి ప్రస్తుత బ్జడెట్‌లో కూడా చిల్లి గవ్వ కేటాయించకపోవడం అన్యాయం అన్నారు. ఇళ్ల స్థలాల ప్రస్తావన చేయకపోవడం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని జర్నలిస్టుల సంఘాల నాయకులు పలుమార్లు కోరినా హెల్త్ కార్డు సంబంధించిన అంశమే బ్జడెట్ ప్రసంగంలో లేక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ తీరును పరిశీలిస్తే జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతను అందించే జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్‌ను ఈ ప్రభుత్వం శాశ్వతంగా రద్దు చేసిందా అనే అనుమానం కలుగుతుందన్నారు.ఇది తెలంగాణ జర్నలిస్టులకు పూర్తిగా అన్యాయం చేసిన బ్జడెట్ గా తాము భావిస్తున్నట్లు ప్రకటించారు. ఈ బ్జడెట్‌పై తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్,టీయూడబ్ల్యూ జె కోశాధికారి యోగానంద్ బ్జడెట్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు.

## బడ్జెట్లో బీసీలకు అన్యాయం రూ.3.24 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో బీసీ లకు కేవలం రూ.12,511 కోట్ల రూపాయలేనా ??

- ప్రతి సంవత్సరం బీసీ లకు 20 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి మాట తప్పిన ప్రభుత్వం.
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 20:**

బీసీలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు కేటాయిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నేడు రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పి బీసీలకు అన్యాయం చేసిందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.3.24 లక్షల కోట్ల బడ్జెట్లో బీసీలకు కేవలం రూ.12,511 కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు.జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు కేవలం ఇంత తక్కువ బడ్జెట్ ఏ మూలకు సరిపోతుందని లింగంగౌడ్ ప్రశ్నించారు.బీసీ సబ్ ప్లాన్,బీసీ కార్పొరేషన్ల ఊసే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ ను సవరించైనా బీసీలకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి విజ్ఞప్తి చేశారు.

## ఇంత తక్కువ బడ్జెట్ తో వృత్తిదారుల సంక్షేమం ఎలా చేపడతారు

- యం.వి.రమణ, రాష్ట్ర కన్వీనర్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ.



**హైదరాబాద్ వెలుతురు మార్చి 20:**

రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రోజున ప్రవేశ పెట్టిన బడ్జెట్ 3 లక్షల24 వేల 234 కోట్లలో బీసీ లకు 12 వేల 511కోట్లు మాత్రమే కేటాయించారు. వీటితో బీసీ హాస్టల్ లు, విద్యార్థుల స్కాలర్ షిప్ లు, సంక్షేమంతో పాటు వృత్తిదారుల సంక్షేమం చేపట్టడం ఎలా సాధ్యమవుతుంది. నేటికీ రాష్ట్రంలో 25 లక్షల మంది చేతి వృత్తులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరి వృత్తిలో ఉపాధి, ఆధునికరణకు కార్పొరేషన్లు, ఫెడరేషన్లు ఉన్నాయి. వీటికి తగిన బడ్జెట్ లేక నిర్వీర్యం అవుతున్నాయి. 2025- 26 బడ్జెట్ లో 1418 కోట్లు కేటాయించారు తప్ప ఖర్చు చేయలేదు. మరో పది రోజుల్లో ఈ ఆర్థిక సంవత్సరం పూర్తవుతుంది. అందుకని కేటాయించిన డబ్బులు ఖర్చు చేయాలి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే 2026-27 బడ్జెట్ లో వృత్తిదారుల సంక్షేమానికే 25 వేల కోట్లు కేటాయించాలి. ప్రభుత్వం పునరాలోచించి వృత్తిదారులకు ఇచ్చిన మాట ప్రకారం బడ్జెట్ కేటాయింపు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

## అంగరంగ వైభవంగా శ్రీ మల్లన్న కళ్యాణం

- భక్తులతో కిక్కిరిసిన దేవాలయం



**బన్సీలాల్ పేట్, వెలుతురు మార్చి 20:**

బన్సీలాల్ పేట్ డివిజన్ బోలక్ పూర్ లోని ప్రసిద్ధ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ మల్లన్న కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన శివసత్తులు, భక్తుల కోలాహలంతో దేవాలయం కళకళలాడింది.



వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య సంప్రదాయబద్ధంగా స్వామివారి కళ్యాణం నిర్వహించారు. అగ్నిగుండాలు, ప్రత్యేక పూజలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం నిండిపోయింది. పసుపు బండారుతో ఆలయం పరిసరాలు పసుపుమయంగా మారి భక్తి వాతావరణాన్ని తలపించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేదపండితులు ఆయనకు పూర్ణకుండంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, దేవాలయం మాజీ చైర్మన్ శ్రీరాములు, నాయకులు లక్ష్మీపతి, నాగలక్ష్మి, మహేందర్ గౌడ్, శంకర్, దేవేందర్, కుమార్ యాదవ్, అరుణ్ గౌడ్, విజయ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, శ్రీ మల్లన్న ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున కళ్యాణోత్సవం నిర్వహించడం ఆనందకరమన్నారు.

## పవిత్ర రంజాన్ పర్వదినం ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక -మోతే శ్రీలత శోభన్ రెడ్డి..



**వెలుతురు సికింద్రాబాద్ మార్చి 20:**

గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని ముస్లిం సోదరులు, సోదరీమణులకు పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలను మాజీ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి హృదయపూర్వకంగా తెలియజేశారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దానధర్మాలు ద్వారా ఆత్మశుద్ధి, సామాజిక సేవకు ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగ సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని మరింత బలపరుస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ పవిత్ర మాసంలో ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యం నెలకొనాలని, సమాజంలోని ప్రతి వర్గం ప్రజలు పరస్పర గౌరవం, సహకారంతో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. ప్రత్యేకంగా పేద, బలహీన వర్గాల సంక్షేమం కోసం అందరూ తమవంతు సహాయం అందించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, గ్రేటర్ హైదరాబాద్ నగర ప్రజలందరికీ రంజాన్ సందేశం పరస్పర ప్రేమ, సహనం, మానవత్వాన్ని ప్రతిబింబించేదిగా ఉండాలని పేర్కొంటూ, రాష్ట్రంలో శాంతి, సౌహార్ద వాతావరణం కొనసాగాలని శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఆకాంక్షించారు.



ఎస్ ఆర్ అసోసియేట్స్ అధినేత ఎస్ రాజు (ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ కళాశాల పూర్వ విద్యార్థి) ఉస్మానియా యూనివర్సిటీలో లా కాలేజ్ లో జరిగే డిసీమస్ ప్రోగ్రాం కి 1 లక్ష రూపాయలు శుక్రవారం రోజున అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోయపల్లి నాగరాజు బండి భరత్ రోహన్ అర్జున్ తదితరులు పాల్గొనడం జరిగింది.

**హైదరాబాద్ వెలుతురు మార్చి 20:**



శుక్రవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఖైరతాబాద్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు గారిని కలిసి డివిజన్లో పెండింగ్ ఉన్న పనులను వెంటనే పూర్తిగా పూర్తి చేయాలని కోరడం జరిగింది ఈ మేరకు వారు వారికి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్ సందీప్ శేఖర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు

**హైదరాబాద్ వెలుతురు మార్చి 20:**

## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అరకొర నిధుల కేటాయింపు

- మూడవ సారి కూడా కాంగ్రెస్ పార్టీ తానిచ్చిన హామీనీ నెరవేర్చుకోలేక పోయింది
- బడ్జెట్ ను సమీక్షించి విద్యారంగానికి కేటాయింపులు పెంచాలి
- ఇంజమూరి రఘునందన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలల హక్కుల సంక్షేమ సంఘం (బిహెచ్ఎస్ఎస్)



**హైదరాబాద్ వెలుతురు మార్చి 20:**

శుక్రవారం రోజున అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి ఈ సారి కూడా తక్కువ కేటాయించారని, మొత్తం రాష్ట్ర బడ్జెట్ రూ.3,24,234 కోట్లలో కేవలం విద్యారంగానికి 26,674 కోట్లు అనగా మొత్తం బడ్జెట్లో విద్యకు 8.22 శాతం మాత్రమే కేటాయించారు. ప్రస్తుత బడ్జెట్ లో గత సంవత్సర కేటాయింపుల కంటే ఇది కేవలం 0.63% మాత్రమే పెంచి కేటాయింపులను 8.22 శాతంకు కుదించారనీ బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో 2024-25 లో 7.3 శాతం, రెండవ సంవత్సరం 2025-26 లో 7.57 శాతం, ప్రస్తుత బడ్జెట్లో 8.22 శాతం మాత్రమే కేటాయించింది. కానీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తానిచ్చిన హామీనీ సైతం నిలబెట్టుకోక పోవడం శోచనీయం అనీ వరుసగా మూడవ బడ్జెట్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీనీ నెరవేర్చుకోలేక పోయిందని అన్నారు. విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అట్టహాసంగా ప్రకటిస్తూ... ఉన్న స్కూళ్లను బలోపేతం చేయడం విస్మరించి ఇంటిగ్రేటెడ్ స్కూళ్లంటూ, పబ్లిక్ స్కూళ్లంటూ విద్యా కమీషన్ రికమెండ్ చేసిన మేరకైనా 18 శాతం నిధులు కేటాయించకపోవడం అన్యాయమని వారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అరకొర వసతులతో ఉన్న విద్యారంగం మరింత దుర్భర స్థితిలోకి పోతుందని అన్నారు. రాష్ట్రంలోని విద్యావంతులు, సామాజికవేత్తలు, బాలల హక్కుల సంక్షేమ సంఘాలు, పౌర సమాజం గత కొన్ని నెలలుగా సభలు సమావేశాల ద్వారా, వివిధ ప్రాతినిధ్యాల ద్వారా విద్యారంగానికి కనీసం 20 శాతంకు తగ్గకుండా నిధులు కేటాయించాలని కోరుతూ వస్తున్నవి. కానీ అవేమీ పట్టించుకోకపోవడం విచారకరం. నాణ్యమైన విద్య, తరగతి గదుల నిర్మాణం, ఉపాధ్యాయుల నియామకం, బడులకు మౌళిక వసతులు, సానిటేషన్, కంప్యూటర్, గ్రంథాలయాలు, స్పోర్ట్స్ సౌకర్యాల కల్పన తదితర విషయాలన్నీ బడ్జెట్ కేటాయింపుల పైననే ఆధారపడి ఉంటుందనే విషయం గుర్తించాలని, ప్రభుత్వం బడ్జెట్ ను సమీక్షించి విద్యారంగానికి మరింత బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కోరుతున్నాము. స్కూళ్ళలో ఉదయం అల్పాహారం, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదన ఆహ్వానిస్తున్నామని వారన్నారు.

## బడ్జెట్లో జర్నలిస్టులకు ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరం

- ఔజేఖీ రాష్ట్ర కార్యదర్శి ఈ. చంద్రశేఖర్ ఆవేదన



**హైదరాబాద్, వెలుతురు మార్చి 20:**

రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్లో జర్నలిస్టులకు సంబంధించిన అంశాలు ప్రస్తావించకపోవడం దురదృష్టకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఔజేఖీ) రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు ఈ. చంద్రశేఖర్ విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. బడ్జెట్లో సమాచార శాఖను పూర్తిగా విస్మరించారని ఆయన ఆరోపించారు. మీడియా అకాడమీపై ఎలాంటి ప్రస్తావన లేకపోవడం, నిధుల కేటాయింపులు లేకుండా సంక్షేమ కార్యక్రమాలు ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయంలో కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని విమర్శించారు. కనీసం అక్రిడిటేషన్లు కూడా ఇవ్వకుండా రెండు సంవత్సరాలుగా గడువు పొడిగింపులకే పరిమితం అవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరినా స్పందన లభించలేదన్నారు. బడ్జెట్పై రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఉత్తమ జర్నలిస్టు అవార్డులపై కూడా ఎలాంటి ప్రస్తావన లేకపోవడం నిరాశ కలిగించిందన్నారు. అక్రిడిటేషన్లు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, మహిళా జర్నలిస్టుల సమస్యలు వంటి కీలక అంశాలు బడ్జెట్లో పూర్తిగా విస్మరించబడ్డాయని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీలో ఇండ్ల స్థలాల కేటాయింపుపై ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని కూడా బడ్జెట్లో ప్రస్తావించకపోవడం జర్నలిస్టుల్లో ఆందోళనకు దారితీస్తోందన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమంలో తెలంగాణ ప్రభుత్వం తమిళనాడు రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ విప్ వేముల వీరేశంకి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నేతలు



**హైదరాబాద్ వెలుతురు మార్చి 20:**

శాసనసభలో ప్రభుత్వ విప్ గా నియమితులైన నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం కోటేశ్వర్, ఏఐపీసీ అగ్రి ప్రొఫెషనల్స్ మాజీ డిప్యూటీ హెడ్ యంగలి గోపి గౌడ్, ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు తదితరు పాల్గొన్నారు

## మెగా రికార్డ్స్ వారి ఉగాది పురస్కారాలు

**వెలుతురు సికింద్రాబాద్ మార్చి 20:**

హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డు నందుగల కళాభారతి సిటీ కల్చరల్ ఆడిటోరియంలో మెగారికార్డ్స్ వారి ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ జడ్జి బూర్గుల మధుసూదన్ , సభాధ్యక్షులుగా చిల్లా రాజశేఖర్ గారు , అతిథులుగా గోపాలకృష్ణ నాయుడు , అష్టసాముద్రిక సరస్వతి వంశీ ప్రసాద్ ఎలైడ్ హెల్త్ కేర్ సొల్యూషన్స్ అసోసియేషన్ ఫౌండర్, తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జిసి రెడ్డి. చిత్రపురి కాలనీ ఈడబ్ల్యూఎస్ జాయింట్ సెక్రటరీ టి. ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు ,

ఈ సందర్భంగా ముఖ్య అతిథి బూర్గుల మధుసూదన్ మాట్లాడుతూ కూచిపూడి నాట్యం చేసే చిన్నారులను చూసి నేను చాలా ముగ్ధున్ని అయ్యానని , వారికి నేర్పిన గురువులను అభినందించారు. అదేవిధంగా అధ్యక్షులు చిల్లా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉగాది పర్వదినం ఇంత చక్కటి కార్యక్రమం జరగటం అభినందనీయం ఈ కార్యక్రమం నిర్వహించిన మెగా రికార్డ్స్ వారికి వారి యొక్క అభినందనలు తెలియజేశారు, చిన్నారుల భరతనాట్యం, కూచిపూడి నాట్యము యోగ విన్యాసాలు, అదేవిధంగా సంధ్య డాన్స్ ప్రదర్శన చాలా ఆనందాన్ని కలిగించాయి వారు తెలియజేశారు , వంశీ ప్రసాద్ మాట్లాడుతూ నర్సింగ్ పారామెడికల్ స్టూడెంట్స్ వాళ్ళు ఎదుర్కొన్నటువంటి సమస్యలపై నిత్యం పోరాడుతున్నాము వారు మాట్లాడారు . జి సి రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రికల్





కాంట్రాక్టు వాళ్ళ యొక్క సంక్షేమ కోసం వాళ్లు పడుతున్నటువంటి సమస్య కు వర్క్ షాప్ నిర్వహించటం ట్రైనింగ్స్ ఇవ్వటం లో మా యూనియన్ నిత్యం అందుబాటులో ఉంటుంది అని వారు తెలియజేశారు, గోపాల్ కృష్ణ నాయుడు గారు వారు మాట్లాడుతూ మీ యొక్క వర్తమానం భూత భవిష్యత్తు ఏదైతే ఉందో మీ యొక్క హస్తంలో ఉన్న రేఖలపై ఆధారపడి ఉంటుంది , ఒక క్రమశిక్షణ జీవితాన్ని అలవాటుపడితే మనం ఈ జన్మను సార్థకం చేసుకున్నట్లుగా ఉంటుందని అని వారు తెలియజేశారు, మంజీరా అకాడమీ డైరెక్టర్ రేణుక ప్రభాకర్ మాట్లాడుతూ మా పిల్లలకు వారి నైపుణ్యం ప్రదర్శన చేసే అవకాశం ఇవ్వటం చాలా సంతోషంగా ఉందని వారు తెలియజేశారు ,

చిత్రపురి కాలనీ జాయింట్ సెక్రెటరీ టి. ధనరాజ్ మాట్లాడుతూ చిత్రపురి కాలనీ లో ఉన్నటువంటి సమస్యలపై నిత్యం పోరాడుతూ , అభివృద్ధికి అనేక విధాలుగా పనిచేస్తూ తోడ్పడుతున్నామని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ తెలంగాణ ఎలక్ట్రికల్ అసోసియేషన్ నక్క యాదగిరి కూడా పాల్గొన్నారు . ఈనాటి పురస్కార గ్రహీతలు

ఈనాటి పురస్కారాలు గ్రహీతలు రుక్మంగడరావు మాట్లాడుతూ తంత్ర జ్యోతిష్యం దైనందిదన జీవితంలో అద్భాన్నా మనందరికీ చాలా ఉపయోగపడుతుందని , ఈ తంత్ర జ్యోతిష్యం ఎలా ఉపయోగపడుతుందో వివరించారు, అదేవిధంగా జీవ శాస్త్ర ఉపాధ్యాయులు బుచ్చిలింగం మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించాలని అదేవిధంగా ఆర్గానిక్ కూరగాయలు దేహానికి మంచిదని వారు తెలియజేశారు, వారితోపాటు సినిమా మ్యూజిక్ డైరెక్టర్ సత్య కాశబ్ ,శరత్ చంద్ర వైష్ణవి, రుక్మిణి, అనురాధ గాడ్గిల్ , శ్రీనివాస్ గౌడ్ గారు , ఏ. మహేందర్, నామిని వెంకటేష్, సంధ్య రవి , వేల్పుల విద్య శ్రీ , ఇసుకపట్ల గౌరీ జశ్విక, డి. వెంకట త్రివిక్రమ్, ఆర్. పూర్ణ శేఖర్

## కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాహిత బడ్జెట్కు మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి అభినందనలు...

**వెలుతురు సికింద్రాబాద్ మార్చి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టనున్న బడ్జెట్ ప్రజాహిత దృక్పథంతో రూపొందించబడిందని, ముఖ్యంగా మహిళలు, ఉద్యోగులు, విద్యార్థులు మరియు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని గ్రేటర్ హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి తెలిపారు. శాసనసభలో డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్, శాసన మండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ బడ్జెట్ను ప్రవేశపెట్టడం రాష్ట్ర అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని ఆమె పేర్కొన్నారు. సుమారు రూ.3.35 లక్షల కోట్లకు పైగా ఉండే ఈ బడ్జెట్, గత సంవత్సరంతో పోలిస్తే గణనీయమైన పెరుగుదలతో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉండటం సంతోషకరమని, ముఖ్యంగా కళ్యాణ లక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయాన్ని పెంచే ప్రతిపాదన, మహిళల ఆర్థిక భద్రతకు తోడ్పడుతుందని ఆమె తెలిపారు. అలాగే ఉద్యోగుల కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్), పెన్షన్ల పెంపు, రైతు సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి నిర్ణయాలు సమాజంలోని అన్ని వర్గాలకు మేలు చేస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ, జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్న నిర్ణయం విద్యార్థుల సంక్షేమానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. అలాగే గ్రామీణాభివృద్ధి,



పంచాయతీరాజ్, మున్సిపల్ రంగాలకు అధిక నిధులు కేటాయించడం ద్వారా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. శాఖల వారీగా కేటాయింపులు కూడా సమతుల్యంగా ఉండి రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తాయని, ముఖ్యంగా విద్యాశాఖ, వ్యవసాయం, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ వంటి కీలక రంగాలకు అధిక నిధులు కేటాయించడం అభినందనీయమని మోతే శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. మొత్తంగా, ఈ బడ్జెట్ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, సామాజిక సమానత్వం లక్ష్యంగా రూపొందించబడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ ప్రజా అనుకూల నిర్ణయాలకు తన సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

## విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త

- ఇంటర్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం

**హైదరాబాద్,మార్చి20( వెలుతురు):**

విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం తీపికబురు చెప్పింది. రాష్ట్రంలోని ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు అందరికి బ్రేక్ పాస్ట్ పథకాన్ని అందిస్తామని ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. బడ్జెట్లో ఈ ప్రతిపాదనలను ఉంచారు. అలాగే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకుని వస్తున్నామన్నారు. ఈ పథకాలను 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నట్లు వివరించారు. శుక్రవారం తెలంగాణ అసెంబ్లీలో ఈ ఏడాది వార్షిక బడ్జెను ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన ఈ ప్రకటన చేశారు. దివ్యాంగ, శారీరక వైకల్య విద్యార్థులకు రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాల పంపిణీ చేస్తామని తెలిపారు. సంక్షేమ స్కూళ్లలో వసతుల మెరుగుకు చర్యలు చేపడతామన్నారు. అందుకోసం రూ.100 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ÷రాష్ట్రంలోని 57 పాలిటెక్నిక్ కాలేజీలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌గా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పాలిటెక్నిక్ కాలేజీల్లో 15 కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. అలాగే స్కిల్ యూనివర్సిటీని విద్యా శాఖ పరిధిలోకి తీసుకు వస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు వారానికి మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగిజావతో కూడిన నాణ్యమైన అల్పాహారం అందిస్తారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సైతం ఇకపై మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తారు. ÷రాష్ట్ర యువతకు విదేశాలలో సురక్షితమైన ఉపాధి, భాషా నైపుణ్యాలు, వీసా మార్గదర్శకత్వం అందించడానికి ఈ కొత్త ప్రోగ్రాం ప్రారంభిస్తారు. ఇంటర్మీడియట్ చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు 'రెట్రో ఫి÷-టటెడ్ మోటరైజ్డ్' వాహనాలను పంపిణీ చేయాలని నిర్ణయించారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యార్థులకు తీవ్ర అన్యాయం - బీసీ విద్యార్థి సంఘం



**నార్కట్ పల్లి వెలుతురు మార్చి 20:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ తీవ్రంగా విమర్శించారు. నార్కట్‌పల్లి బీసీ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రూ. 3.24 లక్షల కోట్ల బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 8 శాతం, అంటే రూ. 26,674 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయమన్నారు. ఆ కేటాయింపుల్లో కూడా సుమారు రూ. 24 వేల కోట్లు ఉద్యోగుల జీతాలకే వెళ్తాయని, విద్యార్థులకు ప్రత్యక్షంగా ఉపయోగపడే పథకాలకు నిధులు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాజ్యాంగం ప్రకారం విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా, ప్రభుత్వం ఈ విషయంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ వెనుకబడి ఉందని పేర్కొన్నారు. బీహార్ (19%), మధ్యప్రదేశ్ (17%), రాజస్థాన్ (16%), కేరళ (14%), తమిళనాడు (13.5%) విద్యారంగానికి ఎక్కువ నిధులు కేటాయిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వం భారీ ప్రాజెక్టులు, ఫ్లైఓవర్లు, స్కైవేల నిర్మాణాలకు లక్షల కోట్లు వెచ్చిస్తోందని, కానీ పేద విద్యార్థులకు మాత్రం నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపించారు. సంక్షేమ హాస్టళ్లకు మెస్ ఛార్జీలు పెంచే ఆలోచన కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు. విద్యను వ్యాపారంగా మార్చకుండా, ప్రభుత్వ బాధ్యతగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే విద్యార్థుల సమస్యలను పరిష్కరించి, విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని కోరారు.

## ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం పచ్చడి వితరణ



**నార్కట్ పల్లి వెలుతురు మార్చి 20:** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని నార్కెట్‌పల్లిలోని శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో వేద పండితులు పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త సంవత్సర ఫలితాలు, గ్రహగతులు భక్తులకు వివరించారు.
పంచాంగ శ్రవణం అనంతరం వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ పచ్చడి వితరణకు పాల్వాయి భాసరరావు, నల్గొండ నాగరాజు, పసునూరి శ్రీశైలం, బిల్లకంటి శ్రీకాంత్, మంచికంటి శ్రీను ధాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్లు మంచికంటి సంతోష్ కుమార్, అంజలి దుర్గా నేతృత్వంలో నిర్వహించారు. సెక్రటరీలుగా పసునూరి సంపత్ కుమార్, సుమ, ట్రెజరర్లుగా గర్రె వెంకన్న, పల్లెర్ల నాగలక్ష్మి పాల్గొన్నారు.

# గట్టు ఎల్లయ్య మృతదేహానికి నివాళులు

### - ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 20:**



మండలం జనం పెల్లి గ్రామపంచాయతీ సిబ్బంది గట్టు ఎల్లయ్య అనారోగ్యంతో మృతిచెందగా మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు మృతదేవానికి నివాళులర్పించి పూలమాలలు వేయడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులకు 5,000 రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండ ఉపేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క నరేందర్ జనం పెల్లి ఉపసర్పంచ్ చొప్పరి నరసింహ, 9 వ వార్డు మెంబర్ నక్క రాములు, 10 వార్డ్ మెంబర్ నల్ల సైదులు నాయకులు చొప్పరి లింగయ్య, బీరం రాంరెడ్డి, వంగాల నవీన్, ఎరబోయిన సత్తయ్య, రేముడాల వెంకన్న, గట్టు శేఖర్, వంగాల సాయి, మేడబోయిన శ్రవణ్, బాతుకు అంజయ్య, అక్కెనపల్లి యాదయ్య నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వడ్డెర సంఘము నూతన అధ్యక్షులు గా బోధాస్ సత్యనారాయణ

### - సన్మానించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 20:** గ్రామం ఇంద్ర పాలనగరం వడ్డెర సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన బో థాస్ సత్యనారాయణ తండ్రి బిక్షపతి ని సన్మానించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్ వడ్డెర సంఘము అభివృద్ధి కోసం కృషి చేయాలని కొనియాడారు. తమ వంతు సహాయ సహకారాలు ఎల్లపుడు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా భోదాస్ లక్మినారాయణ, భోదాస్ పెద్ద ఎల్లయ్య,వరికుప్పల మల్లేష్ ఉపాధ్యక్షులు గా దండుగుల శ్రీనివాస్. వరికుప్పల నగేష్. ప్రధానకార్యదర్శి గా పల్లపు అశోక్.కోశాధికారి గావరికుప్పల స్వామి.ప్రచార కార్యదర్శులుగా భోదాస్ వెంకటేష్,వరికుప్పల రాజమల్లు.కార్యవర్గసభ్యులుగా పల్లపు శ్రీనివాస్,కుంచం శ్రీను,పల్లపు మల్లేష్,భోదాస్ మహేష్,భోదాస్ చిన్న నర్సింహా,వరికుప్పల బాబు లను నూతన కమిటీ సభ్యులు గా ఎన్నుకయిన వారికి సన్మానం చేసి వడ్డెర సంక్షేమం కోసం కృషి చేయాలని తీర్మనం చేశారు.

## నానుభాల బలరాం యాదవ్ కు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) 25,000/- రూపాయల చెక్కుని అందజేసిన గ్రామ కోలా రమేష్ గౌడ్



**తిరుమలగిరి వెలుతురు మార్చి 20:** ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందినా నానుభాల బలరాం యాదవ్ గారికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) 25,000/- రూపాయల చెక్కుని గ్రామ కోలా రమేష్ గౌడ్ చేతుల మీదగా అందజేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరియు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ సహకారం . చెక్కు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిసు బయన్న నక్క చిట్టు పలువురు గ్రామ నాయకులు పాల్గొన్నారు

## ప్రైవేట్ పాఠశాలల్లో 25% ఉచిత సీట్ల భర్తీపై నిర్లక్ష్యం వద్దు - విద్యా నిర్విఘ్న ఫౌండేషన్ హెచ్చరిక




**మునుగోడు వెలుతురు మార్చి 20:** విద్యా హక్కు చట్టం (RTE`2009) ప్రకారం ప్రైవేట్ అన్-ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు కేటాయించిన 25 శాతం ఉచిత సీట్ల భర్తీ ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని విద్యా నిర్విఘ్న ఫౌండేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫౌండేషన్ చైర్మన్ బోల్గురి ముకేష్ మండల విద్యాశాఖాధికారి (MEO) కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ బోల్గురి ముకేష్ మాట్లాడుతూ, గౌరవ సుప్రీంకోర్టు ఇటీవల (2026 INSC 56) ఇచ్చిన తీర్పును గుర్తు చేశారు. 25% ఉచిత సీట్ల భర్తీ అనేది ఒక "నేషనల్ మిషన్" అని, దీని అమలులో ఏ చిన్న నిర్లక్ష్యాన్ని కూడా సహించబోమని కోర్టు స్పష్టం చేసిందని వారు పేర్కొన్నారు. ప్రధాన డిమాండ్లు.. బహిరంగ ప్రకటన: ప్రతి ప్రైవేట్ పాఠశాల తమ నోటీసు బోర్డులపై 25% కోటా కింద అందుబాటులో ఉన్న సీట్ల వివరాలను బహిరంగపరచాలి. ఫీజుల వసూలుపై నిషేధం: ఎంపికైన విద్యార్థుల నుండి అడ్మిషన్, యూనిఫాం లేదా పుస్తకాల పేరుతో పైసా కూడా వసూలు చేయకుండా విద్యాశాఖ పర్యవేక్షించాలి. పై తరగతుల్లో ప్రవేశం: సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2 నుండి 5వ తరగతి వరకు ఉన్న ఖాళీలలో కూడా వయో ప్రాతిపదికన పేద పిల్లలకు ప్రవేశం కల్పించాలి. హెల్ప్-డెస్క్ ఏర్పాటు: గ్రామాల్లోని నిరక్షరాస్యులైన తల్లిదండ్రులకు దరఖాస్తు ప్రక్రియలో సహాయం చేయడానికి మండల విద్యాశాఖ కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి.వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే, అంటే ఏప్రిల్ 30 లోపు ఈ ప్రక్రియను పూర్తి చేసి, మండల స్థాయి కార్యాచరణ నివేదికను విడుదల చేయాలని వారు కోరారు. చట్టాన్ని అతిక్రమించే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, పేద విద్యార్థుల విద్యా హక్కును కాపాడాలని ఫౌండేషన్ విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బోల్గురి రాకేష్, సభ్యులు రాజు, చరణ్య శ్రీ ఫౌండేషన్ చైర్మన్ దోమల పల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణ స్థలంలో ఉగాది వేడుకలు







**మునుగోడు వెలుతురు మార్చ్ 20 :** మునుగోడు మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం గాంధీనగర్ కాలనీలో నూతనంగా నిర్మాణం చేపట్టబోతున్న వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణం స్థలంలో పరాభవ నామ సంవత్సర ఉగాది తెలుగు సంవత్సర వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు..ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు పాల్గొని గ్రామస్తులతో కలిసి పూజలు నిర్వహించారు..అభిలాష్ పంతులు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు..సర్పంచ్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించే వెంకటేశ్వర స్వామి ఆలయానికి గ్రామస్థులు తమ వంతుగా సహాయ సహకారాలు అందించి,త్వరితగతిన నిర్మాణం పూర్తి అయ్యేలా తోడ్పడాలని కోరారు.. దుమ్మాటి చెన్నయ్య 50 వేల రూపాయలు గుడి నిర్మాణానికి అందజేశారు. సత్య ఫంక్షన్ హాల్ చిలువేరు సత్యనారాయణ ఆలయంలో నీటి వసతి సదుపాయం కొరకు బోరు వేయిస్తామని ముందుకు వచ్చారు.మధుసూదన్ రెడ్డి 200 సిమెంట్ బస్తాలు ఇవ్వడానికి ముందుకు వచ్చారు....ఈసందర్భంగా వీరిని గ్రామస్థులు అభినందించారు...కర్నాటి పెద్ద మల్లయ్య, సాగర్ల శ్రీను,సంగిశెట్టి పరమేశ్, పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, యారసాని రాములు, దొమ్మాటి రాజు,జానీ, యాట రామసాని,దుబ్బ వెంకన్న,రెవెల్లి మారయ్య,పాలకూరి లక్ష్మయ్య,,బొడ్డుపల్లి ముత్యాలు,, నరసింహ,,యాదయ్య,వెంకటయ్య, రాజు,శ్రీకాంత్, గ్రామస్థులు పాల్గొన్నారు.,.

## గంజాయి, డ్రగ్స్ నిర్మూలిద్దాం, మత్తు లేని సమాజాన్ని నిర్మాణం చేద్దాం

### - తిరుమలగిరి ఎస్సై వీరశేఖర్

### - షాహిద్ భగత్ సింగ్ స్మారక విద్యార్థి యువజన ఉత్సవాలను జయప్రదం చేయండి

### - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్




**తిరుమలగిరి (సాగర్) వెలుతురు న్యూస్ మార్చి 20:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించే భగత్ సింగ్ స్మారక విద్యార్థి యువజన ఉత్సవాల సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ఎస్సై వీరశేఖర్ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమంలు ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ఐ నిర్వహించడం అభినందనీయమన్నారు యువతను తప్పుదారి పట్టిస్తున్న గంజాయి వంటి మత్తు పదార్థాలు సమాజానికి పెద్ద ప్రమాదమని తెలిపారు. గంజాయి విక్రయం, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని, ఎవరైనా ఈ అక్రమ కార్యకలాపాలలో పాల్గొంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మాట్లాడుతూ విప్లవ వీరుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ విద్యార్థి యువత ముందుకు సాగాలని పిలుపునిస్తున్నాం. దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్ ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకం కావాలి. అన్యాయం, అసమానత, అజ్ఞానం మీద పోరాటం చేయడం ఆయన చూపిన దారి. అదే దారిలో నేటి విద్యార్థులు సమాజ మార్పుకు కట్టుబడి ముందుకు రావాలి. విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా సామాజిక సమస్యలపై అవగాహన పెంపొందించుకుని, ప్రజల పక్షాన నిలబడి, సమానత్వం కోసం పోరాడాలని కోరుతున్నాం. భగత్ సింగ్ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతాం అన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీను గారు ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్ నాయకులు డివిజన్ కమిటీ సభ్యులు గోపి ధనుష్ సందీప్ నవీన్ శివ గ్రేట్ వే ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర బడ్జెట్లో విద్యార్థులకు తీవ్ర అన్యాయం

### - బడ్జెట్లో ఫీజురియంబర్స్మెంట్ కు నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు

### - పల్లగొర్ల మోదీ రాందేవ్



**నార్కట్పల్లి వెలుతురు న్యూస్ మార్చి 20:** విద్యారంగానికి కేటాయించిన 26674 కోట్లలో ఎంప్లాయిస్ జీతాలకే 24వేల కోట్లు పోతాయి.అణిచివేత ఎక్కువైతే తుపాకులు పట్టే రోజులు వస్తాయి.బడ్జెట్లో విద్యారంగానికి నిధులు కేటాయించకుండా అన్యాయం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని తీవ్ర అన్యాయం చేసిందన్నారు. నార్కట్పల్లి బీసీ భవన్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3.24లక్షల కోట్ల బడ్జెట్లో విద్యా రంగానికి కేవలం 8% అంటే 26674నిధులు కేటాయించడం అన్యాయం రాజ్యాంగం లోని కోటరీ కమిషన్ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20% నిధులు కేటాయించాలంటే కేవలం 8 శాతం నిధులు కేటాయించడం అన్యాయం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల ఊసే లేదు. 4000 నిరుద్యోగ భృతి రెండు లక్షల ఉద్యోగాలను గోవింద కొట్టారు. ప్రభుత్వానికి మూసి ప్రాజెక్టు ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి. అలాగే స్కైవర్లు ఫ్లై ఓవర్లు నిర్మించడానికి డబ్బులు ఉంటాయి. కానీ విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు లేవంటారా కమీషన్లు వచ్చే పథకాలకే బడ్జెట్ కేటాయింపులు చేశారు. ఇతర రాష్ట్రాల విద్యకు ప్రాధాన్యమిస్తూ వాళ్ల రాష్ట్ర బడ్జెట్లో బీహార్ 19 శాతం నిధులు మధ్యప్రదేశ్ 17%, రాజస్థాన్ 16%, కేరళ 14% పక్కనున్న తమిళనాడు 13.5% నిధులు ఆయా రాష్ట్రాలు విద్యకు పెద్దపీట వేసి పరిపాలన చేస్తుంటే తెలంగాణలో మాత్రం విద్యార్థులను బిచ్చ బతుకులు చేసింది. ప్రభుత్వం చేసిన 10 లక్షల కోట్ల అప్పుల్లో విద్యారంగానికి ఒక్క రూపాయి గిట్ల కేటాయించలేదు. అయినా అప్పులు మాత్రం పేదలపై మోపుతున్నారు. బడ్జెట్లో సంక్షేమ హాస్టళ్లకు మెస్చార్జీలు ఇస్తామన్న ఆలోచన లేదు. విద్యా కమిషన్ను వెంటనే ఇంప్లిమెంట్ చేయాలి. యూనివర్సిటీల అభివృద్ధి చేస్తామని చెప్పి నీరుగాయించారు. కొత్త యూనివర్సిటీల మాటే లేదు విద్యను వ్యాపారం చేయొద్దని భారత రాజ్యాంగంలో ఉన్న విద్యని వ్యాపారస్తుల చేతులో పెట్టి విద్యార్థులతో చెలగాటలాడుతున్నారు. ఈ ప్రభుత్వ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే విద్యార్థిల సమస్యలను పరిష్కరించాలి. బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20% నిధులు కేటాయించాలి. పేద విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు. లేనిఎడల ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున మిలిటెంట్ ఉద్యమాలు చేస్తాం. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎంపీ మంత్రులను గెలవుట్ చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, నాగిళ్ల యాదయ్య, మేకల రాములు, లతీఫ్, కప్పల నరసింహ, పీట్ల దుర్గయ్య, మొయినుద్దీన్, బాలు, రుద్రారం యాదయ్య, మత్స్యగిరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దళిత సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులుగా పాలుట్ల ప్రేమ్ కుమార్.



**మునుగోడు వెలుతురు మార్చి 20:** తెలంగాణ దళిత సంక్షేమఅ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుర్రాల పరమేష్ మునుగోడు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన పాలుట్ల ప్రేమ్ కుమారును మునుగోడు నియోజకవర్గ తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షునిగా నియమించారు నాపై నమ్మకం ఉంచి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులుగా బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులకు ఎన్నికలకు సహకరించిన సురిగి నరసింహా గౌడు కు తెలంగాణ దళిత సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు బోయపర్తి మల్లేష్ కు తదితరులకు నాయక కృతజ్ఞతలు ఈ సంఘం నుండి దళితుల సమస్యలపై పోరాటం చేస్తాను



ఈటెల రాజేందర్ గారి జన్మదిన సందర్భంగా, వారి శామీర్పేట్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన కొండ శివ గౌడ్ బిజెపి నాయకులు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం
**భువనగిరి వెలుతురు మార్చి 20:**

## నిరుపేదల ఆరోగ్యానికి భరోసాగా సిఎం సహాయనిది అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన బందెల రాజరత్నం

### - ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన కోలా రమేష్ గౌడ్



**తుంగతుర్తి వెలుతురు మార్చి 20:** ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన బదెల రాజారత్నం గారికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) 60.000/- రూపాయల చెక్కుని గ్రామ కోలా రమేష్ గౌడ్ చేతుల మీదగా అందజేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరియు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ సహకారం . చెక్కు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిసు బయన్న బందెలబాబు కె జయ పలువురు గ్రామ నాయకులు పాల్గొన్నారు

## పటేల్ చెరువు తండాలో గ్రామపంచాయతీ పాలకమండలి ఆధ్వర్యంలో కామినేని హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్యశిబిరం

**- ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్న గ్రామసర్పంచ్ మేఘవత్ రాజ్యలక్ష్మి లక్ష్మణ్ నాయక్**




**మంచాల వెలుతురు మార్చి 20:**
మంచాల మండలం పటేల్ చెరువు తండా గ్రామంలో.గ్రామ సర్పంచ్ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బి శ్రీధర్ సహకారంతో ఉ చిత వైద్యశిబిరం నిర్వహించారువైద్య శిబిరాన్ని సందర్శించి వైద్య శిబిరం ప్రారంభించి వైద్య పరీ క్షలు చేయించుకున్నపటేల్ చెరువు తండా గ్రామసర్పంచ్ మేఘవత్ రాజ్యలక్ష్మిలక్ష్మణ్ నాయక్ సందర్భంగా మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం గ్రామ అభివృద్ధికి మరో అడుగుఈ శిబిరం మన గ్రామ అభివృద్ధి ప్రజల ఆరోగ్యం కోసం అన్నారు ఈ శిబిరంలోఉచితంగా:బిపి షుగర్ పరీక్షలుక దుపు ఉబ్బరంరక్తహీనత జ్వరంనొప్పులు,జలుబుశరీర బలహీనతకు వైద్యపరీక్షలు చేయించు కున్న ప్రజలకు అన్ని మందులు ఉచితంగా గ్రామసర్పంచ్ వార్డు సభ్యుల చేతుల మీదుగా పం పిణీ చేశారుఉచిత వైద్య శిబిరం కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్లకు మరియు వారి బృందానికి మరియు గ్రామ పెద్దలకు గ్రామస్తులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గ్రామ సర్పం చ్ మేఘవత్ రాజ్యలక్ష్మి లక్ష్మణ్ నాయక్.ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో మీముందుకు మన గ్రా మ అభివృద్ధి కొరకు ముందు ఉంటానని అన్నారు కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ పెద్దలు కామినేని హాస్పిటల్ డాక్టర్లు తదితరులుపాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి జాటోత్ లచ్చ నాయక్ కు కాంగ్రెస్ నాయకుల నివాళి

**- మున్సిపల్ చైర్మన్ బానోత్, వైస్ చైర్మన్ అల్లం తో చిలువేరు సమ్మయ్య గౌడ్ సహా నాయకుల సంతాపం**

**- మచ్చర్ల గ్రామంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి**



**కేసముద్రం వెలుతురు మార్చి 20:**
జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి జాటోత్ లచ్చ నాయక్ ఇటీవల మృతిచెందడంతో గూడూరు మండలం మచ్చర్ల గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు, మున్సిపల్ చైర్మన్ బానోత్ సునీతా వెంకన్న నాయక్, గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు, భూమాటి పురుషోత్తం మచ్చర్ల గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి లచ్చ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. మచ్చర్ల గ్రామంలో విషాద వాతావరణం నెలకొన్నప్పటికీ, నాయకుల పరామర్శతో కుటుంబ సభ్యులకు కొంతమేర ధైర్యం చేకూరినట్లు గ్రామస్థులు తెలిపారు.


## బండి భద్రమ్మకు ఘన నివాళి

**- డాక్టర్ ఉప్పుల ఏకాంతం కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఓదార్పు**



**కేసముద్రం వెలుతురు మార్చి 20:**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ ఆర్.ఎం.పి డాక్టర్ ఉప్పుల ఏకాంతం మేనత్త బండి భద్రమ్మ ఇటీవలే కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,మున్సిపల్ చైర్మన్ బానోత్ సునీతా వెంకన్న నాయక్, =గూ మెంబెర్ రావుల మురళీ, గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు శుక్రవారం మృతురాలి నివాసానికి చేరుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రమ్మ మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం పుత్రశోకంలో ఉన్న డాక్టర్ ఏకాంతం మరియు ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చి, పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారితో పాటు భూమాటి పురుషోత్తం రావు, అల్లం గణేష్ యాదవ్, బానోత్ బాధ్య, బానోత్ కిషన్, పాల ముకేష్, హరి కృష్ణ, గార్ల సాయి, గుగులోత్ రాజా శేఖర్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు..

## శ్రీ తన్విర వస్త్రాలయం నాగోల్ డివిజన్ ఆనంద్ నగర్ లో ఘన ప్రారంభం



**ఎల్బీ నగర్, వెలుతురు మార్చి 20:**
శ్రీ తన్విర వస్త్రాలయం నాగోల్ డివిజన్ ఆనంద్ నగర్ లో ఈ ప్రారంభోత్సవానికి మర్రి శశిధర్ రెడ్డి (ఫార్మర్ విసి ఎన్ డి ఎమ్ ఏ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా), హాజరై వారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు, ఈ ప్రారంభోత్సవంలో మర్రి పురురవ రెడ్డి, రాష్ట్ర బీజేపీ నాయకులు, చింతల అరుణ సురేందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ నాగోల్,కొత్త మనోహర్ రెడ్డి సరిత, నూకల పద్మా రెడ్డి రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్,ముఖ్యులుగా హాజరైనారు. పద్మారెడ్డి మాట్లాడుతూ, వస్త్రాలయం ప్రత్యేకతలు, కంచి, బనారస్, పుప్పాడా, ఫాన్సీ, వివాహ వేడుకలకు, సరసమయిన ధరలకు, లభించును, అని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ పరిసర ప్రాంత ప్రజలు సందర్శించి ఈ వస్త్రాలను, స్వీకరించ గలరని ఈ సందర్భంగా తెలియజేశారు నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రారంభోత్సవం సందర్భంగా 10 శాతం, డిస్కౌంట్,మొదటివారం కొనుగోలు పై అందిస్తున్నామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో, బంధువులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు అని తెలియజేశారు

## మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**- మాల ప్రజా ఫ్రంట్ చైర్మన్, ఓయూ అధ్యాపకులు డా. మంచాల లింగస్వామి**



**బషీర్ బాగ్ మార్చి 20 ( వెలుతురు ):**
బాబాసాహెబ్ డా. బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రాం జయంతి ఉత్సవాల కమిటీ చైర్ పర్సన్ గా మహిళలకు ప్రత్యేకించి మాల మహిళలకు ప్రాధాన్యత నివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మాల ప్రజా ఫ్రంట్ చైర్మన్, ఓయూ అధ్యాపకులు డా. మంచాల లింగస్వామి డిమాండ్ చేశారు. జై భీమ్ మహిళా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం యువజన విభాగం అధ్యక్షులు దాసరి విశాల్ తో కలసి ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం వచ్చే ఏప్రిల్ లో నిర్వహించబోయే బాబాసాహెబ్ డా. బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ చైర్ పర్సన్ గా మహిళలకు ప్రత్యేకించి మాల మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మహిళా అభివృద్ధి దేశాభివృద్ధి అని పునరుద్ఘాటించిన అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కుతూ ప్రతి ఏడాది జయంతి ఉత్సవాల కమిటీ చైర్ పర్సన్ గా పురుషులకే పదవులు కట్టబెడుతున్నారన్నారు. మహిళాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నామని చెబుతున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారైనా జయంతి ఉత్సవాల కమిటీ చైర్ పర్సన్ గా మహిళలకు అవకాశం ఇవ్వాలని కోరారు. మాటల్లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం చేతల్లో కూడా మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు పుణ్య భాను ప్రకాష్, ఆదర్శ సేవా సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వినయ్ కుమార్, జాతీయ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం వైస్ ప్రెసిడెంట్ కే. ఉమాకాంత్, ఆదర్శ మహిళా సేవా సంఘం లావణ్య, తెలంగాణ మహిళా సంక్షేమ సంఘం రాజమణి, మాల మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

## తీపి యుఎస్ ఆర్ఆర్ బడ్జెట్ లో పిఆర్ సి,డి ఎ ల ఊసే లేదు బడ్జెట్ లో విద్యారంగానికి 18% నిధులు కేటాయించాలి

**- తపస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోట్ల కాశి రావు, పూజారి రమేష్**



**ఇబ్రహీంపట్నం వెలుతురు మార్చి 20:**
ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోతపాస్ రంగారెడ్డి జిల్లాఅధ్యక్ష కార్యదర్శులు కోట్లకాశీ రావు పూజారి రమేశ మాట్లాడుతూఈరోజు ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కేటాయించిన నిధులు విద్యా రం గానికి నిరాశను కలిగించే విధంగా ఉన్నాయని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూపాయలు 3,24,234 కోట్ల బడ్జెట్ లో విద్యామరియు మానవ వనరులకు కేటాయించింది 26,674 కోట్లు మాత్రమే.ఇది మొత్తం బడ్జెట్ 8.2%.ఎన్నిక ల మేనిఫెస్టోలో 15% నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పిప్రజాప్రభుత్వం ఏర్పడిన త ర్వాత 3వ బడ్జెట్ లో కూడ విద్యారంగానికి సరిపోని నిధులు కేటాయించడం పెండింగ్ బిల్లులు మరియు ఉపాధ్యాయ ఉద్యోగులు & పెన్షనర్లు 33 నెలలుగా ఎదురు చూస్తున్న పిఆర్ సి ప్రస్తా వన లేకపోవడం మరియు పెండింగ్ డి ఎ ల పైన శ్రద్ధ పెట్టకపోవడం దారుణం అని అన్నారు ఉద్యోగుల ఆరోగ్య పథకాన్నిస్వాగతిస్తున్నామని అయితే దానిని ఉచితంగా అందించి సరిపడ నిధులు కేటాయించలని ఉపాధ్యాయ ఉద్యోగులు పెన్షనర్ లతో పాటు గురుకుల మోడల్ స్కూ ల్ కేజీ బీవీఎస్ ఎస్ ఏ ఉద్యోగులు మరియు సిబ్బందికి కూడ వర్తింప చేయాలని అన్నారు ఉదయం అల్పాహారం మరియు ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు మంచివే అయిన వీటి అమలు మరియు టి పీఎస్ ల ఏర్పాటుకు గత సంవ త్సరం కంటే పెంచిన రూ 3,566 కోట్లుసరిపోవు అని రాష్ట్ర బడ్జెట్ ను సమీక్షించి కనీసం 18% నిధులు కేటాయించి విద్యారంగా మరియు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు

## మంచాల మండల కేంద్రంలో మెగా హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన సర్పంచ్ మానస వినయ్



**మంచాల వెలుతురు మార్చి 20:**
మంచాల మండలం తెలంగాణ ప్రభుత్వం జిల్లా వైద్యమరియు ఆరోగ్యాశాఖ రంగారెడ్డి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మంచాల గ్రామప్రజలకు ప్రభుత్వం మెరుగైన ఆరోగ్యసేవలు అందించేందుకు నిర్వ హిస్తున్న ప్రజపాలన ప్రగతి ప్రణాళిక99రోజుల ఆరోగ్యకార్యక్రమంలోభాగంగాప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంచాలలో మెగాహెల్త్ ఆరోగ్య క్యాంపు నిర్వహించారు ఈ క్యాంప్ కు ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మిప్రసన్నమరియు పీహెచ్ సి వైద్యాధికారులు డాక్టర్ శ్రవణ్ కు మార్ రెడ్డి మరియుగ్రామసర్పంచ్ ఏర్పుల మానస వినయ్ ఉప సర్పంచ్ లింగం గౌడ్ మాజీ ఎంపీటీసీ ఎడ్మనరేందర్ రెడ్డి. మంచాల తహసిల్దార్ ప్రసాదరావు మరియు ఆరుట్ల డాక్టర్ పల్లవి కిరణ్ సర్పంచ్ గారిచే రిబ్బన్ కట్ చేసి క్యాంప్ ప్రారంభించారుఈ మెగాహెల్త్ క్యాంపులో పాల్గొ న్న ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ ప్రియాంక నేత్ర వైద్య నిపుణులు కంటి వైద్య సహాయకులు రవికుమార్ డాక్టర్ సుదీర్ బాబు పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పవనకుమార్ జనరల్ మెడిసిన్ డాక్టర్ సౌమ్య ఆర్థోపెడిక్ డాక్టర్ మమతారెడ్డి ప్రసూతి మరియు గైనకాలజీ ఓబి జీవైడాక్టర్ రాజేష్ దంత వైద్య నిపుణులు మొదలైన డాక్టర్స్ పాల్గొని గ్రామప్రజలకు వివిధ వైద్య సేవలు అందించారుఆరోగ్య మిషన్ 99 రోజుల కార్యక్రమంలో నిర్వహించిన ప్రత్యేక వైద్యశిబిరంలో అవసరమైన వారికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణి చేయడం జరిగిం ది.కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు వార్డు సభ్యులు డాక్టర్లు వైద్య సిబ్బంది గ్రామపెద్దలుత దితరులుపాల్గొన్నారు

## జహీరాబాద్‌లో దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ శిబిరం

**- కార్యకర్తలకు మార్గదర్శనం...**

**- ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్...**



జహీరాబాద్ వెలుతురు మార్చి 20:
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్లోని జాగృతి డిగ్రీ కళాశాలలో శుక్రవారం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాల భాగంగా ప్రశిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పార్టీ కార్యకర్తలకు సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సమర్థవంతమైన ప్రజాసేవపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్ హాజరై మాట్లాడారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను ఆచరణలో పెట్టే దిశగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు సేవ చేయడమే పార్టీ ప్రధాన లక్ష్యమని, కార్యకర్తలు సమాజంలో సేవా భావంతో పనిచేయాలని తెలిపారు. కేంద్రంలో బలమైన నాయకత్వం, కార్యకర్తల కృషితో బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అన్నారు. దేశం ఆర్థిక, రక్షణ, వాణిజ్య రంగాల్లో మరింత బలపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గొల్ల భాస్కర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, సుభాష్ రెడ్డి, మల్లికార్జున్ పాటిల్, సుధీర్ భండారి, శ్రీనివాస్ గుప్తా, బక్కయ్య గుప్తా, పట్టణ అధ్యక్షులు పూల సంతోష్, కౌన్సిలర్లు బొగ్గుల సంతోష్, అప్పం శ్రావణ్, మహిళా మోర్చా నాయకులు శోభారాణి, అనిత స్వామి, అర్చన శారద, ఉమా రాణి, రూరల్ మండల అధ్యక్షులు ఎం.జి. దుర్గయ్యతో పాటు బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆరుట్ల గ్రామంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో మహమ్మాయి దేవి బోనాల ఉత్సవాలు

**- మహమ్మాయి దేవికి ప్రత్యేక పూజలు చేసిన విశ్వకర్మ సంఘం పెద్దలు**





**మంచాల వెలుతురు మార్చి 20:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామం లో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహ మ్మాయి దేవి బ్రహ్మోత్సవాలసందర్భంగా శుక్రవారంరోజు మహమ్మాయి దేవిబోనాల ఉత్సవాలు విశ్వకర్మ మహిళలు పెద్దఎత్తున బోనం ఎత్తుకొని గ్రామంలోని వీధులన్నీతిరుగుకుంటూ విశ్వకర్మ సంఘంపెద్దలు అందరూ కలిసి ఆట పాటలతో అంగరంగ వైభవంగా మహమ్మాయిదేవి దేవాల యంవద్దకు చేరుకొని మహమ్మాయి దేవికి ప్రత్యేకపూజలు చేసి బోనాలు సమర్పించి బోనాల ఉ త్సవాలు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో విశ్వకర్మ సంఘంపెద్దలు మహిళలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

## సర్వే నం. 307లో క్రీడా స్టేడియం కోసం 20 ఎకరాలు కేటాయించాలి - ఆకుల సతీష్



**కుత్బుల్లాపూర్ వెలుతురు (ప్రతినిధి) మార్చి 20:**
కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం పరిధిలోని సర్వే నంబర్ 307 ప్రభుత్వ భూమి పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఆకుల సతీష్ అభినందించారు. ఈ ప్రాంతంలో 317 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇప్పటికే వివిధ శాఖలకు దాదాపు 265 ఎకరాలు కేటాయించినప్పటికీ, స్థానిక ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కుత్బుల్లాపూర్, ప్రగతి నగర్, నిజాంపేట్, దుండిగల్ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు సరైన క్రీడా మైదానం లేకపోవడం బాధాకరమని తెలిపారు. యువత ఆరోగ్యం, క్రీడా అభివృద్ధి, శారీరక మరియు మానసిక వికాసం కోసం సర్వే నంబర్ 307లో కనీసం 20 ఎకరాలు క్రీడా స్టేడియం కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే గత నెల కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో ఫిర్యాదు చేశామని, ఆయన చెప్పడంతో ఈ మేరకు అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించగా, ఆయన కలెక్టర్‌తో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్ టీం పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ కీలక నిర్ణయాలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ధన్యవాదములు

**- తెలంగాణ రాష్ట్ర NSUI నాయకుడు గొల్ల జాన్**



**కుత్బుల్లాపూర్ వెలుతురు (ప్రతినిధి) మార్చి 20:**
ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టడం, డిప్లమా మరియు ఐటీఐ విద్యార్థులకు ప్రతినెల రూ.2000 స్కాలర్షిప్ ప్రకటించడం వంటి నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని ఎన్ ఎస్ యు రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్ అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ.26,674 కోట్లు కేటాయించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రముఖ విద్యాసంస్థ ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి రూ.1000 కోట్లు కేటాయించడం విద్యా మౌలిక వసతుల మెరుగుదలకు దోహదం చేస్తుందని తెలిపారు. యువత అభివృద్ధి కోసం 'రాజీవ్ యువ వికాసం' పథకానికి రూ.6000 కోట్లు కేటాయించడం యువతకు ఉపాధి అవకాశాలను పెంచే దిశగా కీలక అడుగని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు, యువత సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం అని, ఇలాంటి ప్రజాహిత నిర్ణయాలు కొనసాగించాలని ఆయన కోరారు.

# నిజాంసాగర్ వద్ద ఏకో - టూరిజం ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) మార్చి 20**

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ వద్ద అభివృద్ధి చెందుతున్న ఎకో–టూరిజం ప్రాజెక్టు పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ప్రాజెక్టులో భాగంగా నిర్మాణంలో ఉన్న డీలక్స్ కాటేజీలు, సూట్ కాటేజీలు, స్పా & యోగా సెంటర్, మెయింటెనెన్స్ బ్లాక్ , రెస్టారెంట్ బ్లాక్ పనులను వేగవంతం చేసి రాబోయే వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అదనంగా, ప్రాజెక్టుకు సంబంధించిన ఎంట్రీ ఆర్చ్ కోసం తగిన స్థలాన్ని త్వరితగతిన ఖరారు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో ఏ ఈ ఈ (టూరిజం), కాంట్రాక్టర్లు, ఎం ఆర్ ఓ, ఎం డి ఓ, నీటిపారుదల శాఖ అధికారులు , స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గా మహమ్మద్ ఘూజీ నియామకం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) మార్చి 20**

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియామకం పొందిన మహమ్మద్ ఘూజి,శుక్రవారం నాడు ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కు ప్రత్యేకంగా కలిసి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపినట్లు పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సమన్వయానికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. అలాగే తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటానని అన్నారు. షబ్బీర్ అలీ మరియు రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీకి నిబద్ధతతో సేవ చేస్తానని స్పష్టం చేశారు.

# సంస్కృతి, సాంప్రదాయాలు, ధర్మ పరిరక్షణ ధ్యేయంగా ఆర్ఎస్ఎస్ వందేళ్ల ప్రయాణం

**- డాక్టర్ జి ఒక యుగ ద్రష్ట...**

**- విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణరావు**







**కరీంనగర్ వెలుతురు మార్చి 20:** భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు, ధర్మ పరిరక్షణ ధ్యేయంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్ల ప్రయాణం కొనసాగిందని విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణరావు అన్నారు. ఆర్ఎస్ఎస్ కరీంనగర్ ఆధ్వర్యంలో పరమ పూజనీయ డాక్టర్ హెడ్గే వార్ జయంతి , ఉగాది ఉత్సవ వేడుకలు నగరంలోని రెవెన్యూ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త గా హాజరైన ఆయన మాట్లాడుతూ పరమ పూజనీయ డాక్టర్ జి ఒక గొప్ప దేశభక్తుడు, భావితరాలకు ఒక ఆదర్శ మూర్తిగా వెలుగొందిన నాయకుడు అని కొనియాడారు. కళ్ళకు కనిపించే దృశ్యంను చూడడాన్ని దృష్టి అంటారని, భవిష్యత్తులో జరగబోయే దాన్ని ఊహించి పని ప్రారంభించే వారిని ద్రష్ట అంటారని, అలా డాక్టర్ జి భవిష్యత్తులో జరగబోయే దానిని ఊహించిన గొప్ప వారని అందుకే డాక్టర్ జి ని యుగ ద్రష్ట అంటారని తెలిపారు. 1889లో జన్మించిన డాక్టర్ జి చిన్న వయసులోనే దేశం స్థితి, దేశ బానిసత్వం గురించి ఆలోచించేవారని, స్కూల్లో చదువుకునే వయసులోనే వందేమాతరం ఉద్యమాన్ని నిర్మాణం చేశారన్నారు. వైద్య విద్యను అభ్యసించిన డాక్టర్ జి ఉద్యోగ ప్రయత్నాలు చేయకుండా తన జీవితాన్ని దేశం కోసం అంకితం చేయాలనే సంకల్పం తీసుకున్నారన్నారు. ఆ రోజుల్లో డాక్టర్ జి కాంగ్రెస్ లో ఒక ముఖ్య నాయకుడిగా పనిచేశారని, గాంధీజీ ఇచ్చిన పిలుపు మేరకు ఉప్పు సత్యాగ్రహం చేసి తొమ్మిది నెలలు జైలు శిక్షణ కూడా అనుభవించారని తెలిపారు. డాక్టర్ జి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొంటూనే అసలు ఈ దేశం ఎందుకు పరాధీనమైంది ..? దేశ భవిష్యత్తు ఏంటి అనే ఆలోచన ఆయన మదిలో మొదలైందన్నారు. దేశ పరం వైభవ స్థితి కోసం, దేశంలో జాతీయవాదం బలపడాలనే ఆకాంక్షతో, మన సంస్కృతి సాంప్రదాయాలు ధర్మ స్థాపన సంకల్పంతో 1925 లో డాక్టర్ జి ఆర్ఎస్ఎస్ ను స్థాపించారని తెలిపారు. పట్టుమని పదిమంది కూడా లేని చిన్నపిల్లలతో ప్రారంభించిన సంఘం నేడు ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆవిర్భవించిందన్నారు. దేశంలోని అనేక రంగాల్లో ఆర్ఎస్ఎస్ లోని అనేక విభాగాలు పనిచేస్తున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్ కింద పనిచేసే అనేక సంస్థలు , ఆర్గనైజేషన్ లు దేశ హితం, ఐక్యత కోసం తమవంతుగా కృషి చేస్తూ ముందుకు కొనసాగుతున్నాయన్నారు. జాతీయ భావన, ఐక్యత లేని ఏ దేశం కూడా మనగడ సాధించలేదన్నారు. నేడు ప్రపంచంలోని అనేక దేశాలు ఐక్యత లేని కారణంగా ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని, యుద్ధాలు చేసుకునే స్థితికి వచ్చాయన్నారు. జాతీయవాదం, ఐక్యత తో నే భారత దేశం నేటికీ వర్ధిల్లుతుందన్నారు. సంఘం వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు సమాజంలోకి పంచ పరివర్తన్ తో ముందు కొనసాగుతుందన్నారు. ముఖ్య అతిథి కోటా విద్యా సంస్థల చైర్మన్ దబ్బేట అంజి రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ లో పనిచేసే స్వయం సేవకులు సమాజం కోసం ఎంతో కమిట్మెంట్తో పనిచేస్తారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ కు తాను ఒక బార్న్ స్టూడెంట్ లాంటి ( ఇప్పుడే పుట్టిన బేబీ ) వాడిన న్నారు. తన పిల్లలను మాత్రం ఆర్ఎస్ఎస్ చూపించిన మార్గంలోనే ముందుకు తీసుక వెళుతున్నట్లు చెప్పారు. కార్యక్రమాన్ని ముందు ఉగాది ఉత్సవ వేడుకల్లో భాగంగా పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ సంఘ చాలక్ చక్రవర్థుల రమణాచార్యులు, జిల్లా సంఘచాలక్ దుర్శెట్టి నిరంజనా చారి, నగర సంఘచాలక్ హన్మాండ్ల శ్రీనివాసరెడ్డి , లతోపాటు స్వయంసేవకులు , పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# దోమకొండ తాసిల్దార్ కార్యాలయం నూతన భవనం మంజూరు కోసం వినతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) మార్చి 20**

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం పురాతనమై శిథిలావస్థకు చేరడంతో నూతన భవనం మంజూరుకు రెవెన్యూ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి భవనం మంజూరు చేయాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ని కోరినట్లు దోమకొండ సర్పంచ్ అయిరేని నర్సయ్య తెలిపారు. స్పందించిన షబ్బీర్ అలీ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి భవనం మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మధు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.




# ఈద్ ముబారక్ - ముస్లింల పవిత్ర మాసం రంజాన్!!

నెలవంక నవ్వులతో నింగి పులకించగా..
ముప్పై రోజుల నిష్ఠ ముగిసి మురిపించగా..
ప్రార్థనల పరిమళం పుడమిని తాకగా..
వచ్చెను రంజాన్ పండుగ పరవశంగా!

ఆకలి కేకల అర్థం తెలిసే 'రోజా' దీక్షలు,
దైవ చింతనలో సాగే పవిత్ర ఆచరణలు..
కులమతాల కంచెలు చెరిపేసే 'ఇఫ్తార్' విందులు,
మానవత్వపు మమతను చాటే మధుర క్షణాలు!

తనకున్న దానిలో తోటివారికి పంచే 'జకాత్',
బీదవాడి మోహంలో వెలిగించే చిరునవ్వుల కాంతి..
ప్రతి గుండెలో నిండాలి సోదరభావపు శాంతి,
ప్రతి ఇంటా కురియాలి అల్లాహ్ కరుణా కాంతి!

ఈద్గా మైదానంలో ఏకమైన జనవాహిని,
ప్రేమతో పెనవేసుకునే ఆత్మీయ ఆలింగనలు..
షీర్ ఖుర్మా తీపిలా నిండాలి జీవితపు తీపి,
అందరికీ తెలియజేయాలి ఈ 'ఈద్' గొప్పతనం చాటి!

చంద్రుడి చిలిపి చిరునవ్వుతో చిగురించే వేళ,
చీకట్లను చీల్చుకుంటూ వెలుగై వచ్చే పండుగ రంజాన్.
ఉపవాసాల ఉపన్యాసం నేర్పిన నియమం,
మనసును మలిచిన దివ్యమైన సాధనం.
దానం దయల దివ్యస్వరూపం,
బాధలో ఉన్నవారికి భరోసా అయ్యే భావం,
అదే ఈద్ ఉల్ ఫితర్ సందేశం!!

**- మీర్జా సల్మాన్ బేగ్**

**తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్.**






# మొగుడంపల్లి గ్రామానికి చెందిన యువకుడు అదృశ్యం

**జహీరాబాద్ వెలుతురు మార్చి 20:** సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి గ్రామంకు చెందిన ఒక యువకుడు అదృశ్యమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం,



మహమ్మద్ వాజిద్ (29), తండ్రి ముల్తానీ, ఈ నెల 16వ తేదీ ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. కిరాణా షాపుకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిన వాజిద్ తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితులు మరియు సమీప ప్రాంతాల్లో గాలించినప్పటికీ అతని ఆచూకీ లభించలేదు. దీంతో అతని భార్య అంజుమ్ బేగం (25) మార్చి 20న చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. యువకుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# మహీంద్రా ట్రాక్టర్స్‌లో సిఐటియు ఘన విజయం


### 27 ఓట్ల మెజారిటీతో చుక్క రాములు విజయం...



**జహీరాబాద్ వెలుతురు, మార్చి 20:** మహీంద్రా ట్రాక్టర్స్ పరిశ్రమలో జరిగిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో సిఐటియు ఘన విజయం సాధించింది. మొత్తం 408 ఓట్లలో 407 ఓట్లు పోలవగా, సిఐటియుకు 217 ఓట్లు, బీఆర్‌టీయూకు 190 ఓట్లు లభించాయి. దీంతో బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు పై సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చుక్క రాములు 27 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈ విజయం కార్మికుల ఐక్యతకు నిదర్శనమని చుక్క రాములు తెలిపారు. ప్రలోభాలకు లొంగకుండా, భయాందోళనకు గురి కాకుండా కార్మికులు ఐక్యంగా నిలబడటంతో ఈ విజయం సాధ్యమైందన్నారు. కార్మికుల వేతన ఒప్పందం, సౌకర్యాల సాధన విషయంలో సిఐటియు కట్టుబడి ఉంటుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. మహీంద్రా ట్రాక్టర్స్‌లో వరుసగా రెండోసారి సిఐటియు గెలవడం కార్మిక వర్గ ఐక్యతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. విజయంతో కార్మికులు భారీగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేశం, ఉపాధ్యక్షులు మానిక్, జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ మహిపాల్, యూనియన్ ప్రధాన కార్యదర్శి మహేశ్వర్, నాయకులు గణేష్, వంశీకృష్ణ, రాజిరెడ్డి, నరేష్, నర్సయ్య, నారాయణ, సందీప్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు



## జహీరాబాద్ లో ఈద్ నమాజ్ ఉదయం 9 గంటలకు



**జహీరాబాద్ వెలుతురు మార్చి 20:**
ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పండుగను శనివారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఘనంగా జరుపుకోనున్నారు. పట్టణంలోని ఈద్గా మైదానాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. శుక్రవారం సాయంత్రం నెలవంక కనిపించడంతో ముస్లిం మత పెద్దలు ఈద్ పర్వదినాన్ని ప్రకటించారు. రేపు ఉదయం 9 గంటలకు ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక నమాజ్ నిర్వహించనున్నట్లు ఈద్గా కమిటీ సభ్యులు తెలిపారు. పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉండటంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## జహీరాబాద్‌లో శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- రైతులకు మద్దతు ధర రూ.5,875...**



**జహీరాబాద్ వెలుతురు మార్చి 20:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో శనగ పంట సాగు చేసిన రైతులకు ఊరటనిచ్చేలా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో శనగలకు మద్దతు ధర అందిస్తామని రామలింగారెడ్డి స్పష్టం చేశారు. జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు మధ్యవర్తులను ఆశ్రయించకుండా ప్రభుత్వ ఏర్పాటు చేసిన కేంద్రాలకే తమ శనగలను తీసుకురావాలని కోరారు. శనగలకు మద్దతు ధర కల్పించేందుకు నాఫెడ్ ఆధ్వర్యంలో మార్ఫెడ్ సౌజన్యంతో కొనుగోలు ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. క్వింటాకు రూ.5,875 మద్దతు ధర చెల్లిస్తూ రైతుల నుంచి శనగలను కొనుగోలు చేయనున్నట్లు వివరించారు. ఎకరాకు సగటున 7 క్వింటాళ్ల చొప్పున శనగలను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులు విక్రయించిన శనగలకు సంబంధించిన డబ్బు వారం రోజుల్లోనే నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ ముబీన్, వ్యవసాయ అధికారిణి లావణ్య, ఏఈవో ప్రదీప్ కుమార్, కౌన్సిలర్ నామ స్రవంతి, డీసీఎంఎస్ డైరెక్టర్లు, కొనుగోలు కేంద్రం ప్రతినిధి దత్తు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ జీవిత బీమా పథకం

**- కోటి 15 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల బీమా**

**హైదరాబాద్,మార్చి20( వెలుతురు):**
తెలంగాణ ప్రజల కోసం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం తీసుకువస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ పథకం వల్ల రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల బీమా వర్తిస్తుందన్నారు. ఈ పథకాన్ని జూన్ 2వ తేదీ నుంచి అమలు చేస్తామని ఆయన వివరించారు. 2026-27 వార్షిక బ్జడెట్‌ను శుక్రవారం అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర వార్షిక బ్జడెట్ రూ.3,24,234 కోట్ల అంచనాలతో రూపొందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల కోసం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల మేర ఈ బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు.

## శాసనసభ సోమవారానికి వాయిదా

**- బడ్జెట్ ప్రసంగాన్ని బహిష్కరించిన బిఆర్ఎస్**

**హైదరాబాద్,మార్చి20( వెలుతురు):**
తెలంగాణ శాసనసభ సోమవారానికి వాయిదా పడింది. శుక్రవారం సభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్‌ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. రూ.3,24,234 కోట్ల భారీ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.బ్జడెట్ ప్రసంగం పూర్తి అయిన అనంతరం స్పీకర్ సభను సోమవారానికి వాయిదా వేశారు.కాగా... ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క బ్జడెట్ ప్రసంగం కొనసాగుతుండగానే సభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. అన్ని వర్గాలను మోసం చేశారంటూ.. చెవిలో పూలు పెట్టుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. బ్జడెట్ ప్రతులను చించివేశారు. బ్జడెట్ మొత్తం మోసం.. మోసమంటూ బీఆర్ఎస్ సభలో నిరసనలు తెలిపింది. ఆరు గ్యారంటీలకు బ్జడెట్‌లో కేటాయింపులు లేవంటూ బీఆర్ఎస్ నేతలు సభ నుంచి వాకౌట్ చేశారు. సభ నుంచి బీఆర్ఎస్ నేతల వాకౌట్‌పై ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. బ్జడెట్ ప్రసంగం ముగిసే వరకు ఆర్థికి మంత్రి భట్టి విక్రమార్క నీళ్ళు కూడా తాగలేదన్నారు. కానీ బీఆర్ఎస్ నేతలు పువ్వులు పెట్టుకొని వెళ్లిపోయారని మండిపడ్డారు. మాజీ మంత్రి హరీశ్ రావు బ్జడెట్ ప్రతులను చించివేయడం బాధాకరమన్నారు. ఈ బ్జడెట్ పేదలు, బీసీ, ఎస్సీ, విద్యార్థులకు ఉపయోగకరమైనదన్నారు. పేదలు, విద్యార్థుల గురించి మాట్లాడే సమయంలోనే బీఆర్ఎస్ వాళ్ళు వెళ్ళిపోయారని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు.

## ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**- మంత్రి శ్రీహరి ఇంటిని ముట్టడించిన ఆశా కార్యకర్తలు**

**నారాయణపేట,మార్చి20( వెలుతురు):**



తమ డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఇంటిని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ముట్టడించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే కోరుతూ పెద్ద సంఖ్యలో ఆశా కార్యకర్తలు అక్కడికి చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొన్ని రోజులుగా ఆశా కార్యకర్తల సమస్యలపై పోరాటాలు చేస్తున్నా గాని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సీఐటీయూ నాయకులు ఆరోపించారు. ఆశా వర్కర్లకు రూ. 18 వేలు వేతనం వెంటనే అమలు చేయాలని, ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆశా వర్కర్లపై పెరుగుతున్న పనిభారం తగ్గించి, అదనపు భత్యాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆశా వర్కర్లకు కూడా వర్తింపజేయాలన్నారు. గర్భిణిలు, శిశు సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశాలకు ప్రత్యేక గౌరవ వేతనం ఇవ్వాలి. ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్ వంటి సదుపాయాలు కల్పించాలన్నారు.

# బడ్జెట్ లో జర్నలిస్టులకు మొండి చెయ్యి

**-జర్నలిస్టుల పట్ల వివక్ష తగదు**

**-టీడబ్ల్యూజేఎఫ్ నేత మామిడి సోమయ్య**



**హైదరాబాద్, వెలుతురు మార్చి 20:**
రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి కేటాయింపులు చేయకుండా మొండి చేయి చూపిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయింపులు చేసిన ప్రభుత్వం జర్నలిస్టులకు సంబంధించి ఎటువంటి ప్రస్తావన చేయకపోవడం, నిధులు కేటాయించకపోవడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. గత రెండేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులను విస్మరించిందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ను పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటిదాకా చిన్న మధ్యతర పత్రికలకు ఇచ్చిన అడ్వర్టైజ్మెంట్ల బిల్లులు కూడా చెల్లించకపోవడం విచారకరమని అదే విధంగా మీడియా అకాడమీకి బడ్జెట్లో ఏమి చెప్పలేదని ఆయన తెలిపారు. బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలను ఎలా అమలు చేస్తారని, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, సంక్షేమ కార్యక్రమాల అంశాలేమీ చెప్పలేదని అన్నారు. ప్రభుత్వం వచ్చిన తరువాత జర్నలిస్టులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని అన్నారు. చనిపోయిన జర్నలిస్టులకు ఇచ్చే ఆర్థిక సహాయం పెంచాలని ఇళ్ల స్థలాలు కేటాయించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని గత రెండేళ్లుగా తాము ప్రభుత్వాన్ని పదేపదే కోరుతున్నప్పటికీ ప్రభుత్వం తమ డిమాండ్లను పెడచెవిన పెడుతూ జర్నలిస్టులను నిర్లక్ష్యం చేస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఈ బడ్జెట్ పై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాజం దృష్టికి తీసుకుపోతున్న మీడియా పట్ల పాలకులు పూర్తి నిర్లక్ష్యం వహించడం సహించరానిదని, తక్షణమే జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల నిరసన తెలియజేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# హర్మూజ్ విముక్తికి అమెరికా యత్నాలు

**- ఇరాన్ బోట్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం**

**- యూరోపియన్ దేశాలు సైతం మద్దతు**




**వాషింగ్టన్/లండన్,మార్చి20( వెలుతురు):**
హర్మూజ్‌పై పట్టుకు అమెరికా యత్నాలు ప్రారంభించింది. ఇరాన్ క్షిపణులను, డ్రోన్లు, బోట్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం అవుతోంది. హర్మూజ్ విముక్తికి యూరోపియన్ దేశాలు సైతం మద్దతుగా ముందుకు సాగనున్నాయి. ప్రపంచ చమురు జీవనాడి హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు కీలక పోరును అమెరికా మొదలుపెట్టింది. ఇందుకోసం తీర ప్రాంతంలో ఇరాన్ మోహరించిన క్షిపణి లాంచర్లు, డ్రోన్లు, బోట్లు వంటి లక్ష్యాలను ఛేదించేందుకు తక్కువ ఎత్తులో ఎగిరే అపాచీ అటాక్ హెలికాప్టర్లు , తక్కువ ఎత్తులో ఎగిరే విమానాలను రంగంలోకి దింపినట్లు అమెరికా సైనికాధికారులను ఉటంకిస్తూ కథనంలో వెల్లడించింది. అమెరికా ఛైర్మన్ ఆఫ్ ది జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ జనరల్ డాన్ కెయిన్ ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలిపింది. ఈ జలసంధిలో ఇరాన్ సీమైన్స్, బోట్స్, మిసైల్స్ నుంచి ఎదురయ్యే ప్రమాదాల్ని అరికట్టేందుకు ఈ ఆపరేషన్ ప్రారంభించారు. ఈ ప్రాంతాన్ని దిగ్బంధిస్తూ ఇరాన్ పరిచిన ఉచ్చులను పూర్తిగా తొలగించడానికి వారానికి పైగా సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ జలసంధి మూసివేతతో చమురు ధరలు 119 డాలర్లను తాకిన విషయం తెలిసిందే. భారీ ఆయుధాలతో ఎ-10 యుద్ధ విమానాలకు తోడు అపాచీ అటాక్ హెలికాప్టర్లను కూడా పంపించింది. ఇవి హర్మూజ్ జలసంధిపై అతితక్కువ ఎత్తులో ఎగురుతూ శత్రులక్ష్యాలను మట్టుబెడుతున్నాయి. ఎ-10 యుద్ధ విమానాలు దక్షిణ తీర ప్రాంతాల్లోని ఇరాన్ ఫాస్ట్ అటాక్ క్రాఫ్టలను లక్ష్యంగా చేసుకొన్నట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో తమ మిత్ర దేశాలు కొన్ని అటాక్ డ్రోన్లను ఎదుర్కోవడానికి అపాచీ హెలికాప్టర్లను రంగంలోకి దించినట్లు జనరల్ డాన్ కెయిన్ వెల్లడించారు. అయితే.. ఆ దేశాల పేర్లు చెప్పేందుకు నిరాకరించారు. వాస్తవానికి కొన్నాళ్ల నుంచే ఎ-10, అపాచీ హెలికాప్టర్లు ఈ పనిచేస్తున్నట్లు చెప్పారు. వీటికి అండగా ఇప్పటికే ఆ ప్రాంతంలో ÷టైర్ జెట్లు కూడా పనిచేస్తున్నాయి. ఇప్పటివరకు 120 నౌకలను పేల్చేసినట్లు రక్షణ మంత్రి పీట్‌హెగ్సెత్ వెల్లడించిన విషయం తెలిసిందే. అమెరికా ఎ-10 విమానాలను పదాతి దళాలకు క్లోజ్‌ఎయిర్ సపోర్ట్ మిషన్ల కోసం నిర్మించారు. తాజాగా ఇప్పుడు వాటిని నౌకలను ధ్వంసం చేయడానికి వినియోగిస్తున్నారు. దీని ముక్కుపై 30 ఎంఎం గన్ ఉండగా.. రెక్కలపై బాంబులు అమర్చి ఉంటాయి. అమెరికా ఎ-10 విమానాలు జోర్డాన్ కేంద్రంగా ఉన్నాయి. వీటిని గతంలో ఐసిస్‌పై ఆపరేషన్లకు వాడారు. ఇప్పటికే దాదాపు 2,200 మంది అమెరికా మెరైన్ కమాండోలు ఇరాన్ యుద్ధంలో పాల్గొనేందుకు బయల్దేరారు. వీరు ఇరాన్ దక్షిణతీరంలోని ద్వీపాలను స్వాధీనం చేసుకొని హర్మూజ్ జలసంధిపై పట్టు సాధించాలన్నది వ్యూహంగా కనిపిస్తోంది. ఇదిలావుంటే హార్మూజ్ జలసంధి రక్షణ ప్రయత్నాల్లో చేరేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అలాగే ఇంధన మార్కెట్లను స్థిరీకరించడానికి చర్యలు తీసుకుంటామని ఐరోపా దేశాలైన బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, జపాన్ మరియు కెనడాలు ఓ సంయుక్త ప్రకటనలో తెలిపాయి. గల్ఫ్‌లో నిరాయుధ వాణిజ్య నౌకలపై ఇరాన్ ఇటీవల జరిపిన దాడులను, చమురు మరియు గ్యాస్ సహా పౌర మౌలిక సదుపాయాలపై జరిపిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటన పేర్కొంది. హార్మూజ్ జలసంధిని మూసివేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. తీవ్రమవుతున్న ఘర్షణ పట్ల మేము తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాము. ఇరాన్ తన బెదిరింపులను, డ్రోన్ మరియు క్షిపణి దాడులను, వాణిజ్య నౌకాయానానికి జలసంధిని అడ్డుకునే ఇతర ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 2817కు కట్టుబడి ఉండాలని పిలుపునిస్తున్నామని పేర్కొంది. జలసంధి ద్వారా సురక్షిత ప్రయాణాన్ని నిర్ధారించడానికి తగిన ప్రయత్నాలకు సహకరించేందుకు మేము సిద్ధంగా ఉన్నాము. సన్నాహక ప్రణాళికలో నిమగ్నమైన దేశాల నిబద్ధతను మేము స్వాగతిస్తున్నామని ప్రకటన పేర్కొంది. వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను సమన్వయంతో విడుదల చేయడానికి అధికారం కల్పించిన అంతర్జాతీయ ఇంధన సంస్థ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము. ఉత్పత్తిని పెంచడానికి కొన్ని ఉత్పాదక దేశాలతో కలిసి పనిచేయడంతో సహా, ఇంధన మార్కెట్లను స్థిరీకరించడానికి ఇతర చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

# ఎరువుల ఉత్పత్తికి ఇంధన పోటు

**- ఎరువుల సరఫరాను నిలివిపేయనున్న చైనా**

**- భారత్ తదితర దేశాలకు రవాణ ఆపే చర్యలు**

**- పలుదేశాల వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం**



**న్యూఢిల్లీ,మార్చి20( వెలుతురు):**
ముడి చమురు సరఫరాలో అవాంతరాలతో ఇక్కట్ల పాలవుతున్న ప్రపంచదేశాలకు కొత్త సమస్య వచ్చి పడేటట్టు ఉందన్న భయాలు నెలకొన్నాయి. ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇప్పటికే చమురు సరఫరా సమస్యలు ఎదుర్కొంటున్నాయి. మరోవైపు ప్రపంచంలోని అతిపెద్ద ఎరువుల ఎగుమతిదారుల్లో ఒకటిగా ఉన్న చైనా యుద్ధ ప్రభావం వల్ల.. జెట్ ఇంధనం, డీజిల్, ఎరువుల ఎగుమతులపై పలు నిబంధనలు విధించడానికి చర్యలు తీసుకుంటోంది. దీంతో ప్రపంచ మార్కెట్‌లో యూరియా కొరత ఏర్పడే అవకాశం ఉందని వ్యవసాయ ఆధారిత దేశాల్లో ఆందోళన నెలకొంది.ఎరువుల ఎగుమతుల్లో ప్రపంచంలో నెం.2గా ఉన్న చైనా వీటి ఎగుమతులపై ఆంక్షలకు సిద్ధమైంది. ఎగుమతుల్లో కోత పెట్టాలని చైనా ఆర్థిక ప్రణాళిక సంస్థ ఎన్‌డీఆర్‌సీ దేశీయ సంస్థలకు సూచించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో జెట్ ఫ్యుయెల్, డీజిల్, కిరోసిన్‌ల ఎగుమతులను తగ్గించాలని గత నెలలో ఎన్‌డీఆర్‌సీ సూచించింది. దేశీయ ఇంధన, ఆహార అవసరాల కోసం చైనా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తోందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. చైనా ఎరువులు ఆస్ట్రేలియా, వియత్నాం వంటి దేశాలతో పాటు భారత్‌కూ ఎగుమతి అవుతుంటాయి. కొన్ని దేశాలకు ఎగుమతులను నిలిపివేయాలని తమకు ఆదేశాలు అందాయని షాండాంగ్ ప్రావిన్స్‌లోని ఒక ఫర్టిలైజర్ సంస్థ అధికారి పేర్కొన్నారు. అయితే, ఈ ఆంక్షల విషయమై చైనా ఇంకా అధికారికంగా స్పందించలేదు. ఎగుమతులకు బ్రేకులు తప్పవని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడు తున్నాయి. దేశీయ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు చైనా అన్ని చర్యలు తీసుకుంటుందని అంటున్నాయి. ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ డేటా ప్రకారం, ఎరువుల ఎగుమతుల్లో రష్యా నెం.1 కాగా రెండో స్థానంలో చైనా ఉంది. జెట్ ఫ్యుయెల్ ఎగుమతి చేసే దేశాల్లో చైనా ఆరవ స్థానంలో ఉంది. అంతర్జాతీయ వాణిజ్య కేంద్రం డేటా ప్రకారం.. జెట్ ఇంధనం, డీజిల్, కిరోసిన్‌ల విదేశీ రవాణాను నిలిపివేయాలని చైనా జాతీయ అభివృద్ధి, సంస్కరణల కమిషన్ అక్కడి పరిశ్రమ వర్గాలకు ఆదేశాలు జారీ చేసింది. మార్చి మధ్య నుంచే నైట్రోజన్, పొటాషియం ఎరువుల మిశ్రమాలపై నిబంధనలు విధించింది. ఇప్పటికే యూరియా ఎగుమతిని బ్యాన్ చేసిన బీజింగ్.. అమ్మోనియా సల్ఫేట్ ఎగుమతికి మాత్రం అనుమతినిచ్చింది. ఇంధన, ఆహార నిల్వలు పరిరక్షించుకోవడానికి, దేశీయ మార్కెట్‌ను కాపాడుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని చైనా ప్రభుత్వం అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. అయితే భారత్‌కు ఎరువుల ఎగుమతిని నిలిపివేయాలని చైనాలోని షాన్‌డాంగ్ ప్రావిన్స్‌లోని ఓ ఎరువుల తయారీ సంస్థకు ప్రభుత్వ ఆదేశాలు వచ్చినట్లు అక్కడి ఉద్యోగులు వెల్లడించారు. బీజింగ్ నుంచి ఆస్ట్రేలియా, వియత్నాం, భారత్ సహా పలు దేశాలు ప్రస్తుతం ఎరువులను దిగుమతి చేసుకుంటున్నాయి. చైనా నుంచి ఎగుమతులు నిలిచిపోవడం వల్ల ప్రపంచ మార్కెట్‌లో యూరియా ధరలు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనివల్ల వ్యవసాయ ఆధారిత దేశాలపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. మరోవైపు యూరియా ఉత్పత్తికి అవసరమైన ద్రవరూప సహజ వాయువు ఎల్ఎన్‌జీ సరఫరా లేకపోవడంతో భారత్‌లోని పలు యూరియా కంపెనీలు ఎ÷-లాంట్లను మూసివేసే పరిస్థితులు నెలకొన్నట్లు ఇటీవల పలు సర్వేలు వెల్లడించాయి.

## గోదావరిలో ఐదుగురు గల్లంతు

**- ఇద్దరి మృతదేహాలు లభ్యం**

**- మిగిలిన ముగ్గురి కోసం గాలింపు**

**భద్రాచలం,మార్చి 20 ( వెలుతురు):**
గోదావరి నదిలో స్నానానికి వెళ్లినవారిలో ఐదుగురు యువకులు గల్లంతుకాగా.. వారిలో ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. మిగతా ముగ్గురి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటన శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సరిహద్దు ప్రాంతం కూనవరంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. అమరావతిలోని ఎస్ఆర్ఎం కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్న ఏడుగురు విద్యార్థులు కూనవరం రోడ్డులోని గోదావరి నదిలో స్నానాలు చేసేందుకు దిగారు. నది లోతు తెలియకపోవడంతో ప్రమాదవశాత్తూ వారిలో ఐదుగురు యువకులు గల్లంతవగా, మిగిలిన ఇద్దరు ఒడ్డుకు చేరుకొన్నారు. గమనించిన స్థానికులు వారికోసం బోట్లపై వెళ్లి గాలింపు చర్యలు చేపట్టగా.. చారుగుండ్ల శ్రీకర్ (భద్రాచలం), పొడిచేటి అభిరామ్ (భద్రాచలం) మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో ముగ్గురు గోక తేజ (ఉయ్యూరు), నవదీప్ (ఉయ్యూరు), పాశం సతీష్ కుమార్ (మదనపల్లి) కోసం అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. గోదావరి ఘటనపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాలింపు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. భవిష్యత్‌లో గోదావరి పరివాహక ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు.

# మట్టిలో కలిసిన రైతు కలలు..
# నకిలీ విత్తనాల విషవలయం!



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

*భారతదేశం పచ్చని పొలాలు, చెమట చుక్కను నమ్ముకున్న రైతన్నలు ఉన్న దేశం. కానీ, నేడు ఆ పచ్చని పొలాల్లో విషాద ఛాయలు అలముకుంటున్నాయి. విత్తనం వేస్తే పంట పండుతుందన్న నమ్మకం సన్నగిల్లుతోంది. భూమిని నమ్ముకున్న రైతును, నకిలీ విత్తన మాఫియా నిలువునా వంచిస్తోంది. ఇది కేవలం ఒక వ్యాపార మోసం కాదు, కోట్లాది మంది అన్నదాతల ఆత్మగౌరవంపై జరుగుతున్న దాడి. ఈ వ్యవస్థాగత వైఫల్యానికి బాధ్యులెవరు?వ్యవసాయానికి ప్రాణం విత్తనం. ఒక రైతు తన పొలంలో విత్తనం నాటుతున్నాడంటే, అది కేవలం గింజ కాదు తన పిల్లల చదువు, ఇంటి ఆడపడుచు పెళ్ళి, ముసలి తల్లిదండ్రుల మందుల ఖర్చు ఇలా తన సర్వస్వాన్ని ఆ మట్టిలో దాస్తున్నాడని అర్థం. కానీ, నేడు ఆ నమ్మకాన్ని కొందరు స్వార్థపరులు సొమ్ము చేసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రతి ఏటా ఖరీఫ్, రబీ సీజన్లు వచ్చాయంటే చాలు, నకిలీ విత్తన గాయాల తాలూకు ఆర్తనాదాలు వినిపిస్తూనే ఉన్నాయి. పత్తి, వరి, మిర్చి, మొక్కజొన్న వంటి వాణిజ్య పంటలే లక్ష్యంగా ఈ మాయా లోకం విస్తరిస్తోంది.అధికృత కంపెనీల లేబుళ్లను పోలిన రంగు రంగుల ప్యాకెట్లు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. రైతు అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని, తక్కువ ధరకు వస్తాయనో లేదా అధిక దిగుబడి ఇస్తాయనో నమ్మించి ఈ నకిలీలను అంటగడుతున్నారు. ఫలితం? పొలంలో గింజ మొలకెత్తదు. ఒకవేళ మొలకెత్తినా, అది రోగాల పాలై మధ్యలోనే మాడిపోతుంది. కొన్ని సందర్భాల్లో పంట అంతా ఏపుగా పెరిగినా, కోత సమయానికి గింజ గూడు కట్టదు. అప్పటికే రైతు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి, అప్పుల ఊబిలో మెడ వరకు కూరుకుపోయి ఉంటాడు.*

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (NCRB) నివేదికలు వింటే ఒళ్ళు జలధరిస్తుంది. భారతదేశంలో ప్రతి ఏటా సగటున 10,000 మందికి పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇందులో అధిక శాతం మందికి పంట నష్టం, తద్వారా పెరిగిన అప్పులే కారణం. వ్యవసాయ నిపుణుల విశ్లేషణ ప్రకారం, ఈ నష్టాలకు ప్రధాన కారకాలు నకిలీ విత్తనాలు మరియు నాణ్యత లేని పురుగుమందులే. కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే 2023-24 ఆర్థిక సంవత్సరంలో నకిలీ విత్తనాల కారణంగా రైతులకు సుమారు రూ.1,200 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని అంచనా. ఈ అంకెలు కేవలం కాగితాల మీద ఉన్నవి మాత్రమే, క్షేత్రస్థాయిలో బయటకు రాని కన్నీటి గాథలు మరెన్నో!నెల్లూరు జిల్లా కావలి మండలానికి చెందిన రైతు వెంకట రమణయ్య పరిస్థితి చూస్తే ఎవరికైనా కళ్ళు చెమర్చుతాయి. పది ఎకరాల కౌలు భూమిలో పత్తి సాగు చేసేందుకు ఆయన దాదాపు రూ.80,000 అప్పు చేసి విత్తనాలు కొనుగోలు చేశారు. ఎంతో ఆశతో నాటిన నెల రోజులకే ఆయన కలలు కల్లలయ్యాయి. విత్తనాలు మొలకెత్తకపోవడంతో కంపెనీ ఏజెంట్‌ను నిలదీస్తే పొంతన లేని సమాధానాలు వచ్చాయి. మా పిల్లల భవిష్యత్తు ఈ పంటపైనే ఆధారపడి ఉంది. ఇప్పుడు మళ్ళీ విత్తనాలు వేయడానికి నా దగ్గర చిల్లిగవ్వ లేదు. అప్పు ఇచ్చిన వారు గుమ్మం ముందు నిలబడుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదు అంటూ రమణయ్య పడుతున్న ఆవేదన ఈ దేశంలోని లక్షలాది మంది రైతుల ప్రతిబింబం.గుంటూరు మిర్చి రైతులు, వరంగల్ పత్తి రైతులు, కరీంనగర్ మొక్కజొన్న రైతులు,ప్రాంతం ఏదైనా కథ మాత్రం ఒక్కటే. నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులు అర్ధరాత్రి తమ భూములను తక్కువ ధరకు అమ్ముకుని వలస కూలీలుగా మారుతున్న వైనం మన సమాజానికి సిగ్గుచేటు.నకిలీ విత్తన వ్యాపారం అనేది ఒక ఆషామాషీ వ్యవహారం కాదు. ఇది ఒక పకడ్బందీ 'మాఫియా'. కాన్పూర్, సూరత్ వంటి నగరాల్లో ఉండే రహస్య ప్రింటింగ్ ప్రెస్సుల్లో బ్రాండెడ్ కంపెనీల లేబుళ్లు యథేచ్ఛగా ముద్రించబడతాయి. గడువు ముగిసిన విత్తనాలు లేదా నాణ్యత లేని ధాన్యానికి రంగులు పూసి, ఆకర్షణీయమైన ప్యాకెట్లలో నింపుతారు. స్థానిక డీలర్లు, ఏజెంట్లకు భారీ కమీషన్లు ఆశ చూపి, వారి ద్వారా ఈ విషాన్ని రైతుల పొలాల్లోకి చేరవేస్తారు.ఇక్కడ గమనించాల్సిన మరో అంశం ఏమిటంటే, వ్యవసాయ శాఖలో నెలకొన్న అవినీతి మరియు నిర్లక్ష్యం. సీజన్ ప్రారంభానికి ముందే మార్కెట్లో తనిఖీలు నిర్వహించి, శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపాలి. కానీ, క్షేత్రస్థాయిలో ఈ తనిఖీలు కేవలం మొక్కుబడిగా సాగుతున్నాయి. తనిఖీ అధికారులకు అందాల్సిన 'ముడుపులు' అందితే చాలు, నకిలీ గింజలకు కూడా నాణ్యత సర్టిఫికెట్లు ఇచ్చే దౌర్భాగ్య స్థితి నెలకొంది.మనం వాడుతున్న సీడ్స్ యాక్ట్ 1966 కాలం చెల్లిన చట్టం. అరవై ఏళ్ల క్రితం నాటి ఈ చట్టం నేటి ఆధునిక నేరాలను అడ్డుకోలేదు. ఈ చట్టం కింద గరిష్ట శిక్ష కేవలం రూ. 5,000 జరిమానా లేదా మూడు నెలల జైలు శిక్ష మాత్రమే. కోట్ల రూపాయలు గడించే మాఫియాకు ఈ శిక్షలు ఒక లెక్కా.. పైగా, కోర్టులో నిందితుడిపై నేరం నిరూపితం కావడానికి ఏళ్ల సమయం పడుతుంది. ఈలోగా ఆధారాలన్నీ మాయమైపోతాయి. 2004లో ప్రభుత్వం తెచ్చిన సవరణ బిల్లు ఇప్పటికీ పార్లమెంటు అటకెక్కి ఉందంటే, మన పాలకులకు రైతుల పట్ల ఉన్న ప్రేమ ఏపాటిదో అర్థమవుతోంది. సర్వేల ప్రకారం 68% మంది రైతులు నకిలీ విత్తనాల పట్ల భయంతో జీవిస్తున్నారు, కానీ వారిలో 75% మందికి ఫిర్యాదు చేసే విధానం గానీ, విత్తనాలు పరీక్షించుకునే సౌకర్యాల గురించి గానీ తెలియదు.



ఈ క్యాన్సర్‌ను నయం చేయాలంటే సర్జరీ తప్పనిసరి. కేవలం మాటలతో కాకుండా, చేతలతో కొన్ని కఠినమైన చర్యలు చేపట్టాలి,కఠిన చట్టం (్రావవం Act 2026) తేవాలి అది నకిలీ విత్తనాలు విక్రయించే వారికి కనీసం 7 నుండి 10 ఏళ్ల జైలు శిక్ష మరియు కోటి రూపాయల వరకు జరిమానా విధించేలా కొత్త చట్టం తీసుకురావాలి.మండల స్థాయి ల్యాబ్స్ ఏర్పాటు జరగాలి ప్రతి మండల కేంద్రంలో రైతులు కొనుగోలు చేసిన విత్తనాలను 48 గంటల్లో పరీక్షించి ఫలితాలు ఇచ్చే ఉచిత పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలి.ముఖ్యమైనది డిజిటల్ ట్రేసబిలిటీ ప్రతి విత్తన ప్యాకెట్‌పై ఒక యూనిక్ QR కోడ్ ఉండాలి. రైతు తన ఫోన్‌తో స్కాన్ చేయగానే ఆ విత్తనం ఎక్కడ తయారైంది, దాని నాణ్యత ఏమిటి అనే వివరాలు కనిపించాలి.తక్షణ పరిహారం అందేలా చూడాలి నకిలీ విత్తనాల వల్ల నష్టం జరిగినట్లు నిర్ధారణ అయితే, 30 రోజుల్లోపు రైతు బ్యాంకు ఖాతాలో నష్టపరిహారం జమ అయ్యేలా చట్టబద్ధమైన గ్యారెంటీ ఉండాలి.ప్రతి జిల్లాకి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు తో జిల్లాలో పోలీస్ మరియు వ్యవసాయ అధికారులతో కూడిన ప్రత్యేక విజిలెన్స్ స్క్వాడ్‌లు నిరంతరం నిఘా ఉంచాలి.
నకిలీ విత్తన వ్యాపారుల వెనుక రాజకీయ అండదండలు ఉన్నాయనేది బహిరంగ రహస్యం. ఎన్నికల సమయంలో పార్టీలకు అందే భారీ విరాళాలు ఈ మాఫియా నుండే వస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. అందుకే చట్టం వారిని తాకలేకపోతోంది. రైతును అన్నదాత అని పిలిచి నెత్తిన పెట్టుకునే నాయకులు, అదే అన్నదాత పుట్టెడు దుఃఖంలో ఉన్నప్పుడు ఎందుకు మౌనం వహిస్తున్నారు? రాజకీయ ప్రయోజనాల కంటే రైతు క్షేమమే ముఖ్యం అని భావించినప్పుడే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలు ఈ విషయంలో మనకంటే మెరుగ్గా ఉన్నాయి. అక్కడ నకిలీ విత్తన నిరోధానికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయడం వల్ల గత ఏడాది ఫిర్యాదులు 60% తగ్గాయి. గుజరాత్ బ్లాక్‌చెయిన్ సాంకేతికతను వాడుతోంది. మన రాష్ట్రాలు కూడా ఇలాంటి ఉత్తమ నమూనాలను ఎందుకు అనుసరించకూడదు?రైతు ఏడ్చినప్పుడు ఆకాశం తడవదు కానీ వ్యవస్థ తడవాలి. చట్టం కన్నీళ్లు తుడవాలి.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 మనకు గౌరవంగా జీవించే హక్కును ఇచ్చింది. కానీ నకిలీ విత్తనాలతో నష్టపోయి, ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతులకు ఆ హక్కు ఎక్కడ ఉంది? ఇది కేవలం పంటలకు సంబంధించిన సమస్య కాదు, ఇది కోట్లాది కుటుంబాల మనుగడకు సంబంధించిన సమస్య. ఇది ఒక మానవ హక్కుల ఉల్లంఘన. ప్రభుత్వమా ఇకనైనా కుంభకర్ణ నిద్ర వదులు! రైతు నవ్వినప్పుడే ఈ దేశం సుభిక్షంగా ఉంటుంది. అన్నదాతకు అండగా నిలబడటం అంటే కేవలం ఉచిత పథకాలు ఇవ్వడం కాదు, అతడి కష్టాన్ని దోచుకునే దొంగల నుంచి రక్షణ కల్పించడం. విత్తనం నుంచి విక్రయం వరకు పారదర్శకత ఉండాలి. నకిలీని అరికట్టాలి, నమ్మకాన్ని కాపాడాలి. రేపటి తరానికి మనం ఇచ్చే గొప్ప బహుమతి పచ్చని పొలాలు కావాలి కానీ, రైతు ఆత్మహత్యల సాక్ష్యాలు కాదు.

# బిసిలను మోసం చేసిన బడ్జెట్

**- ఇచ్చిన హామీ మేరకు దక్కని కేటాయింపులు**

**- బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్**



**హైదరాబాద్,మార్చి 20 ( వెలుతురు):**
ప్రభుత్వం బీసీల గొంతు కోసిందని.. వారిని మోసం చేసిందని,ఇచ్చిన హామీ మేరకు కేటాయింపులు చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆరోపించారు. తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీసీలకు కేటాయించాల్సిన రూ.20 వేల కోట్ల బడ్జెట్ ఎటు పోయిందని ప్రశ్నించారు. తులం బంగారం ఇస్తామని ఇవ్వకుండా చెవిలో పూలు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వ దొల్లతనం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇచ్చిందని మంత్రి ప్రకటించారని.. ఇప్పుడేమో కేసీఆర్ కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని అబద్దాలు చెప్పడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల బ్జడెట్‌లో కోతల విధించారని.. ఇంతలా కోతల విధించిన బ్జడెట్‌ను ఇప్పుడే చూస్తున్నానని విమర్శించారు. బీసీల ఆత్మగౌరవ భూములను లాగే ప్రయత్నాలు చేస్తున్నారని.. బీసీల చెవిలో పువ్వులు పెట్టి మోసం చేశారని ఆరోపించారు. త్వరలోనే బీసీల ఆగ్రహం చూస్తారని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హెచ్చరించారు.

# అతి వేగంతో డివైడర్‌ను ఢీకొన్న బైక్

**- ముగ్గురు యువకుల దుర్మరణం**

**అన్నమయ్య,మార్చి 20 ( వెలుతురు):**
అతి వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రాణాలకు ప్రమాదం అని చెబుతున్నా వాహనదారులు పెడచెవిన పెడుతున్నారు. అన్నమయ్య జిల్లాలో కురుబల కోట మండల పరిధిలో గురువారం రాత్రి జరిగిన ఒక రోడ్డు ప్రమాదం మూడు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. కురుబల కోట మండలం సర్కారుతోపు సమీపంలో జరిగిన బైక్ ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బి.కొత్తకోటకు చెందిన సురేంద్రతో పాటు మదనపల్లికి చెందిన మాధవ, మహేశ్ ముగ్గురు స్నేహితులు. గురువారం రాత్రి పని నిమిత్తం మదనపల్లికి వచ్చారు. పని ముగించుకుని తిరిగి వెళ్తున్న క్రమంలో, పట్టణ శివారులోని అమ్మచెరువుమిట్ట దాటిన తర్వాత జాతీయ రహదారిపై బైక్ నియంత్రణ కోల్పోవడంతో డివైడర్‌ను బలంగా ఢీ కొట్టారు. దీంతో బైక్ పై ఉన్న ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు కావడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వాతావరణ పరిస్థితులపై రైతులను అప్రమత్తం చేయాలి

**- అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం**



**అమరావతి,మార్చి 20 ( వెలుతురు):**
రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులపై రైతులకు, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తూ, అప్రమత్తం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తద్వారా పంట నష్టం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, పంట నష్టం జరిగినప్పుడు పూర్తిస్థాయిలో వివరాలు సేకరించాలని చెప్పారు. రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలు, వడగళ్ల వానలతో పంటలకు జరిగిన నష్టంపై గురువారం సీఎం చంద్రబాబు సమీక్ష జరిపారు. ఇప్పటి వరకు గాలివానలు, వర్షాలు, వడగళ్ల కారణంగా దెబ్బతిన్న పంట నష్టం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కృష్ణా, నెల్లూరు, శ్రీసత్యసాయి, ఎన్టీఆర్, అనంతపురం, మన్యం జిల్లాల్లోని 16 మండలాల్లో 89 గ్రామాల్లో వర్షాలతో పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు అధికారులు సీఎంకు వివరించారు. 384 హెక్టార్లలో వరి, 630 హెక్టార్లలో మొక్కజొన్న, 200 హెక్టార్లలో మినుము పంటకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. మొత్తం 1,215 హెక్టార్లలో సాధారణ పంటలు దెబ్బతినగా, 2,043 మంది రైతులు నష్టపోయినట్లు చెప్పారు. అలాగే అనంతపురం, శ్రీసత్యసాయి, ఎన్టీఆర్ జిల్లాల్లోని ఉద్యాన పంటలపైనా అకాల వర్షాలు తీవ్ర ప్రభావం చూపాయని అధికారులు తెలిపారు.

# మద్యం కేసులో కీలక పరిణామం

**- అవినాశ్ రెడ్డికి రెగ్యుల్ బెయిల్ మంజూరు**



**న్యూఢిల్లీ,మార్చి 20 ( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడైన ముప్పిడి అవినాశ్ రెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. అవినాశ్‌కు సుప్రీం కోర్టు రెగ్యులర్ బెయిల్‌ను మంజూరు చేసింది. మద్యం కుంభకోణం కేసులో ఏ-7గా ఉన్న అవినాశ్ రెడ్డిని ప్రత్యేక దర్యాప్తు బృందం మూడు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుంది. కోర్టు అనుమతితో జరిగిన ఈ విచారణలో అవినాశ్ కీలక విషయాలు వెల్లడించినట్లు సమాచారం. మద్యం కుంభకోణంలో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాత్ర, అంతిమ లబ్దిదారుడికి సంబంధించిన విషయాలపై అవినాశ్ రెడ్డి వివరాలు చెప్పినట్లు తెలుస్తోంది. ఈ స్కామ్‌లో రాజ్ కసిరెడ్డి ప్రధాన నిందితుడిగా ఉండగా, అవినాశ్ రెడ్డి ఆర్థిక నియంత్రణ, లావాదేవీలలో ముఖ్యపాత్ర వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసుకు సంబంధించి విచారణ ఇంకా కొనసాగుతోంది

# ఈ నూతన సంవత్సరం రైతు నామ సంవత్సరం

**- రైతుల సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు, - శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకల్లో రేవంత్ రెడ్డి**





హైదరాబాద్,మార్చి 20 **వెలుతురు**:
తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అందిస్తున్నాం అన్నారు. దేశంలోనే రైతుల విషయంలో అతి తక్కువ రుణభారం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ప్రకటించడం మనకు గర్వకారణం అన్నారు. తెలంగాణలో 70 శాతం వ్యవసాయ ఆధారిత కుటుంబాలే,అందుకే రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేశాం అన్నారు. రవీంద్రభారతిలో ఉగాది వేడుకలలో భాగంగా శ్రీ పరాభవ నామ ఉగాది పంచాంగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. 18 వేల కోట్లు రైతు భరోసా కోసం ఖర్చు చేశాం.ఈ నెల 22 న మరోసారి రైతుభరోసా నిధులను విడుదల చేయబోతున్నాం. రైతు సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పట్టుపడుతోంది.ధరణి భూతాన్ని తరిమేసి భూ భారతితో భూసమస్యలను పరిష్కరిస్తున్నాం.దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రభుత్వం ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుంది.ప్రకృతి వైపరీత్యాలు రాకుండా ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నా అన్నారు. రవీంద్రభారతిలో శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకలు జరిగాయి. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.. ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు హాజరయ్యారు.

https://epaper.velthuru.com

వెలుతురు

cinema

# అట్టహాసంగా గద్దర్ ఫిల్మ్ అవార్డులు

## ఉగాది రోజు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రదానం

## తారల రాకతో పులకించిన చిత్రసీమ














### కళాకారులకు గౌరవం గర్వకారణం - చిరంజీవి

కళాకారులు గౌరవించబడే చోటు సుభిక్షంగా ఉంటుందన్నది నానుడి. ఈ అవార్డులు అందజేస్తున్న తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. సినిమాలు జపాన్, దక్షిణకొరియా దేశాల్లో ఆర్థికంగా ప్రభావం చూపాయి. వాటి జీడీపీ పెరిగింది. సినీరంగం ప్రాముఖ్యతను కేంద్ర ప్రభుత్వం కూడా గుర్తించింది. సినిమాతో రాష్ట్ర ఎకానమీ పెంచుకోవచ్చు. సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం ఏ బాధ్యతనైనా స్వీకరిస్తాం' అని చిరంజీవి అన్నారు. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డుల్లో చిరంజీవి.. ఎన్టీఆర్ జాతీయ పురస్కారం అందుకున్నారు.








ఉగాది సందర్భంగా గద్దర్ తెలంగాణ సినీ అవార్డులు వేడుక అంగరంగ వైభవంగా సాగింది. చిత్రసీమ మొత్తం తరలిరావడంతో సంబరాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ సినీ పురస్కారాల్ని ఏర్పాటు చేసి రెండేళ్లుగా ఘనంగా ప్రదానం చేస్తోంది. ఉగాది అనగానే గతంలో తెలుగు ప్రేక్షకులు.. చిత్రసీమ సినీ పురస్కారాల పండగని గుర్తు చేసుకొనేది. పలు కారణాలతో మధ్యలో పద్నాలుగేళ్లపాటు ఈ పురస్కారాలకు నోచుకోలేకపోయింది తెలుగు సినిమా. గతేడాది నుంచి సినిమా రంగంలోని ప్రతిభకు పట్టం కడుతూ... ఉత్తమ చిత్రాల రూపకల్పన కోసం ప్రోత్సాహాన్ని అందించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ సినీ పురస్కారాల్ని ప్రదానం చేస్తోంది. గత ఆనవాయితీ మేరకే ఈసారి ఉగాది సందర్భంగానే గద్దర్ సినీ పురస్కారోత్సవం - 2025 వేడుకని నిర్వహించడం విశేషం. తెలుగు సంవత్సరాది రోజున... పురస్కారాల్ని చేతపట్టి సినీ తారలు, సాంకేతిక బృందాలు, దర్శక నిర్మాతలు మురిసిపోయారు. దక్షిణాది తారలతోపాటు... హిందీ తారలూ ఈ వేడుకలో పాల్గొని ప్రధాన ఆకర్షణగా నిలిచారు. సాంస్కృతిక కార్యక్రమాలు, జ్యోతిప్రజ్వలనతో ప్రారంభమైన ఈ వేడుక ఆద్యంతం సందడిగా సాగింది. అలనాటి తారలు సావిత్రి, శ్రీదేవి, సౌందర్య తదితరుల్ని గుర్తు చేస్తూ... కథానాయిక నిధి అగర్వాల్ వేదికపై చేసిన నృత్యాలు, గాయని మంగ్లీ ఆటాపాట, 'నాగబంధం'లోని నమోరే పాటకు నభా నటేశ్, దక్ష నాగర్కర్ నృత్యాలు, దేవిశ్రీప్రసాద్ హుషారెత్తించేలా పాడిన పాటలు, ఆయన మార్క్ సంగీత ప్రదర్శనలు వేడుకకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలుగుసినీ తారలు, పురస్కార గ్రహీతలతోపాటు హిందీ నుంచి వచ్చిన మాధురీ దీక్షిత్, జెనీలియా, రితేశ్ దేశ్‌ముఖ్ సందడితో వేడుక కళకళలాడింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పర్యటక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు, టీఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, ఎఫ్.డి.సి ఎండీ సీహెచ్ ప్రియాంక తదితరులు విజేతలకు పురస్కారాల్ని ప్రదానం చేశారు. సాయిప్రసాద్ (తండ్రి రమేశ్ ప్రసాద్ బదులుగా, రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు), సుద్దాల అశోక్ తేజ (సి.నారాయణరెడ్డి ఫిల్మ్ అవార్డు), అశ్వినీ దత్ (నాగిరెడ్డి చక్రపాణి అవార్డు), కమల్‌హాసన్ (సింగీతం శ్రీనివాసరావుకు బదులుగా, బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు) దక్కించుకున్నారు. సిఎంరేవంత్‌రెడ్డి, రామ్‌చరణ్ చేతుల మీదుగా పురస్కారం స్వీకరిస్తున్న



నాగచైతన్య, రష్మిక ఉత్తమ నటి పురస్కారం అందుకోవడానికి వేదికపైకి వచ్చిన రష్మిక మందన్నని 'మా ఊరి కోడలు...' అంటూ యాంకర్ సుమకి పరిచయం చేశారు రేవంత్‌రెడ్డి. పురస్కారం అందుకున్న అనంతరం రష్మిక మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చేతులమీదుగా అందుకున్న ఈ పురస్కారం ఎంతో ప్రత్యేకం. రాష్ట్ర ప్రభుత్వం నా నటనని మెచ్చి పురస్కారం ఇచ్చిందని అన్నారు. ఉత్తమ నటుడిగా పురస్కారం అందుకున్న నాగచైతన్య మాట్లాడుతూ 'పదహారేళ్ల సినీ ప్రయాణంలో ఇదెంతో ప్రత్యేకమైన గుర్తింపు. గద్దర్ గొప్ప వ్యక్తి, విప్లవకారుడు. ఆయన పేరు మీద ఏర్పాటు చేసిన ఈ పురస్కారాన్ని అందుకున్నందుకు ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, సీనియర్ కథానాయిక మాధురీ దీక్షిత్ నుంచి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం అందుకున్న అనంతరం చిరంజీవి మాట్లాడుతూ 'కళాకారులకు ఎక్కడ గౌరవం దక్కుతుందో ఆ రాష్ట్రం, ఆ దేశం, ఆ రాజ్యం సుభిక్షంగా ఉంటుందని నానుడి. దాని అర్థం పరమార్థం గ్రహించి నిర్లక్ష్యానికి గురైన పురస్కారాల్ని మళ్లీ పునరుద్ధరించి, పునరుజ్జీవం పోసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు. ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటాం. మేం కలిసిన ప్రతిసారీ సినిమా గురించి, సినిమా అభివృద్ధి గురించే చర్చ ఉంటుంది. తెలుగు సినిమా, దక్షిణ భారత సినిమా అని కాదు, భారతదేశ సినిమాకు హైదరాబాద్‌ని కేంద్రంగా నిలిపేందుకు, ఆ దిశగా తెలుగు చిత్ర పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు సమాయత్తం అవుతున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. గ్లోబల్ సమ్మిట్ జరిగినప్పుడు సినిమాకి ప్రాధాన్యం కల్పించారు. చిత్ర పరిశ్రమకు చెందిన మంచి చెడులు చర్చించి సదుపాయాలు కల్పించేందుకు ముందుకొచ్చారు. సినిమావాళ్లకు అతి దగ్గరగా ఉన్నటువంటి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గద్దర్ సినీ పురస్కారాల్ని స్ఫూర్తిగా తీసుకొని, ఆ దిశగా ప్రోత్సహిస్తే యువతరం మరిన్ని సినిమాలు చేస్తుంది' అన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, కథానాయకుడు నాగార్జున చేతులమీదుగా అక్కినేని నాగేశ్వరరావు పురస్కారం అందుకున్న జయసుధ మాట్లాడుతూ 'ఏఎన్నార్‌తో ఎన్నో గొప్ప చిత్రాల్లో నటించాను. ఆయన హృదయానికి చికిత్స జరిగిన అనంతరం తిరిగి సినిమాల్లోకి వచ్చినప్పుడు 'ట్రెండ్ మారిపోయింది కదా, నటనలో ఏమైనా మార్పులు చేసుకోవాలా?' అంటూ అప్పుడప్పుడే పరిశ్రమలోకి వచ్చిన నటుడిలా అడిగేవారు. అంత గొప్ప నటుడు అంత సాధారణంగా ఉండటం మా అందరికీ ఓ గొప్ప పాఠం' అన్నారు. కాంతారావు పురస్కారాన్ని అందుకున్న ఆర్.నారాయణమూర్తి మాట్లాడుతూ 'పదమూడేళ్లపాటు సినీ పరిశ్రమ పురస్కారాల కోసం ఎదురు చూసింది. అలాంటిది సూపర్‌స్టార్ కృష్ణ అభిమాని అయిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతేడాది పురస్కారాల్ని పునః ప్రవేశపెట్టి తెలుగు సినిమా ఉనికిని, కళాకారుల్ని గుర్తించి, గౌరవించినందుకు నా అభినందనలు. గద్దర్ ప్రజా వాగ్గేయకారుడు. ఆయన పేరుపై ఈ పురస్కారాల్ని అందించినందుకు నా సెల్యూట్. ఎన్టీఆర్, ఏఎన్నార్ తర్వాత అంతటి మరో హీరో కాంతారావు. తెలంగాణ గడ్డ బిడ్డ అయిన ఆయన పేరుపై పురస్కారాన్ని నాకు ఇచ్చి జన్మ ధన్యం చేశారు' అన్నారు. బి.ఎన్.రెడ్డి పురస్కారానికి ఎంపికైన సీనియర్ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు తరఫున కమల్‌హాసన్ పురస్కారాన్ని స్వీకరించడం విశేషం. పైడి జయరాజ్ పురస్కారాన్ని అందుకున్న కమల్‌హాసన్ మాట్లాడుతూ 'సింగీతం పురస్కారం అందుకున్నప్పుడు నాకు ఆయన 'సొమ్మొకడిది సోకొకడిది' సినిమా గుర్తుకొచ్చింది. గద్దర్‌కు ఉన్న మిలియన్లకొద్దీ అభిమానుల్లో నేను ఒకడిని. నా సినిమా కెరీర్‌లో నేను కలిసిన అత్యంత యువకుడైన సీనియర్ ఆయన. కవి, విప్లవకారుడైన ఆయన్ను గౌరవిస్తూ ఈ పురస్కారం ఏర్పాటు చేయడంతోనే మా అందరికీ గౌరవం దక్కినట్టైంది.'అన్నారు.

# సర్కే చునార్ తేరి సర్కే' పాట వివాదం

## నోరా ఫతేహిపై ముస్లిం సంస్థ ఫత్వా జారీ



కన్నడ చిత్రం 'కేడీ: ద డెవిల్' లోని 'సర్కే చునార్ తేరి సర్కే' పాట తీవ్ర వివాదాలకు దారితీసిన సంగతి తెలిసిందే. అయితే ఈ పాటలో నటించిన బాలీవుడ్ నటి నోరా ఫతేహీపై అలీగఢ్‌కు చెందిన ముస్లిం పర్సనల్ దారుల్ ఇఫ్తా అనే మతపరమైన సంస్థ ఫత్వా జారీ చేసింది. ఈ పాటలోని




సాహిత్యం ఇస్లామిక్ బోధనలకు విరుద్ధంగా ఉందని సదరు సంస్థ పేర్కొంది. ఇటువంటి ప్రదర్శనలు సమాజంలో తప్పుడు సందేశాన్ని పంపుతాయని, ముఖ్యంగా ముస్లిం యువతను తప్పుదోవ పట్టిస్తాయని వారు తమ ఫత్వాలో పేర్కొన్నారు. మరోవైపు ఈ పాటకు దేశవ్యాప్తంగా వస్తున్న నిరసనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ పాటపై నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో ఈ విషయాన్ని ధృవీకరించారు. మరోవైపు ఈ వివాదంపై నోరా ఫతేహీ స్పందిస్తూ.. ఈ పాట హిందీ వెర్షన్‌లో తనకేమీ సంబంధం లేదని ఆమె స్పష్టం చేశారు. మూడేళ్ల క్రితం సంజయ్ దత్ వంటి దిగ్గజ నటుడితో కలిసి నటించే అవకాశం రావడం, అలాగే ఇది 'నాయక్ నహి ఖల్ నాయక్ హూ మై' వంటి ఐకానిక్ సాంగ్ రీమేక్ అని భావించి తాను అంగీకరించానని తెలిపారు. తనకు కన్నడ భాష తెలియదని, మేకర్స్ చెప్పిన అనువాదం అప్పట్లో అభ్యంతరకరంగా అనిపించలేదని ఆమె వివరణ ఇచ్చారు. ధ్రువ సర్జా హీరోగా, ప్రేమ్ దర్శకత్వంలో 1970ల నాటి బెంగళూరు నేపథ్యంతో తెరకెక్కిన 'కేడీ: ద డెవిల్' చిత్రం ఏప్రిల్ 30న విడుదల కానుంది.

# ధురంధర్ -2 కు మంచి రెస్పాన్స్

దేశభక్తి అంశాలతో కూడిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' ఓ ట్రెండ్ సెట్ చేసింది. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ మూవీ సీక్వెల్ 'ధురంధర్ 2' కూడా బాక్సాఫీసు వద్ద దూసుకెళుతోంది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నటుడు రాకేశ్ బేడీ ఈ విజయంపై హర్షం వ్యక్తంచేశారు. ఈ రెండు సినిమాల్లో కీలకమైన జమీల్ జమాల్ పాత్ర పోషించిన ఆయన.. తన పెర్ఫామెన్స్‌పై హీరో రణ్‌వీర్ సింగ్ ఇచ్చిన ప్రశంసను గుర్తుచేసుకున్నారు. ఈ చిత్ర బృందమంతా సెట్స్‌లో కలివిడిగా ఉండేది. నా పాత్ర షూటింగ్ పూర్తయిన రోజు.. రణ్‌వీర్ మైక్ తీసుకొని 'ఒకవేళ ఈ మూవీ రూ.1000 కోట్లు వసూలుచేస్తే.. అందులో రూ.500 కోట్లు రాకేశ్ వల్లే వస్తాయి' అని చెప్పారు. ఓ నటుడిగా ఇంతకుమించి ఏం కావాలి?' అని పేర్కొన్నారు. సీనియర్ పొలిటీషియన్‌గా నయవంచక పాత్రలో రాకేశ్ బేడీ అదరగొట్టారు. ముఖ్యంగా 'ధురంధర్ 2'లో ఈ పాత్ర ఇచ్చే ట్విస్ట్ ప్రేక్షకులకు ఓ ట్రీట్. బాలీవుడ్‌లో 47 ఏళ్ల ప్రస్థానం రాకేశ్ బేడీది. 'ధురంధర్' డైరెక్టర్ ఆదిత్యధర్ గతంలో తెరకెక్కించిన మరో హిట్ మూవీ 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్'లోనూ నటించారు. సినీప్రియుల ఆసక్తిని దృష్టిలోపెట్టుకొని 'ధురంధర్ 2'ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసిన సంగతి తెలిసిందే. తొలిరోజే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రపంచవ్యాప్తంగా రూ.172 కోట్లు (గ్రాస్) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. నెట్ పరంగా రూ.145 కోట్లు అని పేర్కొన్నాయి. ఇందులో దాదాపు రూ.100 కోట్లు హిందీలోనే రావడం గమనార్హం. పెయిడ్ ప్రివ్యూల ద్వారా రూ.40? కోట్లు వచ్చాయని తెలిసింది. నెట్ కలెక్షన్లలో ఫస్ట్‌డే అత్యధిక వసూలు చేసిన బాలీవుడ్ మూవీగా 'ధురంధర్ 2' రికార్డులు నెలకొల్పింది.



# అకాల వర్షంతో అన్నదాతల కుదేలు

- దెబ్బతిన్న పలు రకాల పంటలు
- భారీగా నష్టపోయామని ఆందోళన
- రైతులను ఆదుకుంటామన్న మంత్రి అచ్చన్నాయుడు



**అమరావతి,మార్చి20( వెలుతురు):**
అకాల వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతుకూ సాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. అకాల వర్షాల నేపథ్యంలో ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోయే 3-4 రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వడగళ్లతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతుల్ని అప్రమత్తం చేయాలని అచ్చెన్నాడు చెప్పారు. దెబ్బతిన్న పంటల వివరాలు సేకరించాలని అన్నారు. అధికారులు నష్టం వివరాలను ఎప్పటికప్పుడు సేకరించాలని సూచించారు. ఇకపోతే వరుసగా రెండో రోజూ అకాల వర్షాలు కురవడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని అన్నదాతలు కన్నీరుమున్నీరు అవుతున్నారు. గురువారం కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులతో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, ఒకటి, రెండుచోట్ల భారీవర్షాలు కురిశాయి. గంటకు 40 నుంచి 50, అప్పుడప్పుడు 60 కి.మీ. వేగంతో గాలులు వీచాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి, జి.మాడుగులలో వడగళ్లు పడ్డాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో గురువారం కురిసిన మోస్తరు వర్షాలకు మొక్కజొన్న, మినుము, పెసర పంటలు మళ్లీ తడిచాయి. తడిచిన కారణంగా కాయలు రాలిపోతాయని, మినుము రంగుమారిపోతుందని, గింజలు రంగు మారిపోతాయని, రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ, పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాల్లో మొక్కజొన్న పంట నేలవాలింది. లంక భూముల్లో కోత అనంతరం ఆరబెటట్టిన మిర్చిపంట, ఉడకబెట్టి ఆరబోసిన పసుపు తడిచిపోయాయి. నెల్లూరు జిల్లాలో బుధ, గురువారాల్లో రాత్రిపూట కురిసిన వర్షాలకు కోతకు వచ్చిన వరి పైరు దెబ్బతినగా, మామిడి పూత, పిందెలు నేలరాలాయి. రాపూరు మండలం గోనుపల్లిలో వడగండ్ల వానకు దాదాపు 100 ఎకరాలకుపైగా వరి నేలవాలింది. రాంకూరు, గరిమెనపెంట గ్రామాల్లోని 100 ఎకరాల్లో మామిడి తోటల్లోని పూత, పిందె నేలరాలింది. నిమ్మ తోటల్లో పండ్లు రాలిపోయాయి. అనంతసాగరం మండలం పాతదేవరాయపల్లి, లింగంగుంట, మంగుపలి,?ల కామిరెడ్డిపాడు, అనంతసాగరం గ్రామాల్లో వరి దెబ్బతినగా, గుడిగుంట, గౌరవరం, గుడిగుంట గ్రామాల్లో మిరప, బొప్పాయి, పత్తి మెట్ట పైర్లు దెబ్బతిన్నాయి. కొండాపురం, జలదంకి మండలాల్లో వరి కోతలు పూర్తి చేసిన రైతులు గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి ధాన్యం రాశులను కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనంతపురం జిల్లాలో రైతులకు రూ.1.29 కోట్ల పంటనష్టం వాటిల్లినట్లు అంచనావేశారు. శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం ఎర్రోనిపల్లిలో వడగండ్ల వానకు కర్బూజ పంట ధ్వంసమైంది. తిరుపతి జిల్లాలో 1070 ఎకరాల్లో అరటి, వరి, తమలపాకు పంటలు దెబ్బతిన్నాయి. రైతులకు సుమారు రూ.10.25 కోట్ల మేరకు నష్టం వాటిల్లింది. బాపట్ల జిల్లాలో గురువారం జల్లులు కురవడంతో కల్లాల్లో ఆరబెట్టిన మిర్చిని కాపాడుకోడానికి రైతులు శ్రమించాల్సి వచ్చింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలు గ్రామాల్లో గురువారం వడగళ్లు పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. పూత, పిందె దశలో ఉన్న మామిడి పంటకు నష్టం వాటిల్లింది. కాపు దశలో ఉన్న జీడిమామిడి సైతందెబ్బతిందని రైతులు చెబుతున్నారు. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులతో వర్షాలు పడతాయని, గంటకు 40 నుంచి 50, అప్పుడప్పుడు 60కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల 23 వరకు కోస్తా, రాయలసీమలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రాష్ట్రంలో విస్తృతంగా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. శనివారం కోస్తాలో శ్రీకాకుళం నుంచి ప్రకాశం జిల్లా వరకు అక్కడక్కడ పిడుగులతో పాటు మోస్తరు వర్షాలు, రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడతాయని పేర్కొంది.

## మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యం

- డాలర్‌తో రూపాయి మారకం 93.15 కు చేరిక



**న్యూఢిల్లీ,మార్చి20( వెలుతురు):**
మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ శుక్రవారం ట్రేడింగ్ ఆరంభంలో రికార్డు స్థాయిలో పతనమైంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తొలిసారిగా 93.15 వద్దకు చేరింది. గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చడం రూపాయి మారకం విలువపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇక బ్రెంట్ క్రూడ్ ధర ప్రస్తుతం బ్యారెల్ 100 డాలర్లకు పైనే కొనసాగుతోంది. ముడి చమురు సరఫరాలో అంతరాయాలు సుదీర్ఘకాలంపాటు కొనసాగుతాయన్న భయాలు బ్రెంట్ క్రూడ్ ధరలు పైకి ఎగబాకేలా చేస్తున్నాయి. చమురు ధరలు పెరిగే కొద్దీ డాలర్‌కు డిమాండ్‌కు పెరిగి రూపాయి విలువపై ప్రతికూల ప్రభావం పడుతోందని నిపుణులు చెబుతున్నారు. మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు స్టాక్ మార్కెట్‌పైనా తీవ్ర ప్రభావం చూపించాయి. గురువారం గ్లోబల్ మార్కెట్స్‌లో ఇన్వెస్టర్లు అమ్మకాలకు తెగబడటంతో సూచీలు కుప్పకూలాయి. డాలర్‌పై పెట్టుబడులు పెరగడంతో అమెరికన్ కరెన్సీ మరింత బలపడింది. ఫలితంగా రూపాయి సహా అనేక వర్ధమాన దేశాల కరెన్సీలపై ప్రతికూల ప్రభావం పడిందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. వ్యవస్థాగత మదుపర్లు కూడా భారత్ నుంచి పెట్టుబడులు ఉపసంహరించుకోవడంతో రూపాయి విలువపై ఒత్తిడి మరింత పెరిగింది. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ ద్రవ్యపరపతి విధానం కూడా ఈ పరిస్థితికి కొంత దోహదపడిందని నిపుణులు చెబుతున్నారు. ద్రవ్యోల్బణం ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో యూఎస్ ఫెడ్ వడ్డీ రేటులో కోత పెట్టేందుకు సంకోచిస్తోంది. దీంతో, పెట్టుబడిదారులకు డాలర్ మరింత ఆకర్షణీయంగా మారి వర్ధమాన మార్కెట్స్ నుంచి నిధులు తరలి పోతున్నాయని నిపుణులు చెబుతున్నారు.

## చెవిలో పూలు పెట్టిన భట్టి బడ్జెట్

- అన్ని వర్గాలను విస్మరించిన కేటాయింపులు
- బిఆర్ఎస్ ఎమ్మెల్యేల చెవిలో పూలతో విమర్శలు



**హైదరాబాద్,మార్చి20( వెలుతురు):**
బడ్జెట్ మొత్తం మోసమని, అన్ని వర్గాల ప్రజల చెవిలో కాంగ్రెస్ ప్రభుత్వం పువ్వులు పెట్టిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి విమర్శించారు. బడ్జెట్ మొత్తంలో ఎక్కడ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే అంశమే లేదన్నారు. ఆరు గ్యారంటీల ఊసే తీయలేదని మండిపడ్డారు. కేవలం కుంభకోణాల కోసమే కాంగ్రెస్ సర్కారోళ్లు ఈ బడ్జెట్ పెట్టుకున్నరని ఆరోపించారు. ఈ మేరకు గంగుల కమలాకర్, వివేకానందలో కలసి చెవిలో పూలతో ఆయన మాట్లాడారు. నిరుద్యోగ సమస్య, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై బ్జడెట్‌లో ఎలాంటి అంశం లేదని విమర్శించారు. రైతు భరోసాను ఇచ్చిన మాట ప్రకారం ఈ సారైనా ఎకరానికి రూ.15 వేలకు పెంచుతారని ఆశించామని, కానీ ఊసే తీయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆఖరికి ఆ రూ.12 వేల చొప్పున కూడా ఎప్పుడు ఇస్తారో చెప్పలేదని ధ్వజమెత్తారు. రైతులకు ఏడాదికి రూ.12 వేల అంశం కూడా ఉత్తమాటగానే మిగిలిపోయిందని విమర్శించారు. ఇక మహిళకు నెలకు రూ.2500 ఇస్తామని ఎన్నికల సందర్భంగా రేవంత్‌రెడ్డితోసహా కాంగ్రెస్ నేతలు జోరుగా ప్రచారం చేశారని, కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఆ హామీని నెరవేర్చలేదని జగదీష్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇది ఆడబిడ్డలను దగా చేయడమేనని మండిపడ్డారు. వృద్ధ్యాప్య పింఛన్‌లు, వికలాంగ పింఛన్‌ల విషయంలో కూడా ప్రభుత్వం మాటతప్పిందని విమర్శించారు. వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులు రూ.6 వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆగ్రహించారు.

## బడ్జెట్ ప్రతులను చించేసిన బిఆర్ఎస్

- ఆరు గ్యారెంటీలపై సభలో నినాదాలు
- బడ్జెట్ బహిష్కరిస్తూ వాకౌట్



**హైదరాబాద్,మార్చి20( వెలుతురు):**
తెలంగాణ అసెంబ్లీలో ఇవాళ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా మోసమని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మండిపడింది. బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు ప్రతులను చింపిపారేశారు. అనంతరం సభ నుంచి వాకౌట్ చేశారు. దాంతో అసెంబ్లీలో ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బ్జడెట్‌కు నిరసనగా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బ్జడెట్ ప్రసంగం ప్రారంభించగానే.. బీఆర్ఎస్ సభ్యులు వినూత్న రీతిలో తమ నిరసన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ప్రజలను 'చెవిలో పూలు' పెట్టి మోసం చేస్తోందంటూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ చెవుల్లో పూలు పెట్టుకుని సభ నుంచి బయటికి వచ్చారు. ముందుగా బ్జడెట్ ప్రసంగం మొదలవగానే.. ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. ముఖ్యంగా 'ఆరు గ్యారంటీల' అమలు తీరుపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం సభ నుంచి బయటికి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసనసభ ఎంట్రీ వద్దకు చేరుకుని ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 'తులం బంగారం మోసం మోసం' అని నినాదాలు చేస్తూ ప్రభుత్వం పేద మహిళలను వంచించిందని విమర్శించారు. 'రెండు లక్షల ఉద్యోగాలు మోసం మోసం' అని నినదిస్తూ యువతకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవడం లో విఫలమైందని మండిపడ్డారు. ఇక 'బ్జడెట్ మోసం మోసం' అని నినాదాలు చేస్తూ ఈ బ్జడెట్‌లో పేదలకు, రైతులకు, మహిళలకు ఎలాంటి న్యాయం జరగలేదని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు.

## మరోమారు పెరిగిన బంగారం ధరలు

- పదిగ్రాముల బంగారంపై 650 పెరుగుదల
- లాభాలతో మొదలైన స్టాక్ మార్కెట్లు



**న్యూఢిల్లీ,మార్చి20( వెలుతురు):**
మధ్య ప్రాచ్య ఉద్రిక్తతల నేపథ్యంలో గురువారం భారీగా పతనమైన బంగారం ధర శుక్రవారం స్వల్పంగా కోలుకుంది. దేశంలో మేలిమి బంగారం ధర సగటున రూ.650ల మేర పెరిగింది. 10 గ్రాముల 22 క్యారెట్ బంగారం ధర రూ.600ల మేర పెరిగింది. వెండి ధర మాత్రం తిరోగమనంలో కొనసాగుతూ మరో రూ.5 వేల మేర తగ్గింది (ఉనీటె, ఞాతిలైస ఖసతిఞౖబ నీని ఓజీసఞఠ 20). గుడ్ రిటర్న్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,50,930కు పెరిగింది. నిన్నటితో పోలిస్తే ధర రూ.650ల మేర ఎగబాకింది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర కూడా రూ.600ల మేర పెరిగి రూ.1,38,350కు చేరుకుంది. నగరంలో వెండి ధర మాత్రం దాదాపుగా నిన్నటి స్థాయిలోనే కొనసాగుతోంది. కిలో వెండి ప్రస్తుతం రూ.2,64,900గా ఉంది. ఇతర ప్రధాన నగరాల వారీగా చూస్తే చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,51,630గా ఉంది. ఢిల్లీలో రూ.1,51,080గా, ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,50,930గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ బంగారం ధర రూ.1,38,990గా ఢిల్లీలో రూ.1,38,500 వద్ద కొనసాగుతోంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,38,350గా ఉంది. దేశంలోని పలు నగరాల్లో వెండి ధరలు తగ్గాయి. కిలో వెండి చెన్నైలో రూ.2,64,900గా ఉంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో కిలో వెండి రూ.2,55,000 వద్ద కొనసాగుతోంది. ఇకపోతే మధ్యప్రాచ్యంలో యుద్ధ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం అద్భుతమైన రికవరీని సాధించాయి. ఆరంభంలో ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ, ఇన్వెస్టర్ల కొనుగోళ్ల మద్దతుతో ఒక దశలో సెన్సెక్స్ 900 పాయింట్లు, నిఫ్టీ 23,300 పాయింట్ల మార్కును దాటి దూసుకుపోయాయి. గత కొన్ని రోజులుగా పడుతున్న మార్కెట్లలో షేర్లు తక్కువ ధరకే లభిస్తుండటంతో దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఆఎఐబ), రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా కొనుగోళ్లు చేపట్టారు. మరోవైపు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపుపై సానుకూల సంకేతాలు ఇవ్వడం ప్రపంచ మార్కెట్లకు బలాన్ని ఇచ్చింది. ఇది భారత మార్కెట్లలో కూడా ఉత్సాహాన్ని నింపింది. ఈ రోజు ట్రేడింగ్‌లో బ్యాంకింగ్, ఐటీ, ఆటోమొబైల్ రంగాలు అగ్రగామిగా నిలిచాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ వంటి బ్లూ-చిప్ షేర్లు మార్కెట్‌ను ముందుకు నడిపిస్తున్నాయి.

## నేడు రంజాన్ సెలవు

- నేటి పదో తరగతి పరీక్ష ఎప్రిల్ 2కు వాయిదా

**అమరావతి,మార్చి20( వెలుతురు):**
రంజాన్ సెలవును ఈ నెల 21వ తేదీ శనివారానికి మార్పు చేస్తూ ఎపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. మొదట మార్చి 20 న ప్రభుత్వం రంజాన్ సెలవుగా ప్రకటించింది. మతపెద్దల నిర్ణయం మేరకు 21వ తేదీ శనివారం రంజాన్ పర్వదినాన్ని నిర్వహిస్తుండటంతో ఆ రోజును సెలవుగా ప్రకటిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. శుక్రవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు యథావిధిగా పనిచేస్తాయని తెలిపింది. కాగా శనివారం జరగాల్సిన పదో తరగతి ఇంగ్లీష్ పరీక్షను వాయిదా వేసినట్లు అధికారులు ప్రకటించారు. ఈ పరీక్షను ఏప్రిల్ 2 న నిర్వహించనున్నట్లు తెలిపారు.

## చంద్రగిరిలోనే తిష్టవేసిన గజరాజులు

**తిరుపతి,మార్చి20( వెలుతురు):**
చంద్రగిరి మండలం, ఎల్లంప్లలెలో ఏనుగుల మంద కలకలం రేపింది. గత వారం రోజులుగా గ్రామంలోనే గజరాజులు తిష్ఠ వేశాయి. రాత్రి వేళల్లో పంట పొలాలపై ఏనుగులు విరుచుకుపడుతున్నాయి. ఏనుగుల దాడిలో పంటలు దెబ్బతిన్నాయి. ఏనుగుల నుంచి తప్పించుకునే క్రమంలో పశువుల కాపరి ముత్తు రామయ్యకు గాయాలయ్యాయి. గజరాజుల సంచారంతో ఎల్లంప్లలె గ్రామస్తులు భయాందోళనతో బతుకుతున్నారు. ఏనుగులను అడవిలోకి మళ్లించేందుకు ఫారెస్ట్ అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు.

# పాల ఉత్పత్తి దారులు నమోదు తప్పనిసరి

- పశుసంవర్ధక శాఖ సంచాలకులు దామోదర్ నాయుడు..

**విజయవాడ,మార్చి20( వెలుతురు):**
పాల సహకార సంఘాలలో సభ్యులు కాని పాల ఉత్పత్తి మరియు విక్రయదారులు తమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు ఎఫ్ఎస్ఎస్ఎఐలో నమోదు చేసుకోవలెనని పశుసంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర్ నాయుడు పాల విక్రయదారులకు సూచించారు. సహకార సంఘాల్లో సభ్యులుకాని పాల ఉత్పత్తి మరియు విక్రయదారులు తప్పనిసరిగా అనుమతులు పొందిన పిమ్మట మాత్రమే తమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో పాల కల్తీకి సంబందించిన ఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. ఈ నేపథ్యంలో పాల ఉత్పత్తి మరియు విక్రయదారుల నమోదు / లైసెన్సింగ్ నియమావళిని తప్పనిసరిగా అనుసరించాలని ఆయన తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా పశుసంవర్ధక శాఖాధికారులు తమ నిర్దేశిరచబడిన అధికార బృందాలచే కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పాల ఉత్పత్తి మరియు విక్రయదారులు ఈ÷ూంఎ లో సంబంధిత నమోదు / లైసెన్స్ కలిగి ఉన్నారా? లేదా? అని నిర్దేశిరచడం జరుగుతుందని చెప్పారు. ÷ూల ఉత్పత్తి మరియు విక్రయదారుల పాలు ఇతర ఉత్పత్తుల నిర్వహణ సురక్షితమైన మరియు నాణ్యమైన విధానంలో జరుగుతోందని పశుసంవర్ధక శాఖ అధికారులు ధ్రువీకరించడం జరుగుతుందన్నారు. నిబంధనలు పాటించని సందర్భంలో తగిన చర్యలు అనేవి తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ÷ూష్ట్రం లోని పాలు మరియు వాటి ఉప ఉత్పత్తుల వినియోగదారులు అందరూ ఈ విషయంలో తగిన అవగాహనతో ఉండాలని తెలిపారు. ఏదైనా పాల ఉత్పత్తి మరియు విక్రయ నిర్వహణలో ఆహార భద్రతా ప్రమాణాలను పాటించని పాల విక్రయదారుల ఎడల ఫిర్యాదులను మీ సమీప ఆహార భద్రతా అధికారి వారికి తెలియజేయమని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా పాల ఉత్పత్తి మరియు విక్రయదారులు ఏ విధమైన లోటుపాట్లు ఫిర్యాదులు లేకుండా పాలు ఉపఉత్పత్తుల విక్రయాలు సమగ్రంగా చేసుకోవాలన్నారు. అధికారుల పర్యవేక్షణ తనిఖీలు సక్రమంగా ఉండేందుకు వినియోగదారుల నుండి ఫిర్యాదులు అనేవి రాకుండా ఉండేందుకు విక్రయ దారులు ఈ÷ూంఎ లో లైసెన్స్ నమోదు చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర్ నాయుడు ఈ సందర్భంగా సూచించారు.

## సెట్టింగ్ పూజలు జగన్‌కు అలవాటు

- డిక్లరేషన్ ఇవ్వని నైజం జగన్‌ది
- మండిపడ్డ మంత్రి పార్థసారథి



**అమరావతి,మార్చి20( వెలుతురు):**
జగన్ ఆలయాలకు వెళ్లకుండా ఇంట్లోనే సెట్టింగ్‌లు వేసి పూజలు చేస్తున్నట్లు నటించడం అలవాటుగా మారిందని మంత్రి పార్థసారథి విమర్శించారు. అబ్దుల్ కలాం వంటి మహానుభావులు సంప్రదాయాలను గౌరవించి డిక్లరేషన్ ఇచ్చారని.. కానీ జగన్ ఎప్పుడూ ఆ పని చేయలేదన్నారు. ఈ మమేరకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర విమర్శలు చేశారు. శు క్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 'హిందూ ధర్మాన్ని భక్షించే వారే 'హిందూ ధర్మ రక్ష' అని సాక్షి పత్రికలో ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదం' అని వ్యాఖ్యానించారు. పండుగల సమయంలో ప్రజలందరికీ మేలు జరగాలని కోరుకోకుండా.. కేవలం జగన్ బాగుండాలని మాత్రమే కోరుకోవడమే వైసీపీ నైజమని ఆరోపించారు. గత ఐదేళ్లలో హిందూ సంప్రదాయాలను గౌరవించిన దాఖలాలు లేవని, కల్తీ నెయ్యితో లడ్డూ తయారీ ద్వారా భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మంత్రి ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తు, యువత ఉపాధి విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. వైసీపీ హయాంలో గ్రాడ్యుయేట్ నిరుద్యోగం 24 శాతానికి చేరి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. గత 20 నెలల్లో 6,28,347 ఉద్యోగ అవకాశాలు కల్పించి దేశంలోనే ఏపీ రికార్డు సృష్టించిందని మంత్రి అన్నారు. ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని చెప్పారు. 2026 ఫిబ్రవరి 28 నుంచి దివ్యాంగులకు సిటీ బస్సులు, ప్లలె వెలుగు బస్సుల్లో ఉచితం ప్రయాణం.. ఇతర బస్సుల్లో 50 శాతం రాయితీ అమలు చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల పెన్షన్‌ను రూ.3,000 నుంచి రూ.6,000కు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా మౌజన్లకు రూ.45 కోట్లు తక్షణమే అకౌంట్లలో విడుదల చేశామని మంత్రి వెల్లడించారు. పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇప్పటివరకు మూడు విడతలుగా 26,149 మందికి రూ.1,943 కోట్లు చెల్లించామని వివరించారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ... అల్లా దయతో అందరి జీవితాల్లో సంతోషాలు వెల్లివిరియాలని మంత్రి పార్థసారథి ఆకాంక్షించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com